RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 22 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, మే.7, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

17 వసంతంలోకి
వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239




## గుజరాత్‌లో భారీ వర్షాలు..

### తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన ఐఎండీ

గాంధీనగర్,మే06: గుజరాత్ లో అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. తుపాన్, బలమైన గాలులు, వర్షాల ప్రభావంతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇండ్లు, చెట్లు, విద్యుత్ స్థంబాలు కూలిపోయాయి. దీంతో పలు ఘటనల్లో రాష్ట్ర వ్యాప్తంగా 14 మంది ప్రాణాలు కోల్పోగా అనేక మంది తీవ్రంగా గాయపడ్డట్టు అధికారులు వెల్లడించారు. 253 తాలూకాల్లో 168 చోట్ల అకాల వర్షాలు కురిశాయని రాష్ట్ర అత్యవసర కార్యకలాపాల కేంద్రం తెలిపింది. ఖేడా, గాంధీనగర్, మెహసానా, వడోదర జిల్లాల్లో 25 నుంచి 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు తెలిపింది.

# ప్రధాని అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ..



## మోడీతో ధోవల్ భేటీ.. 48 గంటల్లోనే రెండోసారి సమావేశం

న్యూఢిల్లీ,మే06: రేపు ఉదయం 11 గంటలకు ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం కానుంది. భారత్ పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య నెలకొన్న పరిస్థితులతో పాటూ ఇతర అంశాలపై కూడా చర్చించనున్నారు. ఇప్పటికే ప్రధాని మోడీ త్రివిధ దళాధిపతులు, ముఖ్య కార్యదర్శులతో వరుస సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.మరోవైపు పాక్ పై పలు ఆంక్షలు విధించారు.

ఆ దేశ పౌరులను భారత్ నుండి వెళ్లిపోవాలని ఆదేశించడంతో పాటూ పాక్ నుండి ఎగుమతులను నిలిపివేశారు. సింధూ నది జలాల ఒప్పందాన్ని సైతం రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించారు. అంతే కాకుండా రేపు దేశమంతటా పలు ప్రాంతాల్లో వైమానిక దాడులపై మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు. ఇలాంటి సమయంలో మోడీ కేబినెట్ భేటీ అవ్వడం ఆసక్తికరంగా మారింది.

## ఈ నెల 15 నుంచి సరస్వతి పుష్కరాలు

### సచివాలయంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం



హైదరాబాద్, మే,6, తెలంగాణ పత్రిక: రాష్ట్రంలో ఈనెల 15తేదీ నుంచి 26వ తేదీ వరకూ సరస్వతి పుష్కరాలు జరగనన్నాయి. దీనిపై మంగళవారం సచివాలయంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ ముఖ్యాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయలని అధికారులకు ఆదేశించారు. ఈ భేటీలో సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. జరగబోయే సరస్వతి పుష్కరాల్లో హెలికాప్టర్ ప్రయాణం అందుబాటులోకి రానుంది. పుష్కరాలకు వచ్చిన భక్తులు కాళేశ్వరం ఆలయం, పుష్కర ఘాట్‌లు, చుట్టూ ఉన్న పచ్చటి అందాలను గగనతలం నుంచి వీక్షించేలా రాష్ట్ర ప్రభుత్వం 'జాయ్‌రైడ్'ను ఏర్పాటు చేస్తోంది.

## హార్వర్డ్ యూనివర్సిటీపై ట్రంప్ చర్యలు

న్యూఢిల్లీ,మే06:హార్వర్డ్ యూనివర్సిటీ విషయంలో ట్రంప్ చర్యలు చేపట్టింది. ఆ యూనివర్సిటీకి అందించే ఫెడరల్ నిధులను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ సర్కారు ప్రకటించింది. యూనివర్సిటీపై కొన్ని విధానపరమైన మార్పులు తీసుకురావాలని సూచించినప్పటికీ.. దానికి ఒప్పుకోకపోవడంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు విద్యాశాఖ మంత్రి లిండా మెక్ మాస్ ప్రకటించారు. బడ్జెట్, పన్ను మినహాయింపుల్లో కోతలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ డిమాండ్లను నెరవేర్చే వరకు హార్వర్డ్‌కు ఎటువంటి కొత్త గ్రాంట్లు మంజూ రుచేయమని స్పష్టం చేశారు. ఫెడరల్ పరిశోధన గ్రాంట్లకు మాత్రమే ఈ నిషేధం వర్తిస్తుందని.. యూనివర్సిటీ ట్యూషన్ ఫీజులను చెల్లించడానికి విద్యార్థులకు సహాయపడే ఫెడరల్ ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం కొనసాగిస్తుందని మెక్ మాస్ పేర్కొన్నారు. కొత్త గ్రాంట్లకు అర్హత పొందుందకు హార్వర్డ్ యూనివర్సిటీ ఫెడరల్ ప్రభుత్వంతో చర్చలు జరపాల్సి ఉంటుందని అన్నారు.



## నగరంలో మరొకసారి హైడ్రా కూల్చివేతలు

### గచ్చిబౌలిలోని సంధ్య కన్వర్షన్ కూల్చివేత

హైదరాబాద్, మే,6, తెలంగాణ పత్రిక: హైదరాబాద్ నగరంలో హైడ్రా బలగాలు మరో సారి భారీగా కూల్చివేతల దాడులు చేపట్టాయి. ఈ సారి గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు అనేక అనుమతులు లేని నిర్మాణాలను తొలగించారు. ఉదయం నుంచే మూడు భారీ హిటాచ్ బుల్డోజర్ల సహాయ తో కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏ ర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అనుమతించలేదు.

### ఓబులాపురం మైనింగ్ కేసు..: సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం

# గాలి జనార్దన్‌రెడ్డికి ఏడేళ్లు జైలుశిక్ష

### తుదితీర్పు వెలువరించిన నాంపల్లి సీబీఐ కోర్టు..



హైదరాబాద్, మే,6, తెలంగాణ పత్రిక: ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. సుదీర్ఘ విచారణ అనంతరం 15ఏళ్ల తర్వాత ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్‌గా ఉన్న వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా ఐదుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష విధించింది. ఇదే కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. అనంతపురం జిల్లా ఓబులాపురంలో అక్రమ మైనింగ్‌తో రూ.వేల కోట్లు సంపాదించి ప్రభుత్వాలను శాసించే స్థాయికి చేరిన గాలి జనార్దన్‌రెడ్డికి చివరకు ఇదే ఓబులాపురం మైనింగ్ కేసు ఉచ్చు బిగుసుకుంది.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఖేల్ ఖతం, దుకాణం బంద్..


### సర్కార్ పై బండి సంజయ్ హాట్ కామెంట్స్...



ఎల్లారెడ్డిపేట,మే06, తెలంగాణ పత్రిక: రాష్ట్ర ముఖ్యమంత్రి అమాయకంగా సింపతి తో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. మూరులకి మూరుడు రేవంత్ అని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు గాడిద గుడ్డు కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు వెంటనే బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఇచ్చేది మొత్తం కేంద్ర ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది ఏం లేదని విమర్శించారు. 10 సంవత్సరాల కాల వ్యవధిలో 12 లక్షల కోట్లు అభివృద్ధి పనులకు ఖర్చుపెట్టినామని అన్నారు.

### జూన్ 8,9 తేదీలలో


## చేప ప్రసాదం పంపిణీ..!



హైదరాబాద్,మే06:తెలంగాణలో మృహశీర కార్తె సందర్భంగా హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసారం పంపిణీ చేస్తారు. దీనిని సాంప్రదాయం ప్రకారం.. బత్తిని కుటుంబ సభ్యులు గత 178 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు. ఈ చేప ప్రసాదం ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుందని నమ్ముతారు. దీని కోసం దేశవ్యాప్తంగా ఉన్న పౌరులు వేల సంఖ్యలో నగరానికి వస్తారు. ఈ మేరకు 2024 లో చేప ప్రసాదం పంపిణీ జూన్8,9 తేదీలలో నాంపల్లీ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగింది. బత్తిని కుటుంబం ఈ ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తుంది.

### మంత్రి పొన్నం చర్చలు సఫలం..

## ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా..





హైదరాబాద్, మే,6, తెలంగాణ పత్రిక: ఆర్టీసీ కార్మికులతో తెలంగాణ ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. రేపటి నుంచి జరగాల్సిన తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మె వాయిదా పడింది. వాయిదా పడింది. రేపటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది.


# అభివృద్ధి రాష్ట్రం... రేవంత్ చేతిలో అస్తవ్యస్తం



### - పరిపాలన చేతకాకుంటే రాజీనామా చేయ్ - రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో కేటీఆర్ విమర్శలు..

హైదరాబాద్, మే,6,తెలంగాణ పత్రిక: తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు కేటీఆర్.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, కీలకంగా కదం తొక్కాయి.

## పాత బంకర్లను పునరుద్ధరిస్తున్న ఇండియన్ ఆర్మీ



న్యూఢిల్లీ,మే06: పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. పాక్ ఉగ్రవాదులను వెంటాడి వేటాడుతామంటూ భారత్ భీషణ ప్రతిజ్ఞ చేయడంతో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఢిల్లీ ముంబై సహా దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌కు భారత్ సిద్ధమవుతుండగా, ఇదే సమయంలో అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి దశాబ్దాల నాటి పాత బంకర్లను పునరుద్ధరించే పనులను ఇండియన్ ఆర్మీ చేపట్టింది. కంచుకోట లాంటి ఈ బంకర్లను 1965, 1971 యుద్ధ సమయాల్లో ఆర్మీ వినియోగంలోకి తెచ్చింది.

## గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది

### బీఆర్ఎస్ నాయకులపై మంత్రి సీతక్క ఫైర్



హైదరాబాద్, మే,6,తెలంగాణ పత్రిక: మాజీ మంత్రి కేటీఆర్ పై మంత్రి సీతక్క ఫైర్అయ్యారు. తాజాగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పి కొట్టారు. సీఎం రేవంత్ రెడ్డి పై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు.గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ముకాసి రాష్ట్రాన్నిఅప్పుల కుప్పగామా ర్చిందని ఆరోపించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాహకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తుందన్నా రు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లా రని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చిసత్తా నిరూపించుకోవాలని మ ండిపడ్డారు.ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌ది అని మంత్రి సీతక్క ఆరోపించారు. 40మంది ఆర్టీసీ కార్మికులఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ,ఉద్యోగ నాయకుల ఇంటి తలుపులు పగుల గొట్టింది ఎవరని అడిగారు. ఉద్యమకారులను అవమాన పరిచి బయటకు పంపిన చరిత్ర తమదని బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు గుప్పించారు.

# భారతదేశంలో పుట్టినటువంటి మహిళకు బిజెపి నాయకుల ఇచ్చేటువంటి గౌరవం ఇంతేనా?తోట దేవి ప్రసన్న



కొత్తగూడెం టౌన్ మే 06( తెలంగాణ పత్రిక) ఈ దేశాన్ని తల్లిగా భావించాలి అని చెప్తున్నటువంటి బిజెపి నాయకులు ఈ దేశంలో పుట్టినటువంటి ఆడవాళ్లను గౌరవించడం తెలియడం లేదు ఆడవాళ్లను మాత్రం ఎందుకు అవమానించడం ముందు నుంచి బిజెపి పార్టీకి ఆనవాయితీ అయిపోయింది అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ విశ్వంత్ శర్మ మహిళలను అవమానించడం అగౌరవపరచడం అనేది చాలా బాధాకరం అస్సాంముఖ్యమంత్రి ఆడవాళ్ళ గురించి మాట్లాడుతూ 2001 నుంచి 2015 వరకు కాంగ్రెస్ హయాంలో గవర్నమెంట్ జాబ్ పొందినటువంటి ఆడవారందరూ శీలాన్ని కోల్పోయారని మాట్లాడటం సిగ్గుచేటు. బాధ్యతగల ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఈ విధంగా ఆడవారి గురించి మాట్లాడటం బిజెపినాయకులదిగజారుడుతనానికి నిదర్శనంహేమంత్ బిశ్వంత్ శర్మ గతంలో కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు అనుభవించినటు వంటి వ్యక్తి.అన్ని రకాల పదవులు అనుభవించినటువంటి బిశ్వంత్ శర్మ మరి కాంగ్రెస్ పార్టీ పదవులు ఈయనకి ఎవరిని చూసి ఇచ్చారు ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలిఇలావ్యాఖ్యానించినందుకు అస్సాం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వంత్ శర్మ.

# బిజెపి నాయకులు డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయులపై కాటన్ సెర్చ్ నిర్వహించాలి




ఎలిగేడు, మే06, (తెలంగాణ పత్రిక) – భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు, వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపెల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు, మంగళవారం రోజున బిజెపి ఎలిగేడు మండల శాఖ ఆధ్వర్యంలో, మండల డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కలవల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత నెలలో కాశ్మీర్లోని పాహాల్గాం లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మారణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయలకు అన్ని రకాల వీసాలు రద్దు చేసింది అని మరియు భారతదేశంలో నుండి వెళ్లిపోవాలని ప్రభుత్వం కోరింది. ఈ నిర్ణయం ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చిందని పర్యటక వీసా, వ్యాపార వీసా, ఇతర అన్ని రకాల మీసాలను రద్దు చేయడం జరిగింది తెలిపారు. మన ఎలిగేడు ప్రాంతంలో ఎవరైనా పాకిస్తాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే గుర్తించి ఎలిగేడు మండల రెవెన్యూ అధికారి, పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరితే చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కోరడం కొరడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. అడ్డగుంట తిరుపతి గౌడ్, చంద్రకరి శ్రీనివాస్, కోడూరి శ్రీనివాస్, భోగ రమేష్, కట్ల ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల సత్వర

# పరిష్కారానికై రెవెన్యూ సదస్సులు

## - అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:–06 భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా మంగళవారం బుస్సాపూర్, మెండోరా గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రాతిపదికన మెండోరా మండలంలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు ముగిశాక, జిల్లాలోని మిగితా మండలాల్లో గల అన్ని రెంవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మెండోరా తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు





నిర్మల్ జిల్లా :– ప్రతినిధి (సాయన్న ) మే 6 తెలంగాణ పత్రిక తానూర్ మండలంలోని బోసి గ్రామంలో బాల్యవివాహం జరగబోతున్న సమాచారం అందుకున్న బాలల పరిరక్షణ శాఖ అధికారులు సకాలంలో స్పందించి వివాహాన్ని అడ్డుకున్నారు. బోసి గ్రామానికి చెందిన 14ఏళ్ల మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్టు సమాచారం అందడంతో బాలల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై, సీడిపిఒ సరోజినీ, ఏసీడిపిఒ నాగలక్ష్మి, బాల పరిరక్షణ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు అక్కడికి చేరుకొని వివాహాన్ని నిలిపివేశారు. ఇరు కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, బాల్యవివాహం వల్ల ఏర్పడే దుష్పరిణామాలను వివరించారు. అనంతరం ఇద్దరు కుటుంబాల నుంచి కూతురు మేజర్ అయ్యే వరకు వివాహం జరిపించబోమని హామీ పత్రాలు రాసుకున్నారు. ఈ సంఘటనపై స్పందించిన స్థానికులు, బాలిక భవిష్యత్తు దృష్ట్యా చర్యలు తీసుకున్న అధికారులకు అభినందనలు తెలిపారు.

# నేడు హైదరాబాద్ లో 4 ప్రాంతాల్లో మాక్ డ్రిల్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 06 తెలంగాణ పత్రిక : కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు నేడు హైదరాబాద్ లోని 4 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. పహెల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్–పాకిస్తాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనే దానిపై పౌరులను సమాయత్తం చేసేందుకు ఈనెల 7న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వంనిర్ణయించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా నేడు 244 జిల్లాల్లో మాక్ డ్రిల్ నిర్వహించబోతున్నారు. ఇందులో భాగంగా నేడు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కూడా మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. నగరంలోని 4 ప్రధాన ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం 4 గంటలకు మాక్ డ్రిల్ నిర్వహించనున్నాయి డిఫెన్స్ బృందాలు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డిఆర్ డిఏ, మౌలాలి ఎన్ఎఫ్ సి ప్రాంతాల్లో ఈ మాక్ డ్రిల్ జరగనుందని అధికారులు ప్రకటించారు. దేశవ్యాప్తంగా నేడు 244 జిల్లాల్లో మాక్ డ్రిల్ నిర్వహించబోతున్నారు. ఈ మేరకు దాడులకు అవకాశం ఉన్న జిల్లాలను 3 కేటగిరీలుగా విభజించారు. కేటగిరీ 1 లో అణువిద్యుత్ కేంద్రాలు ఉన్న జిల్లాలు ఉన్నాయి. ఢిల్లీ, ముంబై, సూరత్, వడోదర, కక్రాపూర్, తారాపూర్, తాల్చేర్, కోట,రావత్, చెన్నై, కల్పక్కం, నరోరా వంటి జిల్లాలు ఉన్నాయి. ఇక రెండో జాబితాలో హైదరాబాద్, విశాఖపట్నం సహా 201 జిల్లాలు, మూడో లిస్టులో 45 జిల్లాలు ఉన్నాయి. కాగా హైదరాబాద్, విశాఖలోని ఎయిర్ పోర్టులు, జన సమర్థ ప్రాంతాల్లో ఈ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. వైమానిక దాడి సైరన్‌ను ఎలా అనుసరించాలి..? బ్లాక్ అవుట్ పరిస్థితిలో ఏమి చేయాలో చెప్పాలని సూచించారు. ప్రథమ చికిత్స కోసం ఇంట్లో ఉంచుకోవాల్సిన వస్తువులు,మందుల గురించి డిఫెన్స్ బృందాలు వివరించనున్నాయి. నేడు దేశవ్యాప్త మాక్ డ్రిల్ నేపథ్యంలో ఇవాళ యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు సివిల్ డిఫెన్స్, ఎన్డీఆర్ఎఫ్ డీజీలు,ఎన్డీఎంఏ అధికారులు హాజరయ్యారు. సీఎస్‌లతో గోవింద్ మోహన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నేడు మాక్ డ్రిల్స్‌పై రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు దిశానిర్దేశం చేశారు.



## ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి

# నెంబర్‌పై అవగాహన కల్పించాలి

## - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని-యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన డి.ఆర్.డి.ఓ



పెద్దపల్లి, ప్రతినిధి మే 06 ( తెలంగాణ పత్రిక) ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ పై అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందినిఅన్నారు.మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జడ్పీ సీఈఓ నరేందర్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ,అక్టోబర్ 31, 2023 నాటికి జారీ చేసిన సదరం సర్టిఫికెట్లకు యూ.డి.ఐ.డి కార్డు నెంబర్ జనరేట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశామని అన్నారు. దివ్యాంగులకు ఎవరికైనా యూ.డి.ఐ.డి నెంబర్ లేని పక్షంలో ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ ద్వారా యూ.డి.ఐ.డి పోర్టల్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు.నవంబర్ 1, 2023 కంటే ముందు సదరం సర్టిఫికెట్ ఉండి, యూ.డి.ఐ.డి కార్డు లేని దివ్యాంగులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదిస్తే జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు యు డి ఐ డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందన్నారు.గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరెట్ చేయాలన్నారు.యు డి ఐ డి కార్డుల జారీ, వాటి వినియోగం పట్ల దివ్యాంగులకు ఉన్న వివిధ సందేహాలను అధికారులు నివృత్తి చేశారుఈ సమావేశంలో ఎంపీడీవోలు, భవిత సెంటర్ నిర్వాహకులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై బీమ్ జై సంవిధాన్

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



కోదాడ : మే 06 (తెలంగాణ పత్రిక )ఏఐసీసీ అత్యంత ప్రతిష్టత్మాకంగా చేపట్టిన జై బాపు జై బీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమం సందర్భంగా నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి ల ఆదేశాలతో హుజుర్ నగర్, కోదాడ నియోజక వర్గాల సమన్వయ కర్త తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పిలుపు మేరకు అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా, పాత గోల్ తండా, కొత్త గోల్ తండా, అమీనాబాద్, మొగలాయి కోట, పాలారం, క్రిష్టపురం గ్రామాల్లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మన జాతి పిత మహాత్మా గాంధీ ముందుండి శాంతియుతంగా ఉద్యమించి ఆ నాటి కాంగ్రెస్ పార్టీతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యమ శక్తులను ఏకం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించారని వారి ఆశయాలను కొనసాగిస్తూ వారి కృషిని ప్రజలకి వివరించడం నేటి బీజేపీ ప్రభుత్వం ఒక ప్రక్క రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తూ మరో ప్రక్క రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలందరకి సమానంగా హక్కులు కల్పించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను ఉద్దేశించి నిండు సభలో అమిత్ షా కించ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు మరో ప్రక్క ప్రతీ రోజు ఎస్సీ, ఎస్టీ, ఓబిసి బడుగు బలహీన వర్గాల పై జరుగుతున్న దాడులు చేస్తూన్న సందర్బంలో రాజ్యాంగ పరిరక్షణ ద్యేయంగా ఈ యాత్ర చేస్తూ గత 13 నెలలుగా రాష్ట్ర ములో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను మరియు ప్రత్యేకించి ఈ ప్రాంతంలో మన అభివృద్ధి ప్రధాతలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ల వారి జీవితాలను ఈ ప్రాంత ప్రజలకి అంకితం చేసి వారు చేసిన అభివృద్ధి పలాలను ఫలితాలను గ్రామ గ్రామానికి తెలియజేసీ ప్రజలందరిని ఏకం చేయడమే ఈ యాత్ర ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల ఉపాధ్యక్షులు చిలకమూడి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దేగ కొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ రామ,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, పాలరాం గ్రామ శాఖ రామకోటయ్య, బొజ్జగూడెం తండా గ్రామ శాఖ ధారావత్ సైదులు, మొగలైకోట మాజీ ఉపసర్పంచ్ వీరబాబు, పాత గోల్ తండా గ్రామ శాఖ బాబు, కొత్త గోల్ తండ గ్రామ శాఖ వేణు, అమీనాబాద్ గ్రామ శాఖ కోటేశ్వరరావు, కృష్ణాపురం గ్రామ శాఖ జ్ఞానేందర్ రెడ్డి, నాగేందర్ రెడ్డి, నరేష్, విక్రమ్, చంద్రరావు, నాగేశ్వరరావు, అశోక్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు

# కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవీన్ (తెలంగాణ పత్రిక) మే:–6 రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. మాక్లూర్ మండలంలోని మాదాపూర్, మాక్లూర్ లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, ఐకేపీ డీపీఎం సాయిలు తదితరులు ఉన్నారు.

# ప్రతిభ ఉన్న విద్యార్థినినీ ప్రోత్సహించిన ఎమ్మెల్యే విదేశాలకు వెళ్తున్న అమ్మాయికి విమాన టికెట్ అందజేత

గంగాధర మే 6 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గడ్డం శతాక్షి కి లండన్ లోని గ్రీన్ విచ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదవడానికి అవకాశం వచ్చింది. ఉన్నత చదువుల కోసం శతాక్షి విదేశాలకు వెళుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగ ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించాలని నెపంతో మంగళవారం కరీంనగర్ లోని తన నివాసంలో శతాక్షిని అభినందించి, స్వంత ఖర్చులతో రూ. 70 వేల విమాన టికెట్ ను కొనుగోలు చేసి శతాక్షికి అందజేసి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. అనంతరం ఖండాంతరాలు దాటి చదివి, నిర్మాత అంబేద్కర్ వలె భారతదేశానికి ఖ్యాతిని తీసుకురావాలని విద్యార్థినికి ఎమ్మెల్యే సూచించారు. విమాన టికెట్ ను అందజేసిన ఎమ్మెల్యేకు శతాక్షీ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినిని ప్రోత్సహించి ఆర్థిక సహకారం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మండల ప్రజలు అభినందించారు.



# సంపాదకీయం

## పహల్గాం టెర్రరిస్టు ఘాతుకం- ఆ తర్వాత?

పహల్గాంలో 26 మంది పర్యాటకులను బలిగొన్న టెర్రరిస్టు ఘాతుకాన్ని ఖండించడం లోనూ, విచారించడం లోనూ దేశం ఒక్కతాటిపై నిలిచింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 25 కుటుంబాలు, నేపాల్‌కు చెందిన ఒక కుటుంబం ఈ అమానుష హత్యాకాండలో ప్రియమైన కుటుంబ సభ్యులను కోల్పోయాయి. మనుషులను వారి మతం ఏమిటో నిర్ధారించుకొని మరీ హత్య చేయడం ద్వారా ఉగ్రవాదులు దేశంలో మతపరమైన విభజన తీసుకురావాలని, మత విద్వేషాలు రెచ్చగొట్టాలని పథకం పన్నారు. అయితే కులం, జాతి తేడాలు లేకుండా సమాజంలో అన్ని తరగతుల ప్రజలు ఈ ఘాతుకంపై అప్పటికప్పుడే తీవ్ర ఆగ్రహంతో స్పందించారు. రాజకీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు ఈ రాక్షస దాడిని ఏకోన్ముఖంగా ఎదుర్కోవాలనే సంకల్పాన్ని ప్రకటించాయి. ఈ సమయంలో కాశ్మీర్ ప్రజల ప్రతిస్పందన మరింత కీలకమైంది. ఎలాంటి మినహాయింపు లేకుండా వారు ఈ సామూహిక హత్యాకాండను ఖండించారు, నిరసన తెలిపారు. జమ్ముకాశ్మీర్ లోని పట్టణాలన్నింట్లో హర్తాళ్లు జరిపి, దుకాణాలను మూసివేశారు. జమ్ముకాశ్మీర్ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. మనోభావాలలో, రాజకీయ వ్యక్తీకరణలో వచ్చిన పెద్ద మార్పును ఇది ప్రతిబింబిస్తుంది. ఈ దారుణమైన దాడికి ఎలా ప్రతిస్పందించాలన్నది ఇప్పుడు ప్రభుత్వం ముందు, దేశం ముందు ఉన్న ప్రశ్న. మొదట తీసుకోవాల్సిన చర్య ఈ ఘాతుకానికి పాల్పడిన దోషులను చట్టం ముందు నిలబెట్టడం. ఇప్పటికే గుర్తించిన టెర్రరిస్ట్ ముఠాల సభ్యులను వెంటాడి ఏరివేసే పనిలో భద్రతా దళాలు ముమ్మర గాలింపు సాగిస్తున్నాయి. ఈ ఆపరేషన్ జయప్రదంగా ముగించాలి. అయితే మరింత కీలకమైన సమస్య మిగిలే ఉంటుంది. ఎడతెగని ఈ ఉగ్రవాద ముప్పును ఎదుర్కోవటానికి ఇంకేం చేయాలి? ఈ టెర్రరిస్టు దళాలకు ఆశ్రయం కల్పిస్తూ పెంచి పోషించే పాకిస్తాన్ సైన్యాన్ని, రక్షణ యంత్రాంగాన్ని ఎలా ఎదుర్కోవాలి? పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలంటూ ఎలక్ట్రానిక్ మీడియాలో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. పుల్వామా దాడి, అంతకు ముందు పఠాన్ కోట సందర్భాల్లోనూ ఇలాగే జరిగింది. పాకిస్తాన్‌లో ఉగ్రవాద యంత్రాంగం పునాదిని పూర్తిగా నిర్మూలించే స్థాయిలో ఇండియా సైనిక దాడి చేయాలని ఇప్పుడు అంటున్నారు. అప్పుడే భవిష్యత్తులో దాడులు జరగకుండా అడ్డుకోగలమని చెప్తున్నారు. భావోద్వేగాల తీవ్రతలో ఆత్మగౌరవంగల ఒక దేశం ప్రతీకారం తీర్చుకోవాలన్నది ఒక్కటే మార్గంగా కనిపించవచ్చు. అయితే దానివల్ల ఉగ్రవాదాన్ని నలిపివేయాలన్న ప్రకటిత లక్ష్యం నెరవేరుతుందా? జమ్ముకాశ్మీర్‌లో భద్రతా వ్యవస్థ లోపాలను పూరించుకోవడం ఇక్కడ ప్రాధాన్యతగా ఉండాలి. తీవ్ర భద్రతా వైఫల్యం వల్లనే పహల్గాం దాడి జరిగింది. టెర్రరిస్టు హింసాకాండను తిప్పికొట్టడానికి ప్రజలను సమీకరించే సానుకూల వాతావరణం ఇప్పుడు కాశ్మీర్‌లో ఉంది. సుదీర్ఘ కాలం పాటు పాలనా యంత్రాంగం సైనికీకరణ, సాధారణ నిర్బంధం కూడా అక్కడ ఉగ్రవాద హింసకాండను అడ్డుకోవడానికి ప్రధాన ప్రతిబంధకాలుగా ఉండేవి. ప్రజలను దూరం చేసే ధోరణులను తగ్గించే చర్యలను ఇప్పుడు అమలు చేయాలి. ఈ మార్గం నుంచి ఏ విధంగానూ వైదొలగరాదు. టెర్రరిస్టు గ్రూపుల్లో చేరిన వారికి సంబంధించిన పది గృహాలను ధ్వంసం చేయటం ఇందుకో ఉదాహరణ. అలాంటి సామూహిక శిక్ష పోకడలు ప్రజలను దూరం చేస్తాయి. లోయలో ప్రధాన పార్టీలన్నీ ఈ విధ్వంసాన్ని ఖండించాయి. జమ్ముకాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించి ప్రజలు రాజకీయంగా భాగస్వామ్యం వహించే విధంగా చేయడం. వారి ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ ద్వారానే టెర్రరిస్టులను శక్తులను ఏకాకులను చేయడానికి భూమిక ఏర్పడుతుంది. సరిహద్దుల ఆవల నుంచి చొచ్చుకువచ్చే సీమాంతర ఉగ్రవాద సమస్యను విస్తృతమైన పరిధిలో చర్చల ద్వారా రాజకీయ దౌత్య ఆర్థిక మార్గాలు, భద్రత పెంపు ద్వారా ఎదుర్కోవాల్సి ఉంటుంది. వెనువెంటనే ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. దౌత్య కార్యాలయాల స్థాయి తగ్గింపు, వీసాల రద్దు, సింధు జలాల ఒప్పందం 'స్తంభన'లో పెట్టడం వంటి చర్యలు తీసుకుంది. అయితే ఈ చివరి చర్య అమలు మాత్రం అనేక తీవ్రమైన చట్టపరమైన, దౌత్య సంబంధమైన ప్రభావాలు లేకుండా సాధ్యం కాదు. భారత వైఖరికి మద్దతు కూడగట్టుకునేందుకు, పాకిస్తాన్‌ను ఏకాకిని చేసేందుకు ప్రస్తుతం నడుస్తున్న దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగాలి. ఇది జరగాలంటే పహల్గాం దాడిలో పాల్గొన్న టెర్రరిస్టులకు పాకిస్తాన్‌తో గల సంబంధాలకు సాక్ష్యాధారాలు సేకరించాలి. ఆర్థిక కార్యాచరణ బృందం (ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్-ఎఫ్.ఎ.టి.ఎఫ్) దగ్గర భారతదేశం తన వాదన వినిపించి టెర్రరిస్టు గ్రూపులకు పాకిస్తాన్ సహాయం అందకుండా నిలుపు చేయగలగాలి. టెర్రరిస్ట్ గ్రూపులకు సహాయం చేసే విషయమై 2012 నుంచి 2022 వరకు ఒక అస్పష్ట జాబితాలో పాకిస్తాన్ పేరు ఉండేదని ఇక్కడ గుర్తు చేసుకోవాలి. ఈ కారణంగానే పాకిస్తాన్ హఫీజ్ సయీద్ వంటి లష్కర్ నాయకులపై కొన్ని పరిమిత చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. దీంతోపాటే మరికొన్ని ఆర్థిక చర్యలు కూడా తీసుకోవడంపై ఆలోచించవచ్చు. సైనిక పరంగా స్పందించడం విషయానికొస్తే ఏప్రిల్ 29న ప్రధానమంత్రి సాయుధ దళాల ప్రధాన అధికారులతో సమావేశమైన తర్వాత 'ఎలా ఎప్పుడు ఏ లక్ష్యంతో స్పందించాలో' వారికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్టు వార్తలు వచ్చాయి. ఏమైనా సైనిక చర్య ఎలా ఉండాలనేది దేశ రాజకీయ నాయకత్వమే నిర్ణయించాలి. ఉగ్రవాదాన్ని నిర్మూలించడం అనే లక్ష్యానికి ఏదైనా సైనిక చర్య ఉపయోగపడుతుందా అన్న అంశంపై స్పష్టత ఉండాలి. 2016 సర్జికల్ దాడులు, 2019 బాల్కోట్ వైమానిక దాడుల అనుభవం నుండి చూస్తే టెర్రరిస్ట్ గ్రూపులను దెబ్బ తీయటంలో అవేమీ పెద్ద సమర్థంగా పని చేయలేదని అర్థమైంది. కాకపోతే అవి సత్వర ప్రతీకారంతో చేశారనే విధంగా మోడీ ప్రభుత్వం చెప్పుకోవడానికి మాత్రం పనికి వచ్చాయి. అంతేకాని ఆ దాడులు ఉత్తరోత్తరా టెర్రరిస్టు హింసాకాండ జరగకుండా చేయలేకపోయాయి. ఇప్పుడు మరింత పెద్ద చర్య తీసుకోవాలని మరింత పెద్ద ఎత్తున ఆ దాడులు చేయాలనే మాట వినిపిస్తోంది. అలాంటి సైనిక చర్య వల్ల టెర్రరిస్ట్ గ్రూపులను లక్ష్యంగా చేసుకొని దెబ్బ తీయటం, నిర్మూలించటం సాధ్యమేనా అన్నది సందేహమే. వారికి పాకిస్తాన్ ఐఎస్ఐ సైనిక వ్యవస్థ వత్తాసు వున్నప్పుడు రాజ్యేతర పాత్రధారులను అలాంటి చర్యలతో అణచివేయటం సందేహాస్పదమే. సైనిక చర్య పర్యవసానాలు, ప్రతీకారాలు రెండు దేశాల మధ్య సాయుధ శత్రుత్వాల పరంపరకు దారితీసే పరిస్థితిని గమనంలోకి తీసుకోవాలి. పాకిస్తాన్‌తో సైనిక ఘర్షణ ఆ దేశంలో పాకిస్తాన్ సైన్యం పరిస్థితి మెరుగుపడటానికే దారితీస్తుంది. ఎందుకంటే ఇప్పుడు అది ప్రజల వ్యతిరేకత మూట కట్టుకుంటుంది. ఈ తరహా చర్య వల్ల పాకిస్తాన్ భద్రతా వ్యవస్థ భారతదేశం పైన పరోక్ష యుద్ధాన్ని మరింత గట్టిగా కొనసాగించేందుకు పాల్పడవచ్చు. సైనిక పరమైన నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం వీటన్నిటిని పరిగణలోకి తీసుకోవాలి. పహల్గాంలో అమానుషమైన టెర్రరిస్ట్ దాడికి వ్యతిరేకంగా దేశం మొత్తం ఒక తాటి పైకి వచ్చిన ఈ సమయంలో కొన్ని ఆందోళనకరమైన ధోరణులు కూడా కనిపిస్తున్నాయి. ముస్లింలకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో విషపూరితమైన విద్వేష ప్రచారం సాగుతున్నది

# భైంసాలో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం...

**- ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా పిసిసి పర్యవేక్షకులు చంద్రశేఖర్ గౌడ్, అవేజ్**

**- సభలో నారాయణరావు పటేల్, విట్టల్ రెడ్డి వర్గీయుల మధ్య వాగ్వాదం**

**- అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలేది లేదన్న నారాయణరావు పటేల్**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం – భైంసా మే 6 (తెలంగాణ పత్రిక):ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ అధ్యక్షతన భైంసా పట్టణంలోని శ్రీ బంకెట్ హాల్లో మంగళవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యవర్గ సమావేశానికి నిర్మల్ జిల్లా పిసిసి పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్, అవేజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై సమావేశంలో పాల్గొన్నారు. వారికి నారాయణరావు పటేల్ ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల కాశ్మీర్ లోని పహాల్గాం ప్రాంతంలో ఉగ్రమూక జరిపిన దాడిలో అమరులైన భారత పౌరుల ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే ముందు నుంచి పార్టీ జెండా మోసిన వారిని కాదని కొత్తగా పార్టీలో చేరిన వారికి పదవులు కట్టబెడుతున్నారంటూ నారాయణ్ రావు పటేల్ వర్గీయులు సభ దృష్టికి తీసుకెళ్లడంతో విట్టల్ రెడ్డి వర్గీయులు మేము కూడా పార్టీ కోసమే కష్టపడుతున్నామంటూ పేర్కొనడంతో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం నారాయణరావు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత లోపించకుండా చూడాలని కార్యకర్తలకు సూచించారు. కొన్నిచోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలు పారదర్శకంగా లేవంటూ తన దృష్టికి వచ్చిందని పనుల్లో నాణ్యత లోపిస్తే అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలోని ఏ ఒక్క కార్యకర్త కూడా అక్రమాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదని విట్టల్ రెడ్డి వర్గం వారైనా, చారి సాబ్ వర్గం వారైనా, నా వర్గీయులైన ఎవరు తప్పు చేసినా శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. గతంలో బీఆర్ఎస్ లో డబుల్ బెడ్రూంలు ఇప్పిస్తామంటూ అక్రమాలకు పాల్పడిన వారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామంటూ కమీషన్లకు తెరలేపితే



చూస్తూ ఊరుకోనని ఒకే ఒక కంప్లైంట్ తో నియోజకవర్గంలోని రైస్ మిల్లర్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పరోక్షంగా విట్టల్ రెడ్డి వర్గీయులను ఉద్దేశించి చురకలంటించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పార్టీలో క్రమశిక్షణతో ఉంటూ పార్టీ పటిష్టతకు పాటుపడాలని కోరారు. ఇక స్థానిక బిజెపి ఎమ్మెల్యేకు ఈ సభా వేదిక నుండి ఒకే విషయాన్ని చెప్పదలుచుకున్నాను అంటూ గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఒక్కరి జన్ దన్ ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేసిన తర్వాతనే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి,మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, భైంసా మార్కెట్ ఛైర్మెన్ ఆనంద్ రావు పటేల్, లైబ్రరీ చైర్మెన్, పార్టీ యువజన , మహిళా సంఘ అధ్యక్షులు, రైతు, విద్యార్థి విభాగం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఓబీసీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గంలోని ఆయా మండలాల మాజీ ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి





ఏటూరునాగారం(ములుగు) మే6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఆశా డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తాడ్వాయి మండలంలోని కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ, గ్రామాలలో అవగాహన కార్యక్రమాల ద్వారా ఆశా కార్యకర్తలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు.

రక్తపోటు మధుమేహం క్యాన్సర్ లాంటి పరీక్షల ప్రాముఖ్యతను వివరించి నాలుగో విడత స్క్రీనింగ్ పరీక్షలకు ప్రజలు ముందుకు వచ్చేటట్లు చూడాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలని, దానితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పోషకాహార ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవాల లాభాలను, తల్లిపాల ప్రాముఖ్యతను ,వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతలను ప్రజలకు వివరించి ప్రభుత్వ సేవలనువినియోగించుకునేటట్లు చేయుటలో ఆశా కార్యకర్తల ప్రాముఖ్యత ఎంతో ఉందని తెలియజేశారు. జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఆశా కార్యకర్త తమ విధిగా, 10 తెమడ పరీక్షల చొప్పున చేయించాలని, టీబి వ్యాధిగ్రస్తులుగా నిర్ధారణ అయినవారికి , టీబి మందులను అందజేసి, టీబి వ్యాధివ్యాప్తినిఅరికట్టవచ్చునని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను, ఐ. వి ఫ్లూయిడ్స్ మరియు ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉండేటట్లు చూడాలని వైద్యాధికారికి మరియు సిబ్బందికి సూచించారు . ఈ కార్యక్రమంలో కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. పవన్ కుమార్ , సూపర్వైజర్స్ పద్మ, బాలు నాయక్, ఆరోగ్య కార్యకర్త సీతారాం నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ పండు, ఫార్మసిస్ట్ వెంకట్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన ఆస్పత్రి ఆవరణంలో ఉన్న టీ హబ్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను రికార్డులను పరిశీలించినారు. సమయపాలన పాటించాలని , లేనియెడల సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలియజేశారు.

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**- అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

గంగాధర మే 6 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండలం వెంకంపల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం సందర్శించి అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం అని అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామనీ అని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తాం అని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులెవ్వరు ఆందోళనకు గురికావద్దు అని తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తామనీ అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేసి, ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలి అని



ధాన్యం కొనుగోల్లలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే, సంబంధిత శాఖ అధికారులు, లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం అని తెలిపారు. ఎమ్మెల్యే పాటు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, నాయకులు బైరిశెట్టి సంపత్ తదితరులు ఉన్నారు.

# తడిచిన ధాన్యం కేంద్రాలను పరిశీలించిన బిజెపి నాయకులు

గంగాధర మే 6 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలంలోని వ్యవసాయ మార్కెట్‌లో అకాల వర్షాల వల్ల తడిచిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం గంగాధర మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి వైద రామనుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ... అకాల వర్షాల వల్ల మండలం లోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన ఏర్పాట్ల లేకపోవడం, కొనుగోలు ప్రక్రియలో ఆలస్యం జరుగడం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.అనేక మంది రైతుల ధాన్యం తడిచిందని, ఇది ప్రభుత్వ విఫలతకే నిదర్శనమని విమర్శించారు. తడిచిన ధాన్యాన్ని తక్షణమే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వైద రామనుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తుం నారాయణ, కోల అశోక్,దళిత మోర్చా జిల్లా ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, మండల ఉపాధ్యక్షులు రాజి రెడ్డి, వోడ్నాల రాజు, ఆకుల మనోహర్,సర్వ్ శ్రీనివాస్, అర్ష్ రాజు, దాసరి ఆంజనేయులు, తాళ్ల రాజశేఖర్,గాలి పెల్లి శ్రీనివాస్, పరశురాములు, గంట రమేష్, చిందం ఆంజనేయులు,దయ్యాల ప్రణయ్, కడపల తిరుపతి, ముదం అనిల్, గుండా అఖిల్, ప్రశాంత్, కట్ల శ్రీనివాస్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అసభ్య కామెంట్ కు నిరసనగా బిజెపి మండల ఆధ్వర్యంలో శాఖ పోలీసులకి ఫిర్యాదు చేయడం జరిగింది



కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 6 భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన కార్యక్రమం లో (భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను వెంటనే దేశం నుండి పంపించాలని) ఎమ్మార్వో కి వినతి పత్రం ఇవ్వడం సందర్భంగా కార్యక్రమం అనంతరం బిజెపి పార్టీ కార్యకర్త ఫేస్బుక్ లో పోస్ట్ చేయడం జరిగింది దీనికి కౌంటర్ పోస్టుగా కథలాపూర్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి "బిజెపి పార్టీ "పైన అసభ్యకరంగా కామెంట్ చేయడం జరిగింది కావున ఈ విషయమై కథలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఆ వ్యక్తి పైన పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు మల్యాల మారుతి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు కంటే సత్యనారాయణ,ఎడమల వినోద్ రెడ్డి, గాందారి శ్రీనివాస్,బద్రి సత్యం,కాసోజీ ప్రతాప్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్,యాటాకర్ల అశోక్,తెడ్డు మహేష్,జీవన్ రెడ్డి, గంగాధర్,శ్రీకర్,మహేష్,ప్రమోద్, రాజేష్,మహేష్,మహేష్ పాల్గొన్నారు.

# కృష్ణ కుటుంబాన్ని పరామర్శించిన బండి సంజయ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 6రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ తండ్రి జనార్ధన్ ఇటీవల మరణించిన విషయం తెలిసి ఈరోజు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కృష్ణని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు

# విద్యుత్ షాక్ తో రెండు గొర్రెలు మృతి



మల్లాపూర్ మే 06 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలో నిచిట్టాపూర్ గ్రామంలో నిన్న రాత్రి జరిగిన ఈదురు గాలులకు చెరువు దగ్గర పొలములో కరెంటు స్తంభం విరిగిపడిపోవడంతో పొలంలో విద్యుత్ తీగలు పడ్డాయి అనుకోకుండా అటుగా వెళ్లిన సంపతి ఆశాలు మల్లయ్య కు చెందిన రెండు గొర్రెలు ఆ విద్యుత్ తీగలకు తాకడంతో మృత్యువాత పడ్డాయి.

# అర్హత ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదు



మందమర్రి టౌన్ మే0 6 (తెలంగాణ పత్రిక ) మందమర్రి పట్టణం దీపక్ నగర్ 16వ వార్డులో ఎదులాపురం సత్యమ్మ 68, భర్త ఎదులాపురం శంకరయ్య 87, వీరి ఇరువురికి ఇద్దరు కుమార్తెలు వీరు గతంలో కాగజ్ నగర్ లో ఉండేవారు. అక్కడే శంకరయ్య, పేపర్ తయారీ కంపెనీలో వాచ్ మెన్ గా విధులు నిర్వహిస్తూ. తమ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆయన కూడబెట్టుకున్న డబ్బులతో ఇద్దరూ కుమార్తెలకు వివాహం చేసి 25 సంవత్సరాల క్రితం మందమర్రి కి రావడం జరిగింది. ఆర్థికంగా వెనక పడడంతో. దీపక్ నగర్ 16వ వార్డులో కిరాయి రూములో నివసిస్తూ. భార్యాభర్త ఇద్దరూ ప్రభుత్వం అందించే పింఛన్, రేషన్ బియ్యం తో జీవనం కొనసాగిస్తున్నారు. అయితే అసలే ఆర్థికంగా వీళ్ళిద్దరూ రూము కిరాయి కట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నామని ప్రభుత్వం నుండి మాకు డబల్ బెడ్ రూమ్ సాయం అందలేదని చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి, తమకు న్యాయం చేయాలని సత్యమ్మ తన బాధను వ్యక్తం చేసింది.

# పాకిస్తాన్ జాతీయులను వెనక్కి పంపాలని వినతి

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... జిల్లాలో అక్రమంగా ఉన్న పాకిస్తాన్ జాతీయాలను వెనక్కి పంపాలని కోరుతూ జన జాగరణ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని ఎస్పీ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. పాకిస్థానీయులు మన జిల్లాలో ఎక్కడ ఉండరాదని ఏ ఒక్క మనిషి ఉన్న సలహాలు ఇచ్చి మన భారతదేశానికి ద్రోహం తలపెట్టే విధంగా ఉన్నారని వారు తెలిపారు. అందుకని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరతోష్ పంకాజ్ గారికి జిల్లాలోని ఎక్కడ ఉన్న వారైనా పంపియవలసిందిగా కోరడమైనది. ఏ ఒక్కరు ఉన్న భారతదేశంలో చీడపురుగు లాంటివారని వారిని ఎప్పుడూ నమ్మరాదని వారు ఎస్పీకి సూచించారు. ప్రతి ఊరు ప్రతి మండలం ఉన్నటువంటి వారిని అదుపులోకి తీసుకొని వెనక్కి పంపాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు.

## నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నారాయణపై బదిలీ వేటు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే-06:నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీగా పనిచేస్తున్న నారాయణపై మొదటి నుంచి తీవ్ర అవినీతి ఆరోపణలున్నాయి. ప్రత్యేకించి పలువురు వ్యాపారుల నుంచి పెద్దఎత్తున వసూళ్లు చేయించేవారని, మొరం,ఇసుక తరలించే వాహనాలను ఇష్టారాజ్యంగా టౌన్‌లోని అనుమతించి డబ్బులు తీసుకోవడంపై ఫిర్యాదులున్నాయి. తాజాగా ట్రాఫిక్ విభాగంలో ఓ అంశంలో మహిళా కానిస్టేబుల్ సైతం ఏసీపీ తీరుపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై విచారణ జరిపిన స్పెషల్ బ్రాంచి విభాగం అధికారులు సీపీకి నివేదిక అందించారు. అనంతరం తదుపరి చర్యల కోసం డీజీ కార్యాలయానికి నివేదిక పంపగా.. ఉన్నఫలంగా ఇక్కడి విధుల నుంచి తప్పించి డీజీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

## యర్రవరం శ్రీ బాల ఉగ్ర లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ జయంతి ఉత్సవాలు



కోదాడ : మే 06 (తెలంగాణ పత్రిక ) కోదాడ మండలం యర్రవరం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ధూళ్ళ గుట్ట మహాక్షేత్రం శ్రీ బాల ఉగ్ర నరసింహ స్వామి దివ్య కళ్యాణ జయంతి ఉత్సవాలను యర్రవరం గ్రామ పెద్దల సహాయ సహకారాలతో ఈనెల 10,11,12 తేదీలలో ఉత్సవాలను యర్రవరం గ్రామ పెద్దలు, మరియు దేవాలయ చైర్మన్ నలజాల జగన్నాథం, కోర్ కమిటీ సభ్యులు భాష బోయిన భాస్కర్ రావు, వీరేపల్లి బ్రహ్మయ్య చౌదరి, వీరేపల్లి నాగేశ్వరరావు, ట్రస్టు సభ్యులు కళ్యాణ ఉత్సవాలను జరపనున్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కళ్యాణ జయంతి ఉత్సవాలకు చేరుకొని దేవుని కళ్యాణాన్ని కనులారా చూసి దేవుని కరుణ కటాక్షం పొందాలని తెలిపారు.

## ప్రొబిషనరీ ఐపీఎస్ ఆఫీసర్ శ్రీ రిత్విక్ సాయిని మర్యాదపూర్వకముగా కలిసి సత్కరించిన పలువురు నేతలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 6) :- ఈరోజు ఖమ్మం జిల్లా మున్నూరు కాపు ఉద్యోగస్తులు మరియు విశ్రాంతి ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు పెద్ద బోయిన నాగరాజు అధ్యక్షులు కర్ణాటక సోమయ్య కార్యదర్శి ట్రెజరర్ దేవిశెట్టి వెంకటేశ్వరరావు మరియు రంగా నాగేశ్వరరావు సివిఆర్ న్యూస్ వారు ప్రొభిషనర్ ఐపీఎస్ ఆఫీసర్ శ్రీ రుత్విక్ సాయి గారిని మర్యాదపూర్వకముగా కలిసి సత్కరించి మున్నూరు కాపు ఉద్యోగస్తులు మరియు విశ్రాంతి ఉద్యోగస్తుల సంఘం డైరీ ని మధిర టౌన్ ఎస్ఐ చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో కలిసి బహుకరించడమైనది

## మండలలితాసిల్దార్ లక్ష్మీరాజయ్య కు వినతి పత్రం

వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) మే 6 ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశం మేరకు,వెంకటాపురం మండలం బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో వెంకటాపురం పరిసర ప్రాంతాల్లో ఎవరైనా పాకిస్తానీయులు,బంగ్లాదేశీయులు,రోహింగ్యాలు,అక్రమ చొరబాటు దారులు ఉన్నారా,అని పరిశీలించి వారిని తిప్పి పంపాలని కేంద్రం ఆదేశించినందున అట్టి కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కోరుతూ స్థానిక తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్,ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్, యువ మోర్చాఅధ్యక్షుడు నోముల శ్రీ కిషన్, దళిత మోర్చా అధ్యక్షుడు కోయిల శీను,కిసాన్ మోర్చ అధ్యక్షుడు తోట సతీష్.కుమార్, తదితరులు పాల్గొన్నారు..



## సింగరేణిలో మహిళా ఉద్యోగులతో రెస్క్యూ ట్రైనింగ్ శిక్షణ

### ఏరియా జిఎం షాలేం రాజు

కొత్తగూడెం టౌన్ మే 06( తెలంగాణ పత్రిక):సింగరేణి చరిత్రలోనే మొదటిసారిగా మహిళ ఉద్యోగులతో రెస్క్యూ ట్రైనింగ్ శిక్షణ ఇవ్వడం జరిగిందని కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు తెలిపారు. త్రీ ఇంక్లైన్ రెస్క్యూ స్టేషన్ నందు కొత్తగూడెం రీజియన్ పరిధిలో ఉన్న కొత్తగూడెం మణుగూరు ఎల్లందు ఏరియాలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులతో సింగరేణి చరిత్రలోనే మొదటిసారిగా రెస్క్యూ ట్రైనింగ్ కొరకు శిక్షణ పరీక్షలను నిర్వహించడం జరిగిందని వివరించారు. మంగళవారం జిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగులు వివిధ స్థాయిలలో పని చేస్తున్నారని ముఖ్యంగా నూతనంగా జరిగిన రిక్రూట్మెంట్ లో అండర్ గ్రౌండ్ మైన్ నందు కూడా విధులు స్థాయి హోదాలను విధులు నిర్వహించుటకు మహిళా ఉద్యోగులు సింగరేణి సంస్థ నందు చేరినట్లు పేర్కొన్నారు. ఈ మహిళా ఉద్యోగులతో కొత్తగూడెం రీజియన్ పరిధిలో ఉన్న కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు ఏరియాలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులతో సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా రెస్క్యూ ట్రైనింగ్ కు ఆసక్తిగల వారితో పద్మావతి ఖని కొత్తగూడెం ఏరియా కొండాపురం మైన్ మణుగూరులలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులతో రెస్క్యూ ట్రైనింగ్ టీం కొరకు శిక్షణ పరీక్షలను నిర్వహించడం




చాలా ఆనందంగా ఉందని రెస్క్యూ శిక్షణకు సిద్ధంగా ఉన్న మహిళా ఉద్యోగులకు శిక్షణ పరీక్షలను నిర్వహించి వారిని రెస్క్యూ ట్రైనింగ్ కు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్.ఓ.టు జిఎం జి.వి.కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం(ఫైనాన్స్) కే.హాన సుమలత, డి.జి.ఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, డి.జి.ఎం(ఐ.ఈ)ఎన్. యోహన్, ప్రాజెక్టు ఆఫీసర్ జికేఓసి ఎం.శ్రీ రమేష్, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్, అదికారులు మజ్జి మురళి, బి.శంకర్, సింగరేణి సేవ సమితి కొ ఆర్డినేటర్ సాగర్ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

## పేదల పెన్నిధిగా మారిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులుభూక్య జంపన్న.

ఏటూరునాగారం(ములుగు) మే6 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో డా,, పి.ప్రశాంత్ (శారద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ) నేతృత్వంలో డాక్టర్ల బృందం డా,,తిరుపతి రావు అప్టికల్ ఆఫీసర్,నవీన్ఫార్మసిస్ట్,,మౌనిక ఏ ఎన్ ఎమ్ చే ఈ రోజు గోవిందరావు పేట మండలం బాలాజీ నగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి దాదాపు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో వృద్ధులు పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో ఉచిత వైద్య శిబిరానికి వచ్చి తమ తమ ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లకు వివరించారు.. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ వివిధ రకాల టెస్టులు చేయడం జరిగింది. అలాగే వివిధ రకాల అనారోగ్య బాధితులకు వారి వారి తగిన మందులను డాక్టర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. అలాగే ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలు భూక్య జంపన్న ని కొనియాడుతూ నిండు మనసుతో ఆశీర్వదించారు. భూక్య జంపన్న మాట్లాడుతూ నిరుపేదలకు ఇలాంటి క్యాంపు ల ద్వారా ఉచిత వైద్యం చేయడం నాకు ఎంతో మనశ్శాంతిని ఇచ్చి, అలాగే ఈ పెద్దల ఆశీర్వాదం నాకు ఎల్లప్పుడూ ఉండేలా కోరుకుంటున్నానని అన్నారు. తదుపరి క్యాంపులు మండలాలలో త్వరలోనే నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూక్య జంపన్న తో పాటు ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి బి



ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లకావత్ నర్సింహా, మండల ఉపాధ్యక్షులు రుద్ర బోయిన మల్లేష్ గౌడ్ కార్యనిర్వాహకులు వాంకుడోత్ రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి స్వామి నాయక్ , గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు తేజావత్ హర్సింగ్, సహాయక కార్యదర్శి అజ్మీర బిక్కు నాయక్, గ్రామ పెద్దలు మిట్టు నాయక్, యువకులు మాలోతు రవీందర్ నాయక్,గ్రామ పెద్దలు సారయ్య, భూక్య స్వామి, అజ్మీర నరసింహ,లక్ష్మణ్ పాల్తియా బాలు,భూక్య మీ ట అజ్మీర సారయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**- మంద జానయ్య ప్రధానాచార్యుడు- ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో 120 సీట్లు - అధునాతన సౌకర్యాలతో ప్రయోగ శాలలు- ఫ్యాషన్ డిజైన్, హెల్త్ కేర్ లలో వృత్తి విద్యా కోర్సులు- బాలికలకు హాస్టల్ సౌకర్యం- ఎలాంటి రుసుము లేదు- ఉచిత పాఠ్యపుస్తకాలు**

నంగునూరు, మే 06 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని అక్కెనపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ లో వివిధ కోర్సులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యుడు మంద జానయ్య తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో 70 శాతం పైన ఉత్తీర్ణత సాధించి తమ కళాశాల జిల్లాలో ఉత్తమంగా నిలిచిందన్నారు. అనుభవం, ప్రతిభ కలిగిన అధ్యాపకుల భోధనలో విద్యార్థులు నాణ్యమైన విద్యను అందించడంలో అక్కెనపల్లి తెలంగాణ మోడల్ జూనియర్ కాలేజీ ముందంజలో ఉంటుందని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రధమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ ప్రధమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో ప్రవేశాలకు అవకాశం ఉందన్నారు. ప్రతి గ్రూపులో 40 సీట్లు చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు ఎటువంటి రుసుము లేకుండా అంతర్జాలం(ఆన్ లైన్)లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు దరఖాస్తు హార్ట్ కాపీని కళాశాలలో అందజేయాలని సూచించారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 26 వ తేదీన కళాశాల నోటీసు బోర్డుపై ప్రకటిస్తామని చెప్పారు. మే 27 నుండి 31 వరకు ధ్రువపత్రాల పరిశీలన చేసి సీట్లను కేటాయిస్తామని అన్నారు. రాష్ట్రంలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన కళాశాల అయినందున అధునాతన బోధన సౌకర్యాలు ఉంటాయన్నారు.



ఆధునికమైన కంప్యూటర్, సైన్స్, ఇంగ్లీష్, మాథ్స్, సోషల్ ప్రయోగశాలలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఫ్యాషన్, హెల్త్ కేర్ వంటి వృత్తి విద్యలలో సర్టిఫికెట్ కోర్సులను అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవేశం పొందిన విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందిస్తామన్నారు. ఇంటర్ ప్రధమ సంవత్సరంలో ప్రవేశం పొందే బాలికలకు ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పిస్తామన్నారు. దూర ప్రాంత బాలికలు ఈ కళాశాలలో ప్రవేశం పొందవచ్చన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రధానాచార్యుడు జానయ్య కోరారు.

## బాల్యవివాహాలు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు



దుబ్బాక ప్రతినిధి, మే06(తెలంగాణ పత్రిక):మహిళ శిశు సంక్షేమశాఖ సిద్దిపేట జిల్లా, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో బాల్య వివాహాలపై చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం చేస్తే పెళ్లి కుమారుని వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మైనర్ బాలికలను వివాహం చేసుకుంటే చట్ట రీత్యా 10 సంవత్సరాలు శిక్ష పడే అవకాశం ఉంటుందని, ఎంతోమంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే సమయంలో వివాహం చేసి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని ప్రభుత్వం బాల్య వివాహాలను అడుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే (1098) హెల్ప్ లైన్ ద్వారా సమాచారాన్ని వెంటనే అధికారులకు తెలుపాలని సూచించారు. బాల్య వివాహం చేసిన, చేసుకున్నా, ప్రోత్సహించిన బాల్యవివాహం నేర చట్టం ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్షతో, లక్ష రూపాయలు జరిమానా వేయడం జరుగుతదన్నారు. అనంతరం బాల్య వివాహాలు నివారిద్దాం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరికి గణేష్, విఓ లు అశ్విని, పద్మ పాల్గొన్నారు.

## కేతినేని సందీప్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా, సండ్ర



తల్లాడ, మే 06 (తెలంగాణ పత్రిక) తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన మాజీ ఆత్మ డైరెక్టర్ కేతినేని చలపతిరావు కుమారుడు సందీప్ ఇటీవల హైదరాబాద్ లో ప్రమాదానికి గురికాగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ , మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ వారి గృహానికి వెళ్లి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ,ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్, మండల నాయకులు దిరిశాల దాసురావు, మువ్వ మురళీధర్ రావు, బ్రహ్మం తదితరులున్నారు

## భారతీయ జనతా పార్టీ మండల నూతన అధ్యక్షులుగా - శిర్ణ చంద్ర శేఖర్



నార్సింగి మే 06 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల నూతన అధ్యక్షులుగా పట్టణానికి చెందిన శిర్ణ చంద్ర శేఖర్ ను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ గతంలో పట్టణ అధ్యక్షుడుగా పలు పదవులలో సమర్థవంతంగా పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేసనని అన్నారు. నమ్మకం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. పార్టీ ఆదేశాలను తూచా తప్పకుండా వ్యవహరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలపై ప్రజా తరఫున పార్టీ తరఫున వైఫల్యాను ఎండగట్టు రాబోయే స్థానిక సంస్థల్లో అత్యధిక మెజార్టీ స్థానాల్లో కాశాయ జండ ఎగిరేవడమే ధ్యేయంగా దానికి ప్రతి కార్యకర్త పార్టీ కోసం పని చేయాలని ఆయన కోరారు.

## పివిరావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడిగా సాలె రామారావు



కోదాడ : మే 06 (తెలంగాణ పత్రిక )తెలంగాణ పివి రావు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడిగా సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సాలే రామారావుని ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని ఇట్టి నియామక పత్రాన్ని పివి రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పందు అశోక్ కుమార్ అందించారని నూతన రాష్ట్ర అధ్యక్షుడు సాలె రామారావు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు మరియు లక్ష్మల్ల నరసింహా మౌర్య, ఎం. మేఘ రాజు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సాలే రామారావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో మాలలను ఆర్థికంగా రాజకీయంగా చదువు ఉద్యోగ ఉపాధిలో అణగదొక్కే విధంగా రెండు ప్రభుత్వాలు ఏకపక్షంగా ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కమిటీలను పూర్తి చేసి ప్రతి గ్రామానికి మాలల యొక్క ఆశయం కోసం స్వర్గీయ పీవీ రావు విధానంలోనే మాలల పక్షాన పని చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

## నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలి పంబల్ల దుర్గ ప్రసాద్

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టీ మాణిక్యం... ఈరోజు పంబల్ల దుర్గాప్రసాద్ హైదరాబాదులోని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని మరియు నాంపల్లి కాంటెస్ట్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్ గారిని కలిసి మాట్లాడుకోవడం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీలకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో సబ్సిడీ లోన్లను ఎలాంటి బ్యాంకు లింకు లేకుండానే ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించాలని తెలిపారు. చాలామంది నిరుద్యోగ యువకులు రోజురోజుకు పెరుగుతుండటంతో లోన్లు ఇప్పిస్తే ఏదో ఒక పని చేసుకుని బ్రతుకుతెరువు స్వయం ఉపాధితో బ్రతకాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిరుద్యోగులకు ప్రయోజనం కలిగే విధంగా చూస్తామని తెలిపారు. నిరుద్యోగులను నిర్మించాలంటే ఇదొక్కటే మార్గమని వారు తెలిపారు.



# రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ సీఈవో దివ్య దేవ రాజన్ ను కలిసిన ఆత్రం సుశీల...

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మే 06 :- బోథ్ మండలంలో బాబేర గ్రామానికి చెందిన ఆదివాసి మహిళా స్వయం సహాయక సంఘంలో చేరి అంచలంచలుగా ఎదుగుతూ సంఘం గ్రామ సంఘం మండల సమాఖ్య అధ్యక్ష స్థాయికి ఎదిగి స్వచ్ఛందంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సంఘ సభ్యులకు వివరిస్తూ అవగాహన కల్పిస్తూ 2021 సంవత్సరంలో ఆనాటి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గవర్నర్. తమిళ సై సౌందర్య రాజన్ చేతుల మీదుగా స్వచ్ఛ గృహి అవార్డు తీసుకున్న విషయం అందరికీ విధితమే ప్రస్తుతము ఆత్రం సుశీల సోమవారం హైదరాబాద్ లో సేర్ప్ కార్యాలయంలో నా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో దివ్య దేవరాజన్ మర్యాదపూర్వకంగా కలిసి సెర్ప్ సంస్థ అమలు పథకాలను క్షేత్రస్థాయిలో పేదలు నిరుపేదలకు గిరిజనులకు అవగాహన కల్పించి వారి కోసం విశేషంగా కృషి చేసినందుకు తన కష్టాన్ని తను



చేసిన కృషిని గుర్తించి పేదరిక నిర్మూలన సంస్థలో చిరుస్థాయి ఉద్యోగం ఇవ్వాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవ రాజన్ ను కోరారు.

# ఇచ్చోడ నర్సరీని సందర్శించిన ఎంపీడీఓ కొండా లక్ష్మణ్

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 06 :ఇచ్చోడ మండల పరిధిలోని నర్సరీని గురువారం రోజున పరిశీలించారు. ఎంపీడీవో కొండా లక్ష్మణ్ మాట్లాడుతూ... నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజు 3 సార్లు నీరు పెట్టాలని సూచించారు. అంతేకాకుండా అన్ని రకాల మొక్కలు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఆదేశించారు.గ్రామలో గ్రామపంచాయతీ కార్యదర్శి కి నర్సరీ చెట్ల పెంపకం గురించి వివరించనైనది రోడ్డు పక్కన,ఇంటింటికి చెట్లు పంపిణీ చేయుటకు వర్షాకాలంలో ఇట్టి మొక్కలు పంపిణీ చేయవలసి ఉన్నందున మొక్కలు సిద్ధం చేయాలని ఆదేశించి అలాగే ఇట్టి నర్సరీలో పండ్ల మొక్కలు రోడ్డుకి ఇరువైపులా పెంచే మొక్కలను తొందరగా జర్మినేషన్ వచ్చే విధంగా ప్రతిరోజు నీరు పట్టాలని కార్యదర్శికి సూచించిన ఇట్టి కార్యక్రమంలో ఎంపీఓ ఏపీఓ ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.



# ప్రమాదకరంగా మారిన అడ్వర్టైజ్మెంట్ హోర్డింగ్ బోర్డులు తొలగించాలి....

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 06)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వేములవాడ, సిరిసిల్ల ప్రాంతాలకు సంబంధించి అలాగే రహదారి వెంబడి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి అడ్వర్టైజ్మెంట్ హోర్డింగ్ బోర్డులు తక్షణమే తొలగించాలి. వీటివల్ల విపరీతమైన ప్రచండ గాలుల నేపథ్యంలో, ఆ బోర్డులు జనావాసాల మధ్య, అలాగే రోడ్డు వెంబడి పడే అవకాశం ఉండి ప్రజలకు ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉన్నది కాబట్టి తక్షణమే వేములవాడ, మరియు సిరిసిల్ల మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన అడ్వటైజ్మెంట్ బోర్డులు తొలగించి ప్రమాదాలు ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యగా తక్షణమే వాటిని తొలగించాలని, అలాగే భవిష్యత్తులో ఎక్కడ కూడా వాటిని నిర్మించకుండా మున్సిపల్ అధికారులు, పాలకులు,అడ్డుకట్ట వేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు



పత్రిక ముఖంగా గురజాల శ్రీధర్ ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.

# ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో ప్రైవేట్ డ్రైవర్స్ అంబులెన్స్ అడ్డా వద్ద సిఐటియు జెండాను మంగళవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలకు డ్రైవర్లు పనిచేస్తున్నారని తెలిపారు, అంబులెన్స్ డ్రైవర్లు అంటే పాణాలు కాపాడే ప్రజల యొక్క ప్రాణాలను క్షణాల్లో తీసుకెళ్లి అనుభవం కలిగిన డ్రైవర్లు కాబట్టి ఏ ఆసుపత్రికైనా కొద్ది సమయం లో తీసుకెళ్లి ప్రాణాలు కాపాడుతారని వారికి ఉన్నటువంటి అనుభవం ప్రకారం జీతాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గవర్నమెంట్ అంబులెన్సులు అందుబాటులో లేనప్పుడు ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు పెద్ద యుద్ధ ప్రాతిపదికన వెళ్లి వారి యొక్క ప్రాణాలను కాపాడి వారిగా వాళ్లు నిలుస్తారని ఆయన తెలిపారు.



అలాంటి వారికి జీతాలు ఇవ్వకుండా ఎవరికో జీతాలు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాయిలు, సహాయ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

# వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే రివ్యూ నిర్వహణ

**- ప్రజలు వేసవి కాలంలో అప్రమత్తంగా ఉండాలి.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ఈ రోజు వేముల కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాలతో ఆశాడే రివ్యూ నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరియు గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ దవాఖానలో డెలివరిలు జరుగవలెనని ఆదేశించారు మరియు ఎండా కాలంలో ప్రజలకు వడదెబ్బకు గురికాకుండా ఉండటానికి వారికి తగిన సూచనలు %ూ=ూ% పాకెట్స్ వారికి అందుబాటులో ఉంచాలని సూచించారు త్వరలో నిర్వహించే వయోజన టీబీ నివారణ టీకా ప్రాముఖ్యతను వివరించారు సంసిద్ధులుగా ఉండాలని సూచించారు.



ఈ కార్ర్యమంలో వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవి గారు అనురాధ,రమేష్, ప్రవీణ్, సూపర్వైజర్ రేణుక, లు, హెల్త్ అసిస్టెంట్ లు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, డీసీసీబీ చైర్మన్

కుకునూరుపల్లి, మే 06,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలో పలువురు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు. కుకునూరుపల్లి మండల కేంద్రం రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు చెక్కులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సా రెడ్డి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో సుజాత, ఆర్ఐ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఇండ్ల కనకయ్య ముదిరాజ్, రెడ్డమైన రవీందర్, తూం మహేందర్, కోల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శివలింగు సత్యం, రెడ్డమైన రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు



కొంతం కర్ణాకర్, కోగూరి కిష్టారెడ్డి, గొడుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి మండల పదవ తరగతి టాపర్ ను సన్మానించిన సుదర్శన్ రెడ్డి...

కోటగిరి తెలంగాణ పత్రిక మే 6.కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల పదవ తరగతి టాపర్ గా నిలిచి 559 మార్కులు సాధించిన విక్రమ్ ను సోమవారం మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సన్మానించారు బోధనలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోటగిరి ఉమ్మడి మండలాల పదవ తరగతి ఫస్ట్ ర్యాంకర్ విక్రమ్ ను సుదర్శన్ రెడ్డి మేమెంటో శాలువాతో సత్కరించారు. ట్రస్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మండల టాపర్లను సన్మానించి అభినందించారు కోటగిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మేస్త్రి కుటుంబానికి చెందిన విక్రమ్ మండల స్థాయిలో ప్రథమ ర్యాంకర్ గా నిలవడం అభినందనీయమని సుదర్శన్ రెడ్డి ప్రశంసించారు విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాల మేరకు ఉన్నత చదువులు చదివి తమ అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు విక్రమ్ తండ్రి మేస్త్రి రాంసింగ్ ను సుదర్శన్ రెడ్డి ప్రశంసించారు మరింత ఉన్నత చదువులు చదివించాలని సూచించారు మండల స్థాయిలో ప్రతిభను కనబరిచిన శ్రీ వేద విద్యార్థులు అయేషార 539 జోయా ఫాతిమా



524 అర్జున్ 518 నో పూలమాలలు శాలువాతో సుదర్శన్ రెడ్డి సన్మానించారు అనంతరం పాఠశాల మేనేజ్మెంట్ తెల్ల రవికుమార్ ను ఆయన అభినందించారు పాఠశాల తరపున ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో రోడ్డు చేపట్టాలని పిర్యాదు..

కోటగిరి తెలంగాణ పత్రిక మే6.కోటగిరి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కనుండి ప్రభుత్వ ఉన్నత సెకండరీ పాఠశాల నుండి ఖబ్రస్థాన్ పక్కనుండి ఎక్లాస్పూర్ వెళ్లే రోడ్డును 33 ఫీట్ల సీసీ రోడ్ నిర్మాణం చేపట్టాలని సోమవారం నాడు స్థానిక నాయకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానిక తహసీల్దార్ కు , పంచాయతీ రాజ్ ఏఈకి, కోటగిరి జీపీ ఈవో వినతి పత్రం అందజేశారు. అధికారులు పట్టించుకోవటంలేదని గవర్నమెంట్ స్కూల్ నుండి హాస్పిటల్ వరకు ఉన్న ఈ రోడ్డు గతంలో పోతంగల్ కు వెళ్లే ప్రధాన దారిగా ఉండేదన్నారు . కొందరు ఖబ్రస్తాన్ స్థలాన్ని కబ్జా చేయటానికి ప్రయత్నిస్తున్నారన్నారు . 33 ఫీట్ల రోడ్డు కబ్జాకు గురై ప్రస్తుతం పదిఫీట్లు మాత్రమే ఉందని ఆరోడ్డుకు వెంటనే సరిహద్దులను నిర్ణయించి 33ఫీట్ల సీసీ రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు .కొత్తపల్లి, ఎక్లాస్ పూర్,బీసీ కాలనీ,మిర్జాపూర్ కాలనీ,పోచారం కాలనీ ప్రజలు ఆరోడ్డు గుండానే నిత్యం ప్రయాణిస్తుంటారని ,ఆయా గ్రామాల పాఠశాల విద్యార్థులు గవర్నమెంట్ స్కూల్ కు వచ్చేందుకు ,పాలిటెక్నిక్ కాలేజ్కు వెళ్లే స్టూడెంట్లు నిత్యం ఈ రోడ్డు ద్వారానే



ప్రయాణిస్తుంటారని పేర్కొన్నారు. 33 ఫీట్ల రోడ్డు కబ్జాకు గురై పక్కనే ఖబ్రస్తాన్ ఉండటంతో ప్రస్తుతం అడవిని తలపిస్తుందన్నారు. వెంటనే స్పందించి ఎన్ఆర్ఈజీఎస్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏముల నవీన్ పత్తి సతీష్ మామిడి శ్రీనివాస్ వడ్ల శ్యాం మహేష్ రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సంసిద్ధం...

సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధమని ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్న తెలిపారు. సంగారెడ్డిలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరారు. పి ఆర్ సి ప్రకటించడంతోపాటు బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులపై కొన్ని భారం తగ్గించాలని పేర్కొన్నారు. 16000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి రిటైర్మెంట్ అయిన వారి స్థానాల్లో 16 వేల పోస్టులను భర్తీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి విషయంలోనూ 2021 23 మధ్యల ఫిట్మెంట్ ఇవ్వడం లేదని పెంచిన జీతాలు కూడా ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు ఆర్టీసీలో ఉద్యోగులకు ఏం రక్షణ ప్రజా పరిపాలన అని ఆర్టీసీని ముందంజలో ఉంచుతామని చెప్పి అందరికీ ఉద్యోగాలు ఇస్తాము, అందరికీ బెన్ఫిట్స్ బోనస్ కలిపి జీతాలను పెంచే విధంగా చేస్తామని వాగ్దానాలు చేసిన రేవంత్ రెడ్డి సర్కార్. మరి దీనవ్యవస్థకు తీసుకు వచ్చిందని ఆయన డిమాండ్ చేశారు. చెప్పిన మాటలు విని ఓటు వేసినందుకు మాకు తగిన గుణపాఠం నేర్పించాలని ఆయన తెలిపారు. డ్యూటీలో పోటీలు చేయమంటే ఎవరు చేస్తారు? ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో



ఉద్యోగస్తులను భర్తీ చేసుకోవాలని ఆయన కోరారు. నిరుద్యోగ యువకులు చాలామంది ఉన్నారు వారికి ఉద్యోగాలు ఇస్తే వారు కూడా సంతోషంగా ఉంటారని తెలిపారు.ప్రైవేట్ పరం చేయడం ఏంటని బస్సులను ఎలక్ట్రిక్ బస్సులు తెచ్చి ప్రైవేటు వారికి అభయెప్తామంటే ఊరుకునేది లేదు సమ్మెకు దిగవలసిందే అని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు హనుమంతు, సురేష్, యాదయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబవుతున్న వెంకటరావుపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి...



మల్లాపూర్ మే 06 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వెంకటరావుపేట గ్రామంలోతేదీ 07-05-2025



బుధవారం రోజున అర్చన అభిషేకం స్థాపితా దేవతార్చన, స్వామి వారికి శోభాయాత్ర నిత్య హెూమం తీర్థ ప్రసాద వినియోగం అదేవిధంగా గురువారం 08-05-2025 రోజున జాతర మరియు స్వామివారి కల్యాణము మరియు ఉదయం 10 గంటలకు అన్నదాన ప్రసాదన్న వితరణ ఉంటాయని గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరే పెద్దిరెడ్డి కోశాధికారి మ్యాడరపు మహేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. వీరి వెంట గ్రామ ఆలయ కమిటీ సభ్యులు,మహిళా మండలి సభ్యులు, మరియు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మల్లాపూర్ లో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

మల్లాపూర్ మే 6 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని సాతారం గుండం పెల్లి గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిశ్చయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నరసయ్య కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నుతి పెల్లి రాజం సిరిపురం రవీందర్ నల్ల రాజన్న పెరుబండ్ల రాజేందర్ గౌడ్ అంతర్పుల గంగాధర్ దప్పుల నరసయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి ఎర్ర భూమయ్య



మాట్లా సోమయ్య జెడి ముత్యం గున్నాల శీను బడే రాజశేఖర్ గాజుల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కులగణన నిర్ణయం సాహసోపేతం...



**- బీజేపీ సీనియర్ నాయకులు**

కుకునూరుపల్లి, మే 06,(తెలంగాణ పత్రిక):దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహసోపేతమని కుకునూర్ పల్లి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గౌరారం కృష్ణ, బోనాల రాజు, పాపగౌని సదానంద్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనగణన తో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచడంతో పాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు.జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని విమర్శించారు. అధికారం లేనప్పుడు బీసీల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయన్నారు. దీన్ని రాజకీయ అస్త్రంగా వాడుకుని ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజాప్రయోజనాలను కాపాడే విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందన్నారు. అన్ని అగ్ర వర్ణ పేదలకు కూడా రిజర్వేషన్ లో ఇబ్బంది లేకుండా 10 శాతం రిజర్వేషన్ కల్పించి నిజమైన పేదలకు ప్రభుత్వం యొక్క ఫలాలు అందేలా కేంద్రం ప్రభుత్వం అన్ని రకాలుగా పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులను ఘనంగా సన్మానం చేసిన రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్



వేములవాడ రూరల్, మే,6, తెలంగాణ పత్రిక. ఈరోజు వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో మొన్న వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన గ్రీరిష్మ 544, రాజు వర్ధన్ 507, శ్రీనిధి 503, శరణ్య 503, రామ్ చరణ్ 501, విద్యార్థులను ఈరోజు రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళ భరణం శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ నూకలమర్రి ప్రభుత్వ పాఠశాలలు చదివిన విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల దీటుగా గ్రామంలో ఐదుగురు విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి మండల స్థాయిలో మంచి పేరు తెచ్చిన విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ రోమాల ప్రవీణ్ కుమార్, వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,సదానందం, సుధీర్,ప్రశాంత్ , ఉపాధ్యాయులు,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడిగా బత్తుల శంకర్ బాబు.



హుస్నాబాద్ ప్రతినిధి, మే 6 (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ సంస్థగత ఎన్నికలో భాగంగా బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడిగా బత్తుల శంకర్ బాబు ఎన్నికైనట్టు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేసినందుకు హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించినందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి, బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ కి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి కి, దూది శ్రీకాంత్ రెడ్డి కి, రాంగోపాల్ రెడ్డికి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్, రాష్ట్ర నాయకురాలు లక్కి రెడ్డి తిరుమలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి, అందరి సహకారంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేసే దిశగా పని చేస్తానని శంకర్ బాబు తెలియజేశారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదు అందరి వాడు...

- భారత రాజ్యాంగం ను కాపాడాల్సిన బాధ్యత మనందరిది..
- తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ సర్కార్..
- స్వతంత్రాన్ని తెచ్చిన పార్టీ ఈ తెలంగాణ రాష్టన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ నే.
- మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య...



మంగపేట ,మే06(తెలంగాణ పత్రిక)రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ధనసరి అనసూయ సీతక్క , పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు, ఈరోజు మంగపేట మండలం మల్లూరు కొత్త మల్లూరు రమణక్కపేట గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్, మాటూరు నరసింహారావు, ఇందారపు లక్ష్మణరావు జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల ఇంచార్జ్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడం కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి, భారత మాత నుదుటిన తిలకం దిద్దిన పోరాట వీరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అని, కాంగ్రెస్ పార్టీ కేవలం దేశానికి స్వాతంత్ర్యం కోసమే కాంగ్రెస్ పార్టీ సమూహం ఏర్పడిందని అన్నారు. అలాగే బాపు గాంధీజీ భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం అహింస అనే ఆయుధాన్ని ఎంచుకొని పోరాటం చేసి స్వాతంత్ర్యం వచ్చేదాకా పోరాటం చేశాడని, అలాగే స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలిపి, అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ కి రాజ్యాంగా బాధ్యతలు ఇచ్చి అతి పెద్ద రాజ్యంగాన్ని నిర్మించే స్వేచ్చను కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. 1950 జనవరి 26 నుండి భారత దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని అన్నారు. భారత దేశాన్ని సర్వ సత్తాక, సార్వభౌమధికార, గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకున్నాం అని, అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ భారతదేశం రాజ్యాంగం యొక్క హక్కు అని అన్నారు. అలాగే తల్లి సోనియమ్మ తెలంగాణ ప్రజల ఆకాంక్ష వలన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది అని, అప్పటినుండి దొరల పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులకోబిలోకి వెళ్ళిందని, రాష్ట్రంలో ఉద్యాగ అవకాశాలు లేక, ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 58000 ఉద్యగాలు ఇచ్చి యువతకు భవిష్యత్తు కల్పించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెట్టే ప్రతి పథకం పేదల అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 2 లక్షల పంట రుణమాఫీ, భూమి ఉన్న వారికి రైతు భరోసా ద్వారా 12000 రూపాయలు పెట్టుబడి సాయం, అలాగే భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా, పేదలకు రేషన్ కార్డులు పంపిణీ, రాజీవ్ యువ వికాసం ద్వారా 5 లక్షల యువతకు బ్యాంకులతో కలిసి సబ్సిడీ రుణాలు, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం అని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ అత్యున్నత పథకాలతో పేదల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తుంది అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేదలకు కడుపునిండా భోజనం పెట్టడమే లక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినం అని అన్నారు. అలాగే ఇటీవల వచ్చిన అకాల వడగండ్ల వర్షం వలన నష్టపోయిన రైతులకు కూడా నష్ట పరిహారం అందిస్తాం అని, రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులందరికీ అండగా సీతక్క ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డితో పాటు, ఏటూరునాగారం మండల ఇంచార్జ్ పూజారి సురేందర్ బాబు, మంగపేట మండలం లోని జిల్లా నాయకులు, మండల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# వేములవాడలో భూసేకరణ పనులు వేగంగా చేయాలి

**- 50 ఏండ్లుగా రోడ్డు విస్తరణకు నోచుకోలేదు**
**- పనులు కచ్చితంగా పూర్తి చేస్తాం**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- వేములవాడ ఆలయ మార్గంలో పరిశీలన**



సిరిసిల్ల, మే 06,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ కోసం భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు విస్తరణ, భూ సేకరణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, వేములవాడ పట్టణంలో 80 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేయడంతో పాటు, 350 కుటుంబాలకు నష్టపరిహారం కింద గజానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో 50 ఏండ్లుగా రోడ్ల విస్తరణ పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయని గుర్తు చేశారు. ఈసారి కచ్చితంగా 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. నష్టపరిహారం కింద 47 కోట్ల 80 లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని వెల్లడించారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్ట పరిహారం అందజేస్తుందని తెలిపారు.వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన సర్వే చేసి త్వరగా అందించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు, మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు తమకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తలతో -అన్నదాతలకు అవగాహన కార్యక్రమం

**- నీటిని ఆదా చేస్తూ పంటలు సాగు చేయడంపై అవగాహన సదస్సు**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 06)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలో ఈ రోజు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఈ నెల ఐదో తేదీ నుండి జూన్ నెల 13వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మే నెల 6వ తేదీన రైతు వేధిక విలసాగర్ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బాబు జగజ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెళ్ల నుండి డా. అరుణ్ బాబు. డా. మాధవి, వేములవాడ డివిజన్ సహయ వ్యవసాయ సంచాలకులు జె.రామారావు, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, మండల వ్యవసాయ అధికారి కె. ప్రణీత, ఉద్యానవన అధికారి లోకేష్ , వ్యవసాయ విస్తీర్ణ అధికారి డా. రజిత, మరియు రైతులందరూ పాల్గొన్నారు.అరుణ్ బాబు, మాట్లాడుతూ సాగునీటిని ఆదా చేయడంపై వరి లో తడి పొడి విధానంతో పంటను నాటి యాజమాన్యం చేసినట్లయితే 15-30%నీటిని ఆదా చేయొచ్చని, మొక్కజొన్న లో జంట సాళ్ళు పద్ధతిలో డ్రిప్ ద్వారా సాగు చేయాలని, బిందు (డ్రిప్) మరియు తుంపర్ల( స్ప్రింకలర్ ) సేద్యం ద్వారా మొక్కలకు నీటిని అందిస్తే నీటి వినియోగ సామర్థ్యం 85- 90% పెంచవచ్చని, చేనులో వాలు ఉన్న వైపు నీటి కుంటల నిర్మాణం ద్వారా, మల్చింగ్ మొదలగు పద్ధతులు ద్వారా నీటిని ఆదా చేయవచ్చని తెలిపారు.పంట మార్పిడి చేసి విభిన్న మార్కెట్ అవకాశాలు పొందడం, ఆహార భద్రత పెంపొందించడం, తెగుళ్ల తీవ్రత తగ్గించడం, వానాకాలం, యాసంగి కాలాల్లో వేర్వేరు పంటలు సాగు చేయడం, మిశ్రమ పంటలు పండించడం మొదలగునవి పాటలించాలని రైతులకు సూచించారు డా.మాధవి, మాట్లాడుతూ రసాయన ఎరువులను, పురుగు మందులను సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే వాడాలని, జీవ నియంత్రణ పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు అనుసరించాలని, మట్టి నమూనా పరీక్ష చేయించుకోవాలని సూచించారు. వ్యవసాయ నిమిత్తం కొనుగోలు చేసిన విత్తనాలు, రసాయన ఎరువులు, మందులకి సంబంధించిన రశీదులు భద్రపరచుకోవాలి అని సూచించారు.ఎచ్ ఓ లోకేష్, మాట్లాడుతూ పంట మార్పిడి లో భాగంగా ఆయిల్ పామ్ పంట సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని రైతులు సద్వినియోగ పరచుకోవాలని సూచించారు. ఏడిఏ రామారావు, మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని. అవసరం మేర రసాయనాలను వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, చెట్లని పెంచి పర్యావరణాన్ని కాపాడాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో మామిడి రైతుకు తీవ్ర నష్టం..!

**- రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.**

**- కవ్వ వేణుగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ కిసాన్ సంఘ్ డివిజన్ అధ్యక్షులు.**







హుస్నాబాద్ ప్రతినిధి, మే 6 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట, కోహెడ, హుస్నాబాద్ తదితర మండలాలలో సోమవారం అర్ధరాత్రి గాలి దుమారంతో కూడిన అకాల వర్షం బీభత్సం సృష్టించి మామిడి రైతులకు తీవ్ర నష్టం మిగిల్చిందని కిసాన్ సంఘ్ హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. హుస్నాబాద్ మండలంలోని మడద ,బంజరు పల్లె, నాగారం, మిర్జాపూర్ తదితర గ్రామాలలో మామిడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు మొరపెట్టుకున్నారు నష్టపోయిన మామిడి రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు వ్యవసాయ మరియు హార్టికల్చర్ అధికారులు నష్టపోయిన రైతుల మామిడి తోటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని ఆయన కోరారు ఒక్క ఎకరాకు 50 వేల నష్టపరిహారం మరియు అకాల వర్షాలలో తడిచిన వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ రైతులపై చొరవ చూపి నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కేనా..?



**- బీఆర్ఎస్ కన్వీనర్ కో కన్వీనర్ విమర్శలు**

చర్ల మే 06(తెలంగాణ పత్రిక)కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు కేనా ఇందిరమ్మ ఇళ్లు అని చర్ల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లలో ఇందిరమ్మ పథకం ఒకటి, బీద ప్రజల కోసం అసలు ఇళ్లు లేని వారికని చెప్పి, అసలైన బీదలకు న్యాయం జరగటం లేదని, ప్రతీ పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా ఏసుకొని వారు ఎవరి పేరు వ్రాస్తే వారి పేర్లును ఎమ్మెల్యే అనుమతించడం విచిత్రంగా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మన నియోజకవర్గంలో దళిత బంధు పథకంలో విషయంలో అధికారం బీఆర్ఎస్ పార్టీ ఉన్న భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెసు కావటం చేత బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎటువంటి పథకాలు అందకుండా నష్ట పోయారని అన్నారు. ఈ సారి ఎలాగైనా ఎమ్మెల్యే గెలిపించుకోవాలని రాత్రి, పగలు కష్ట పడి గెలిపిస్తే ఈ రోజు వారికి మొండి చెయ్యి చూపించి ఎలక్షన్ లో డాక్టర్ వెంకట్రావుని ఓడించాలని నిరంతరం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు కేటాయింపులు జరిగాయని, మీ గెలుపుకు కృషి చేసి అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలను, సామాన్య ప్రజలను కాదని మీ ఓటమికి తీవ్రంగా కృషిచేసిన నాయకులకు వారు చెప్పిన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులు చేశారని, మిమ్మల్ని గెలిపించి మీ ద్వారా పార్టీ లకు అతీతంగా అర్హులకు న్యాయంగా ప్రభుత్వ పథకాలు అందుతాయి అని ఆశించి మిమ్మలిని ఈ రోజు ఎమ్మెల్యే గా గెలిపిన్చిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, మండల ప్రజలకు తీవ్రంగా అన్యాయం చేశారన్నారు. ప్రజలకు ఇచ్చే ప్రభుత్వ పథకాలు అధికారుల ద్వారా ఎవరికి ఇళ్లు లేని వారు, ఎవరు బీదలు అని విచారణ జరిపించాలని కాని కాంగ్రెసు పార్టీ విధానం వలన అసలైన లబ్ధిదారులకు నష్టం జరుగుతుందన్నారు.

## కొత్తగూడెం లో ఏసీబీ దాడులు



**- ఏసీబీ అదుపులో సింగరేణి మెయిన్ వర్క్ షాఫ్ లో పనిచేస్తున్న డ్రైవర్ అన్నె బోయిన రాజేశ్వరరావు.**

కొత్తగూడెం టౌన్ మే06( తెలంగాణ పత్రిక)ఉద్యోగాలు ఇప్పిస్తానని, మెడికల్ అన్ ఫిట్ చేయిస్తానని, బదిలీలు చేయిస్తానని 30 లక్షలకు పైగా వసూళ్లు. రాజేశ్వరరావు తోపాటు మరో బృందంగా ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నట్టు తెలిపిన ఏసిబి డిఎస్పి రమేష్.కొత్తగూడెంలో రాజేశ్వరరావును అదుపులోకి తీసుకునీ ఏసిబి కోర్టులో హాజరు పరచనున్న డిఎస్పి వై.రమేష్.ం

## అమరచింతలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయండి




**- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్**

వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక మే 6 అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో జూనియర్ కాలేజీ లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ ఆరోపించారు. సోమవారం ఆయన అమరచింత లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమరచింత మండలం, మునిసిపాలిటీ ఏర్పడి అనేక సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు ఈ ప్రాంతంలో జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయడంలో గత ప్రస్తుత విఫలమయ్యారని ఆరోపించారు. ఇటీవల మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జూనియర్ కాలేజీ ఏర్పాటు చేస్తామని ఇదే సంవత్సరంలో అకాడమిక్ ఇయర్ ప్రారంభమవుతుందని మాట ఇచ్చి ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని ఆరోపించారు. అమరచింత మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటికే 10వ తరగతి పూర్తయి విద్యార్థులు కాలేజీ కోసం ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఈ సంవత్సరం అమరచింతలో అక్కడ మీకు ఇయర్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాల్ చేతన్ న్ మైబు ప్రశాంత్ పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- రుద్రంగిలో భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలన**

**- పలు కొనుగోలు కేంద్రాల తనిఖీ**

రుద్రంగి, మే 06,(తెలంగాణ పత్రిక)భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు ఇచ్చారు.భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా రుద్రంగి, మానాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే అన్ని మండలాల్లో నూతన చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రుద్రంగి మండలాన్ని పైలెట్ ప్రాతిపదికన ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు,విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులో అర్జీలు సమర్పించే అవకాశం లభించని వారు తరువాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు సహకరించాలని కలెక్టర్ కోరారు. భూ సమస్యలను పరిష్కరించుకుని, భూ వివాదాలు లేని గ్రామాలుగా పల్లెలను తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పైలెట్ మండలంలోని ఆయా రెవెన్యూ గ్రామాలలో ఈ నెల 15 వ తేదీ వరకు సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. సదస్సులో రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు వేగంగా చేయాలి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయాలని





కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని బాలానగర్ లోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణను పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అక్కడి నుంచి మానాలలోని కొనుగోలు కేంద్రాన్ని డీఆర్డీఓ శేషాద్రి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని, కొనుగోళ్లలో వేగం పెంచాలని ఆదేశించారు.

# మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సదాశివపేట, మే 6, (తెలంగాణ పత్రిక ) కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంసీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులకు అనుకూలంగా ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా తయారు చేయడాని నిరసిస్తూ ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి మల్లేష్ పిలుపునిచ్చారు.ఈరోజు స్థానిక సదాశివపేట ఆఫీస్ లో సమ్మె సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా బి మల్లేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చాక కార్మికుల అనుకూలంగా ఉన్న చట్టాలను మొత్తం మార్చేస్తుంది కార్మికులను కట్టు బానిసల్లాగా తయారు చేస్తుంది స్వాతంత్రం రాకముందు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మొత్తం పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తుంది కార్మికుల యొక్క పని గంటల సమయాన్ని పెంచడానికి ప్రయత్నం చేస్తుంది ఎనిమిది గంటల పని విధానం స్థానంలో మళ్లీ 12 గంటల పని విధానం తీసుకురావాలని ప్రయత్నం చేస్తుంది పరిశ్రమల్లో పని చేస్తే కార్మికులను పర్మినెంట్ చేయకుండా



కాంట్రాక్టు క్యాజువల్ మ్యాప్స్ ఎఫ్ టి సి పేరుతో పని చేయించుకొని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. వీరికి పర్మనెంట్ ఉండదు చట్టపరమైన సౌకర్యాలు కూడా అమలు చేసే అవకాశం లేకుండా పోతుంది పెట్టుబడిదారుల కార్పోరేట్ సంస్థల లాభాలు పెంచడానికి కార్మికుల కు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చివేస్తుంది దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిపి ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయం చేయడం జరిగింది అన్నారు ఈ సదాశివపేట ప్రాంతంలో ఉన్న కార్మికులందరూ సమ్మెలో పాల్గొనే జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ సిఐటియు నాయకులు ఎన్ మల్లేశం శ్రీనివాస్ సత్యనారాయణ, మోహన్ చారి, రవి పాండురంగం శ్రీనివాస్ గౌడ్ ప్రసాద్ రవికుమార్, జావిద్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తాం**

**- కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సత్వరమే అందుబాటులోకి తీసుకొని రావాలి**

**- పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి ప్రతినిధి మే 06 ( తెలంగాణ పత్రిక ) వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులు వేగవంతంగాపూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని వేం పాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు, పుట్ట పాక గ్రామం, మంథని వ్యవసాయమార్కెట్ యార్డ్, ఏక్లాస్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మంథని పట్టణం పాత పాల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,వరంగల్ – మంచిర్యాల జాతీయ రహదారి కి సంబంధించి జరుగుతున్న సీ.ఎన్.జి పనులను వేగవంతం చేయాలని, 3 రోజుల వ్యవధి లోగా ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యాసంగి పంట సీజన్ లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామన్నారు.మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ అందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ 3 రోజులలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. అనంతరం రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులను కలెక్టర్ పరిశీలించి



వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి,రామగిరి తహసిల్దార్ సుమన్, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మౌనిక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ కు నూతన కార్యవర్గం ఎన్నిక...





వేములవాడ, మే, 6 తెలంగాణ పత్రిక. వేములవాడ మంగళవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లోని ఓపెన్ స్లాబ్ హాల్లో యూనియన్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆలయ ఉద్యోగుల యూనియన్ కు గాను నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడమైనది. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా కూరగాయల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చంద్రగిరి శరత్, వి.వి రామ్ కిషన్ రావు, వాసాలమర్రి గోపి, పెంట శ్రీనివాస్.ప్రధాన కార్యదర్శిగా వంశీ మోహన్, కోశాధికారిగా గట్టు గౌతం, సహాయ కార్యదర్శులుగా పూజిత, సుశీల్, టి సంతోష్.ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడుసు మహేష్.ప్రచార కార్యదర్శిగా సగ్గు దిలీప్, గౌరవ సలహాదారులుగా బ్రహ్మన్నగారి శ్రీనివాస్, వెల్ది సంతోష్ మరియు కే వెంకటయ్యలు.కార్యవర్గ సభ్యులుగా ఎం వెంకటలక్ష్మి, గోపన్నగారి శివప్రసాద్, గూడూరి సందీప్, ఎస్ కుమార్, నరాల రాజు, నారవేణి రాజు, ఆరెల్లి రాకేష్, డి మమత, జె కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.నూతన కార్యవర్గానికి ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలిపారు మరియు ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను సొంత సమస్యగా భావించి నెరవేర్చే దిశగా ఈ యూనియన్ పని చేస్తుందని, యూనియన్ కు ఉద్యోగులందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు.

## బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ, మే,6, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తులతో రద్దీ మొదలైంది.ఆనవాయతి ప్రకారం సోమవారం తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి నెత్తిన బోనాలతో డబ్బు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు ముందుగా పోచమ్మ అమ్మవారి కి బోనాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. అమ్మవారు అందర్నీ చల్లంగా చూడు తల్లి అని వేడుకున్నారు.

# అశోక చక్ర అవార్డు ఆసక్తి, అర్హత గల పోలీసులు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల, మే06(తెలంగాణ పత్రిక)స్వాతంత్ర దినోత్సవం 2025 నాడు సాహసోపేతంగా ప్రజలను కాపాడిన పోలీసులకు కేంద్ర హెూం శాఖ అందించే అశోక చక్ర అవార్డు కోసం ఆసక్తి అర్హత గల పోలీసులు దరఖాస్తుల సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణలో సాహసోపేతంగా వ్యవహరించిన పోలీసు అధికారులకు కేంద్ర హెూంశాఖ అవార్డులు అందిస్తుందని అన్నారు. ప్రజల ప్రాణాల రక్షణలో తన ప్రాణాలు పణంగాపెట్టి అమరులు అయిన వారికి అశోక చక్ర, ప్రస్ఫుటమైన శౌర్యం ప్రదర్శించిన వారికి కీర్తి చక్ర, శౌర్యం ప్రదర్శించిన సిబ్బందికి శౌర్య చక్ర అవార్డులు ప్రధానించడం జరుగుతుందని తెలిపారు .ఆసక్తి గల అభ్యర్థులు సిరిసిల్ల ఎస్పీ కు తమ దరఖాస్తులు నిర్ణీత నమూనాలో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తులు ధైర్య సాహసాల వివరాలు పూర్తిగా తెలియజేయాలని, జూలై 2024 నుంచి జనవరి 2025 మధ్యలో జరిగిన సంఘటన అయి ఉండాలని, ఫోటోగ్రాఫర్ వివరాలు సమర్పించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్సవం





సంగారెడ్డి (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మారేపల్లి లోని లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో భాగంగా స్వామివారి కల్యాణోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీ వైకుంటపురం దేవాలయ ప్రధాన అర్చకులు వరదచార్యులు పరిరక్షణలో లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్సవ కార్యక్రమం జరిగినది. భక్తులు జై లక్ష్మి నారాయణ అంటూ పెద్ద ఎత్తున నామస్వరన చేశారు అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల ఊర్లవారు కూడా చాలామంది ప్రజలు రావడంతో ఇబ్బందిగా మారిందని వారు తెలిపారు. లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్సవానికి వైకుంటపురం దేవాలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు రావడంతో ప్రజలు అత్యధిక సంఖ్యలో రావడం జరిగిందని తెలిపారు. జై లక్ష్మీనారాయణ స్వామి అంటూ జయ లక్ష్మీనారాయణ స్వామి అంటూ పెద్ద ఎత్తున నామస్కరణ చేశారు

# రాహుల్ గాంధీ సంకల్ప ఫలితమే... బిజెపి కుల గణన నిర్ణయం

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కాసుల వెంకన్న గౌడ్.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 6 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఫలితమే, అతని సంకల్పమే దేశంలో జన గణన తో పాటు కుల గణన చేయాలని,భారత్ జూడో యాత్రలో సందర్భంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు గ్రామాల్లో వివిధ కులాల గురించి కూలంకషంగా పరిశీలన జరిపారని అన్నారు, ఈ అంశాన్ని కూలంకషంగా అవగాహన చేసుకుని భారతదేశంలో కుల గణన అత్యంత ఆవశ్యకమని గుర్తించి తన సంకల్పాన్ని ప్రకటించారన్నారు. జన గణనతోపాటు కుల గణన జరుగుతే ఎవరి వాటా ఎంత ఉందో స్పష్టమవుతుందని పేర్కొన్నారని వెల్లడించారు. రాహుల్ గాంధీ సంకల్పం సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన తో తెలంగాణలో కుల గణన చేపట్టి విజయవంతమయ్యారని వివరించారు. అసెంబ్లీలో చారిత్రాత్మక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసి పార్లమెంట్లో సైతం దీనిని ఆమోదించాలని కేంద్రానికి పంపినట్టు తెలిపారు.అలాగే దేశవ్యాప్తంగా అన్ని పార్టీలను, బీసీ సంఘాలను కూడగట్టి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దీనిని గమనించిన బిజెపి ప్రభుత్వం కుల గణన విషయాన్ని పక్కన పెడితే ప్రజలు ఊరుకోరనీ, తమ పరిస్థితి ఘోరంగా ఉంటుందని భావించి తప్పనిసరి పరిస్థితుల్లో ఈరోజు జన గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. తమ అగ్రనేత రాహుల్ గాంధీ సంకల్పానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చేసినందుకు బిజెపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. జన గణనలో కుల గణన చేస్తామని చెప్పామని దాన్ని చేసి చూపించామని అన్నారు. దీనికి ప్రధాన కారకులైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబారీపేట్ గ్రామంలో ముందస్తు బడి బాట



కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 6 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు, యూత్ సంఘాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మెన్లు అందరూ ముందస్తు బడిబాటలో భాగంగా మంగళవారం పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు, అందుబాటులో మంచి విద్య ఉండగా ప్రైవేటు పాఠశాలలకు పంపి అనవసరమైన ఆర్థికభారం కలిగించుకోవద్దని అందరం కూడా ప్రభుత్వ పాఠశాలకే మన పిల్లలను పంపుదాం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోపూ శ్రీనివాస్, విద్యాసాగర్ రావు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సులోచన, కాంగ్రెస్ మండల కార్యదర్శి జవ్వాజి రవి, రౌతు మల్లేశం,మాజీ ఎంపీటీసీ వేముల గంగరాజం,శ్రీరాముల ప్రకాష్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ జవ్వాజి ఆదిరెడ్డి, కరిపే సత్యనారాయణ,యూత్ సభ్యులు దయ్య ప్రశాంత్, గ్రామ పెద్దలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కిషన్ రావు, పి ఎస్ హెచ్ ఎం సృజన, అంబారిపేట కాంప్లెక్స్ పాఠశాలల అంబారిపేట ఎల్ టి హెచ్ ఎం భాను, పోతారం ఎల్ టి హెచ్ ఎం దివ్య ఉపాధ్యాయులు యాదగిరి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు,గ్రామస్థులు అంగన్వాడీ కార్యకర్తలు,మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వారం రోజులలో పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు పూర్తి చేయాలి...

**- పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి మే06 ( తెలంగాణ పత్రిక) పెద్దపల్లి పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారంజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవన కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ల జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులుగా బీసీలకు అవకాశం ఇవ్వాలి...

**- మాజీ ఎంపిటిసి నాగారం వంగాల అశోక్ గౌడ్.**



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 6. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీటీసీ వంగాల అశోక్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, గత 27 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని కి సేవ చేస్తూ ఉన్నానని. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ బోనగిరి నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా పోటీ చేసిన వారికి పూర్తిగా మద్దతు తెలుపుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసినానని గతంలో కీర్తిశేషులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి మంత్రివర్యులు గా ఉన్నప్పటి నుండి పార్టీకి బలోపేతానికి అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించినానని, ప్రతి మీటింగుకు కార్యకర్తలను పోగుచేసి తీసుకో వెళ్లి విజయవంతం చేసిన దాఖలాలు అనేకంగా ఉన్నాయని,ఎదుటి పార్టీ వాళ్లు అనేకసార్లు పార్టీ మారాలని ఒత్తిడి చేసిన కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉన్న వ్యక్తిని అని,ఈ మధ్యనే చాలామంది పార్టీలు మారుతూ వస్తున్నారు, వారి స్వార్థం కోసం అవకాశవాదులు పార్టీ మారి ముందు వరుసలో ఉంటున్నారు,సీనియర్ నాయకులను కార్యకర్తలను వెనక్కి నెట్టివేస్తున్నారు,ఇది మండల ప్రజలు కార్యకర్తలు గమనించాలని ఇలాంటి వారికి అధిష్టానం నాయకత్వం పార్టీ పదవుల అవకాశము ఇవ్వవద్దని,ఇలాంటి వాళ్లు వస్తూ ఉంటారు,పోతూ ఉంటారు, వాళ్ళని దృష్టిలో పెట్టుకొని పార్టీకి నిక్కచ్చిగా పనిచేసే కార్యకర్తను గమనించి అధిష్టానం వారికే పదవులు ఇవ్వాలని వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నాకు అవకాశము అధిష్టానం ఇస్తే ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ బలోపేతం కోసం అందరిని కలుపుకొని పనిచేస్తూ పార్టీఎదుగుదలకు నా వంతు కృషి చేస్తానని ఈ అవకాశం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు అధిష్టానం మండల నాయకత్వం బీసీ బిడ్డగా నాకు మండల అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని పార్టీకినిరంతరం సేవ చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మీడియా ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను మండల నాయకులను కోరుతూ మాట్లాడినారు.

# మే డే స్ఫూర్తితో కార్మిక, కర్షక ఐక్య ఉద్యమాలు నిర్వహించాలి...



మఠంపల్లి, మే 6(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో మేడే వారోత్సవాల్లో భాగంగా సిపిఎం జెండాను జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మిక కర్షక ఐక్య ఉద్యమాలు నిర్వహించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మికుల, కర్షకుల హక్కులని కాలరాస్తూ దేశ సంపదను సంపన్న వర్గాలకు దోచిపెడుతుందని ఆయన అన్నారు. దేశంలో బిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం, ఆకలి, హత్యలు,అత్యాచారాలు పెరగడం జరిగిందన్నారు. నేటికీ పేదలు ఇళ్ల స్థలాలు ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను హరిస్తుదన్నారు.మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ మే 20న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, సిపిఎం సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు పొడిచెట్టి రాము, గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు భూక్య సైదా నాయక్,మాలోతు లచ్చు నాయక్, దాసు, గ్రామ శాఖ కార్యదర్శి నరసింహ రావు,భాష, ఎగోపాల్, కాజా, రామస్వామి, ఈశ్వరమ్మ, అలివేల, చిట్టెమ్మ, లక్ష్మి, సులిగిరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - యంగ్ ఇండియా ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం...

**- బాల్యం ఆట, పాట, మాటతో గడపాలి -**
**- వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి -**
**- ఎంఈఓ సలీం షరీఫ్, కోదాడ మండల విద్యాధికారి -**



కోదాడ : మే 06 (తెలంగాణ పత్రిక )కోదాడ పట్టణంలోని పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సారధ్యంలో తెలంగాణ రైజింగ్ - యంగ్ ఇండియా ఉచిత వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం జరిగింది. కోదాడ మండల విద్యాధికారి ఎంఈఓ సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ బాల్యం ఆట, పాట మాట, మంచి నడవడికతో గడపాలని, తెలంగాణ పాఠశాల విద్యాశాఖ వేసవి సెలవులలో తెలంగాణ రైజింగ్ - యంగ్ ఇండియా శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం. ముఖ్యంగా నృత్యం, చిత్రలేఖనం, వాలీబాల్, శాస్త్రీయ వైఖరులు, వ్యక్తిత్వ వికాస నిర్మాణం అంశాల పట్ల శిక్షణ ఇవ్వడం వలన మానసిక శారీరిక దృఢత్వం ఏర్పడుతుందని విద్యార్థులకు జీవన నైపుణ్యాలతో మంచి అలవాట్లు నడవడిక ఏర్పడతాయన్నారు. విద్యార్థులు ఉల్లాసంగా విజ్ఞానంతో వినోదభరితంగా సెలవులను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. 6వ నుండి ఇంటర్మీడియట్ స్థాయి వరకు విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరానికి హాజరు కావచ్చు అన్నారు. శిక్షణకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వివిధ విభాగాలలో ప్రావీణ్యత కలిగిన వాలంటీర్లతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, వి. మీనాక్షి,ఈ. శ్రీనివాసరెడ్డి, ఏ. పద్మావతి, ఎస్ కె, ఖజామియా, ఎం. జానకి రామ్, బడుగుల సైదులు, సురేష్, శిక్షణ వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లోని గొలుసు రోడ్లకు మహర్దశ

**- ఎమ్మెల్యే విజయరమణా రావు**



పెద్దపల్లి ప్రతినిధి మే 06 ( తెలంగాణ పత్రిక ) ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామం నుండి నర్సయ్యపల్లి (ఎస్. సి. కాలనీ) వరకు బి.టి రోడ్డు నిర్మాణం కోసం (గ్రాంటు : సీఆర్ ఆర్ 2024-25 ద్వారా రూ. 2,40,00,000 /- రూపాయల నిధులతో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నాయకులతో కలిసిశంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు నిర్మించడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇందుకోసమే గొలుసు రోడ్లను గుర్తించి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే శివపల్లి నుండి సుల్తాన్ పూర్ రోడ్డును కూడా అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు చెడిపోకుండా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ట్రాక్టర్ల ద్వారా కేజీ వీల్స్ ను రోడ్లపై నడపవద్దని, ఇందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి కటింగులు లేకుండా పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల కొనుగోళ్ళు సాఫీగా జరుగుతున్నాయని చెప్పారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు కాంట్రాక్టర్లు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుంట్రు ప్రిన్సీకు నివాళులర్పించిన మట్టా దయానంద్



సత్తుపల్లి, మే 06 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి మండలం, రామనగరం గ్రామానికి చెందిన గుంట్రు ప్రిన్సీ మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం ఆమె పార్ధవదేహాన్ని సందర్శించి, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోజు రోజుకు దిగజారుతునా సింగరేణి వ్యవస్థ



సుజాతనగర్ మండలం మే 6 (తెలంగాణ పత్రిక ) ఇక విషయానికొస్తే,-: సింగరేణి వ్యవస్థలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మెడికల్ అన్ఫిట్ చేస్తానని బదిలీలు చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేస్తున్న ఘటన కొత్తగూడెంలో సంచలనంగా మారింది సింగరేణి మెయిన్ వర్క్ షాప్ లో డ్రైవర్ గా పని చేస్తున్న అన్న బోయిన రాజేశ్వరరావు పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. రాజేశ్వరరావు ప్రజల నుంచి రూ 50 లక్షల వరకు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి ఇతనితో పాటు మరో బృందం ఏర్పడి అక్రమాలకు పాల్పడుతున్నట్టు సమాచారం ఏసీబీ డిఎస్పి వై రమేష్ నేతృత్వంలో జరిగిన దర్యాప్తులో ఈ విషయం వెలుగులోకి వచ్చింది ఈ కేసులో మరి కొంతమంది పేర్లు బయటపడే అవకాశం ఉన్నట్లు సమాచారం సంఘటనపై ఏసీబీ మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తుంది.

# రైతులందరికి విశిష్ట గుర్తింపు కార్డులు.!...

**- ఆధార్ తరహాలో 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య**

**- కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలకు ఇదే ప్రామాణికం**

**- రైతుల వివరాల నమోదు ప్రారంభం**

నంగునూరు, మే 06 (తెలంగాణ పత్రిక):రైతులకు 11 అంకెలతో ఆధార్ తరహాలో విశిష్ట గుర్తింపు కార్డులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం రైతుల నమోదు(ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రాజెక్టును చేపట్టింది. తెలంగాణ రాష్ట్రంలో సోమవారం వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో రైతుల నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా వ్యవసాయశాఖ కార్యాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించారు. తర్వాత మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకునేందుకు అనుమతిస్తారు. ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన పట్టాదారు పాసు పుస్తకంలోని భూ యాజమాన్య వివరాలను అంతర్జాలంలో నమోదు చేసి రైతుకు గుర్తింపు కార్డును కేటాయిస్తారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(ప్రధాన మంత్రి పంటల బీమా పథకం), మౌలిక వసతుల కల్పన వంటి పలు పథకాలను అమలు చేస్తోంది. సరైన గణాంకాలు లేకపోవడం, అందుబాటులో ఉన్న వాటికి సరైన ధ్రువీకరణ లేకపోవడం, పూర్తి నమోదు వివరాలు లేక పోవడం వంటి కారణాల వల్ల రైతులకు సకాలంలో పథకాలు అందడం లేదు. పలు అధ్యయనాల్లో ఈ విషయాన్ని కేంద్రం గుర్తించింది. ప్రస్తుతం సాగు భూములు, సాగవుతున్న పంటల వివరాలు మాత్రమే వివిధ రాష్ట్రాల నుంచి కేంద్రానికి అందుతున్నాయి. రైతుల వారీగా, సర్వే నంబర్ల వారీగా పంటల వివరాలు, ఇతరత్రా సమాచారం అందడం లేదు. వ్యవసాయ శాఖ డిజిటలైజేషన్ కు ఇది సమస్యగా మారింది. వీటన్నింటికీ పరిష్కారంగా విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డులు జారీచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 19 రాష్ట్రాలు కేంద్రంతో ఒప్పందం చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తి చేశాయి. తెలంగాణలో వాయిదా పడడంతో ఇన్నాళ్లు నమోదు కార్యక్రమం కార్యక్రమం ప్రారంభం కాలేదు. ఎట్టకేలకు రాష్ట్రంలో "అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ" పేరుతో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం మండల వ్యవసాయ అధి కారులు(ఎంఏవోలు), వ్యవసాయ విస్తరణాధికారు (ఏఈవో)లకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ తీసుకున్న అధికారులు సోమవారం నుంచి రాష్ట్రంలో నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### ఓటీపీ ద్వారా వివరాల ధ్రువీకరణ...

విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు రైతులు భూయాజమాన్య పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్, ఫోన్ నంబర్ తో మండల వ్యవసాయ అధికారి వద్ద గాని, వ్యవసా య విస్తరణాధికారి వద్ద గానీ నమోదు చేసు కోవాలి. వివరాలు నమోదు చేసిన వెంటనే రైతుల ఫోన్ కు వన్ టైం పాస్ వర్డ్(ఓటీపీ) వస్తుంది. ఓటీపీ ధ్రువీకరణ ద్వారా 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఈ సంఖ్యను కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అనుసంధానం చేస్తారు.



పీఎం కిసాన్ పథకంలో తదుపరి విడత నిధుల విడుదలకు విశిష్ట గుర్తింపు కార్డు నంబర్ ని పరిగణనలోకి తీసుకుంటామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది.

### రాష్ట్ర వ్యవసాయ పథకాలకు వర్తించదు...

రైతుల విశిష్ట గుర్తింపు సంఖ్యకు రాష్ట్రంలో అమలయ్యే వ్యవసాయ పథకాలకు ఎలాంటి సంబంధం లేదు. రాష్ట్రంలో అమలయ్యే రైతు భరోసా, రుణమాఫీ వంటి ఇతర వ్యవసాయ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ప్రక్రియ రైతులకు రాష్ట్రంలో చట్టబద్ధ భూ యాజమాన్య హక్కులు కల్పించదని రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూయాజమాన్య వివరాలే రాష్ట్ర పథకాలకు ప్రామాణికంగా ఉంటాయని రాష్ట్ర వ్యవసాయశాఖ స్పష్టం చేసింది.

# విద్యుత్ ఘాతంతో యువకుని మృతి...



హుస్నాబాద్ ప్రతినిధి, మే 6 (తెలంగాణ పత్రిక)విద్యుత్ ఘాతానికి గురై యువకుడు చనిపోయిన సంఘటన స్థానిక హుస్నాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన ఉల్లంగుల శివాజీ బాత్రూం డోర్ కు విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. సోమవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షంతో విద్యుత్ వైర్లు ఇంటి ఆవరణలో ఉన్న బాత్రూం డోర్ పై పడ్డాయి అది గమనించకుండా బాత్రూం డోర్ ను పట్టుకునే సమయంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలిందని మృతుని సోదరి తెలిపింది అప్పటికే తన సోదరుడు శివాజీ మృతి చెందాడని సోదరి తన తల్లి విలపిస్తూ తెలిపారు. యువకుని అకాల మరణంతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.కాగా గత వారం క్రితం ప్రకటించిన పది ఫలితాల్లో శివాజీ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిదని తెలిపారు. సంఘటనపై స్థానిక పోలీసులు మృదేహాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మిత్రుని జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పులిమామిడి రాజు

సదాశివపేట, మే 6,( తెలంగాణ పత్రిక ) సదాశివపేట పట్టణంలోని గురునగర్ కాలనీలో తన ఆప్తమిత్రుడు, చిననాటి స్నేహితుడు నర్సింలు గోల్డ్ స్మిత్ జన్మదిన వేడుకలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు చేతులమీదుగా శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి వేడుకలను ప్రారంభించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ మన జీవితంలో ఎంతోమంది వస్తుంటారు పోతుంటారు కానీ మన చిన్ననాటి స్నేహితులు, ఆప్త మిత్రులు ఎన్నటికీ వీడని బంధంగా నిలుస్తారని, ఇటువంటి స్నేహమే శిరస్థాయిగా ఉంటుందన్నారు. మన జీవితంలో ఏది మంచి, ఏది చెడు అని గ్రహించినప్పుడు మాత్రమే మానవుడు ముందుకు కొనసాగుతాడని ఇట్టి సందర్భంగా వారు గుర్తు చేశారు. తదుపరి తన చిన్ననాటి జ్ఞాపకాలను తన మిత్రబృందంతో కలిసి పంచుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వారి మిత్రులు యాదయ్య,



బగిలి విష్ణు, షకీల్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ఆరూర్ కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన వాకిటి పద్మ అనంతరెడ్డి మాజీ జెడ్పీటిసి

**- కట్ట మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ సీఎన్ రెడ్డికి అందజేత.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 6.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామా దేవత కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి ఆరూర్ గ్రామ వాస్తవ్యుడు యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళంగా 60, 116/- రూపాయలను కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సిఎన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఆరూరు గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ యాదవ్ మోహన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోలే పాక యాదయ్య మాజీ సర్పంచ్ పోలెపాక సమ్మయ్య మాజీ ఎంపీటీసీ పొలెపాక చంద్రయ్య పొలెపాక యాదయ్య బండరి నరసింహారెడ్డి జక్కిడి శ్రీనివాస్ రెడ్డి బోగారం



దాసు ఆవుల స్వామి ఆవుల సత్యనారాయణ ఆవుల బిక్షపతి బండ్ల అచ్చయ్య కనుక చారి తదితర నాయకులు గ్రామ పెద్దలు తదితరుల సమక్షంలో అందజేయడం జరిగినది.

# సంస్థాగతంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి





**- యువతకు ప్రాధాన్యం**


**- పదవుల భర్తీలో సమతుల్యత**

**- మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 6:సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కరీంనగజర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్.ఎం.డీ కాలనీలో క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు వీలుగా పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు అధిష్టానం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా బ్లాక్, మండల పార్టీ అధ్యక్ష పదవులకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పార్టీని పటిష్టపర్చడంలో భాగంగా అవసరమైతే చేర్పులు,మార్పులు తప్పవన్నారు. పదవుల భర్తీలో అన్ని కులాలను పరిగణలోకి తీసుకొని సమతుల్యత పాటిస్తామని, నియాకమాల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ కోసం అందరు కష్టపడి పని చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. పార్టీని బలహీనపర్చే చర్యలకు ఎవరూ పూనుకోవద్దని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు నామిండ్ల శ్రీనివాస్, , గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 06 తెలంగాణ పత్రిక : బోయిన్ పల్లి చెక్ పోస్ట్ ఎంఎంఆర్ గార్డెన్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన శుక్రవారం బోయిన్ పల్లి పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.బోయిన్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ వి.శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం బోయిన్ పల్లి చెక్ పోస్ట్ ఎంఎంఆర్ గార్డెన్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం (55) ముస్లిం వ్యక్తి పడి ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చుట్టుపక్కల విచారించగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. దీంతో మృతుడు జేబులో పరిశీలించగా నిజామాబాద్ నుంచి వచ్చినట్టు బస్ టికెట్ లభ్యమైంది.మృతదేహంని గాంధీ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బోయిన్ పల్లి పోలీసులు తెలిపారు.ఎవరికైనా మృతుడు ఆచూకీ తెలిస్తే బోయిన్ పల్లి



పోలీసులకు 87126 61258 నంబర్ కు సమాచారం అందించాలని తెలియజేశారు..

# ఘనంగా శ్యాం జన్మదిన వేడుకలు...

**- ముఖ్య అతిథిగా పోట్రు లక్ష్మయ్య అండ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పోట్రు ప్రవీణ్**

కల్లూరు మే 6 (తెలంగాణ పత్రిక): మండల పరిది లింగాల గ్రామానికి చెందిన మునిగంటి పుల్లారావు కుమారుడు చిరంజీవి శ్యామ్ జన్మదిన వేడుకలకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్ హాజరై చిరంజీవి శ్యాం కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ బారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మద్దినేని లోకేష్ రావు తాళ్లూరి రామారావు మద్దినేని భాస్కర రావు మునిగంటి బాబు ఏపూరి మురళి బాడిస భాస్కర్ మద్దినేని చలపతి ప్రవీణ్



అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులనే ఇందిరమ్మ లబ్దిదారులుగా గుర్తించాలి



**- గృహనిర్మాణ శాఖ అధికారులుతో కలెక్టర్ సమీక్ష**

మే 6 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులనే గుర్తించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు.జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించగా కలెక్టర్ పాల్గొన్నారు.జిల్లాలోని చొప్పదండి, వేములవాడ, కోరుట్ల నియోజకవర్గంలో గల మండలాల్లోని గ్రామాల వారిగా ఇందిరమ్మ గృహంలో అర్హత కలిగిన దరఖాస్తుదారులను గృహాల మంజూరి గురించి వెరిఫికేషన్ త్వరగా ఎంపిక చేయుటకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, మండల అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు సూచించిన అర్హులైన దరఖాస్తులు దారులను విచారించవలసిందిగా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి అనర్హులకు తావు లేకుండా గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్, హౌసింగ్ డి ఇ ఇ, మండల విచారణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీటీచర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్ భాగం

కల్లూరు, మే 06 (తెలంగాణ పత్రిక) విద్యానగర్ వాస్తవ్యులు, ప్రముఖులు దయల కిషోర్ దత్తు మాతృమూర్తి లక్ష్మీ టీచర్ పార్థివ దేహానికి కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి నివాళు లర్పించి దత్తు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు లక్కినేని కృష్ణ, పెద్ద బోయిన శ్రీనివాసరావు, భాగం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎంపీటీసీ దామల రాజు,ఎస్.కె ఉస్మాన్,తురాబ్ అలీ, రాజబోయిన శ్రీనివాసరావు, బైర్ల కాంతారావు, ఉబ్బన దేవదాసు, పొన్నూరు వెంకటేశ్వరరావు, ఉబ్బన కరుణాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల యూత్ అధ్యక్షులు ఆలకుంట నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, డిపిఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్



కల్లూరు, మే 06 (తెలంగాణ పత్రిక)బిఆర్ఎస్ పార్టీ నాయకులు, డిపిఆర్ ట్రస్ట్ చైర్మన్ దేవరపల్లి పట్టాభిరామ్ ప్రయాణిస్తున్న కారు నల్గొండ జిల్లా చౌటుప్పల్ వద్ద అదుపుతప్పి రోడ్డు డివైడర్ ఢీకొనడంతో, కారులోని బెలూన్స్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదంలో పట్టాభి గారి కారు డ్రైవర్ కు కాళ్లు విరిగిపోగా అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రికి తరలించడం జరిగింది. డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం పట్టాభి రామ్ హాస్పటల్ నుంచి డిశ్చార్జ్ చేయడం జరిగింది. డ్రైవర్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్ల పర్యవేక్షణలో వైద్య సేవలు జరుగుతుందని తెలియజేశారు.

## బస్టాండ్ పునరుద్దరణలో ఎస్సై లింగారెడ్డి సేవలు మరువలేనివి




**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి మే6 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, ఎస్ఐ లింగారెడ్డి తో కలిసి సందర్శించి పాలకుర్తి బస్టాండ్ పునరుద్ధరించడంలో స్థానిక పాలకుర్తి ఎస్ఐ మేకల లింగారెడ్డి యొక్క కృషి వెలకట్టలేనిది అని బస్టాండ్ కు కావలసిన సదుపాయాలు ఫ్యాన్లను,బెంచీలను, ప్రయాణికులకు బస్సుల రాకపోకల వివరాలు తెలపడానికి మైక్ సెట్ ను దాతల సహకారంతో బస్టాండ్కు అందించి, వేసవికాలంలో ప్రయాణికులు త్రాగునీటికి ఇబ్బంది పడతారని స్థానిక బస్టాండ్ లోనే చలివేంద్రం ఏర్పాటు చేయించి, దొంగతనాలు నివారించడానికి సీసీ కెమెరాలుకూడా ఏర్పాటు చేయించి నారు అని పాలకుర్తి బస్టాండ్ పునర్ధరించడంలో తన వంతు సహాయం చేసినాడని ఈ సందర్భంగా ఎస్ఐ లింగారెడ్డిని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అభినందించారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బస్టాండ్ బస్టాండ్ అభివృద్ధి పరచడంలో ఇంకా కొన్ని సీసీ కెమెరాలు అవసరం ఉన్నవి అని అలాగే లైటింగ్ కూడా పెంచాల్సిన అవసరం ఉందని, బస్టాండ్ లో సీసీ రోడ్డు కూడా వేయిస్తానని ఇవన్నీ పనులు కూడా త్వరలో చేపడతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన (14) మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు




కొత్తగూడెం టౌన్ మే 6( తెలంగాణ పత్రిక) 06-05-2025 తేదీన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన (14) మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోవడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81 బిఎన్ %ం% 141 బిఎన్ సిఆర్పిఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అబివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరియు "ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (14) మంది మావోయిస్టు సభ్యులు (ముగ్గురు మహిళా సభ్యులు) ఏసిఎం- 02, పార్టీ మెంబర్స్ -04, మిలిషియా మెంబర్స్ -03, కేఏఎంఎస్ మెంబర్స్ -01, విసిఎం -04 ఎస్పీ ముందు లొంగి పోవడం జరిగింది తెలుగాణ ప్రభుత్వం మరియు తెలంగాణ పోలీసు లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాసా సాకర్యాలకు ఆకర్షితులై వివిద క్యాడర్లలో ఉన్నవారు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుంది. లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందేలా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ కృషి చేస్తున్న విషయాన్ని గ్రహించి ఇక్కడ లొంగిపోవడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అందించే సౌకర్యాలను పొందుతూ తమ కుటుంబ సభ్యులతో కలిసి లొంగిపోయిన వారు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారు. ఈ సంవత్సరం జనవరి-2025 నుండి ఇప్పటివరకు నిషేదిత మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేసి 227 మంది మావోయిస్టు సభ్యులు వివిధ హోదాలలో కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది, అనగా డివి సీఎం -01, ఏసీఎం -11, పీఎం -27, మిస్ మెంబర్స్ -76, ఆర్పిసి కమిటస్ మెంబెర్స్ 26, డిఏకేయం / కెఎంఎస్ -41, సి ఎన్ ఎమ్ మెంబర్స్ -27. జి ఆర్ డి -18.గత కొంతకాలంగా నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసి ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యాలతో ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది అమాయక ఆదివాసీలను పోలీసు ఇన్ఫార్మర్లు పేరుతో చంపడం మరియు హింసించడం జరుగుతున్నది.మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి వారి కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని కొత్తగూడెం పోలీసు తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం. లొంగిపోవాలనుకుని మావోయిస్ట్ సభ్యులు తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించోచ్చని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన మావోయిస్ట్ సమ్యలకు పునరావాసం మరియు జీవనోపాధి కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది లొంగిపోయిన సభ్యుల వివరాలు 1)సోది బుద్ర 2)కలమా ఇడిమా3)పాదం నాందే4)మాధయ్ జోగా5)కుంజం కోన6)లేఖం సూక్తం7)పొడియం హీదామా8)మడివి మంగ9)కడితి నాందే10)కుర్సం సమ్మయ్య11)మడివి కామ12) నుపో లాకెమా 13)పొడియం జోగా14)మడివి సహదేవ్



# తనకు తానుగా చెప్పుల దొంగగా అభివర్ణించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

**- పాలన చేతకాక హామీలు అమలు చేయలేక మూడున్నర సంవత్సరాల ముందే చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**- తెలంగాణ రాష్ట్రాన్ని దివాలా రాష్ట్రంగా చిత్రీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన రాజ ద్రోహం కేసు పెట్టాలి..**
**- ప్రజలకు ఉద్యోగులకు మధ్య విబేధాలు సృష్టించి తన్నుకు చావండని సలహాలు ఇస్తున్న ముఖ్యమంత్రి...**
**- దేశం ముందు తెలంగాణ రాష్ట్ర%శీ% పరువు తీస్తున్న ముఖ్యమంత్రి - రేవంత్ రెడ్డి ప్రజలకు క్షమాపణచెప్పాలి...**
**- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత%ం% నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ...**

నర్సంపేట మే 06 (తెలంగాణ పత్రిక) ఒక ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీలో తనను బ్యాంకర్లు చెప్పుల దొంగ లాగా చూస్తున్నారని అభివర్ణించుకోవడం దురదృష్టకరం దేశం ముందు తెలంగాణ పరువు తీస్తున్న ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలిస్వయంగా ఒక ముఖ్యమంత్రి దిల్లీలో చెప్పుల దొంగగా కనబడితే స్థానికంగా గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధుల పరిస్థితి ఏమిటి...గత కెసిఆర్ ప్రభుత్వం, ఎఫ్ ఆర్ బి ఎం కేంద్ర ప్రభుత్వం అనుమతితోనే అప్పులు చేయడం జరిగింది. దేశంలో తెలంగాణ కన్న 28 రాష్ట్రాలు ఎక్కువగా అప్పులు చేశాయి మిగతా రాష్ట్రాలలో ఈ పరిస్థితి లేనప్పుడు తెలంగాణకే ఈ స్థితి ఎందుకు వచ్చింది? దీనికి కారణం మీ అసమర్ధదేఅధికారం కోసం ఎన్నికల ముందు అడ్డగోలుగా 420 హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత అపరిచితుడు లాగా మాట్లాడుతున్నాడుతను ఈ రాష్ట్రంలో లేనట్టుగా తనకేమి తెలియనట్టుగా కొత్తగా ఈ రాష్ట్రం అప్పుల్లో ఉంది దివాలా చేసింది ఆనా పైసా రావడం లేదు అని చెప్పడం ముఖ్యమంత్రి తను ఇచ్చిన హామీల నుండి తప్పించుకోవడమే.నిన్న ముఖ్యమంత్రి మాటలు విన్నాక ఈ రాష్ట్రంలో ఏ కాంట్రాక్టర్ కూడా ముందుకు వచ్చి పనులు చేయలేని పరిస్థితిఉంది. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి కీలకమైన పథకాల అమలు కూడా కష్ట సాధ్యమే అనిపిస్తుంది పెట్టుబడిదారులు రాష్ట్రానికి రాకుండా కంపెనీలలో పెట్టబడులు పెట్టకుండా ఉద్యోగాల కల్పన జరగకుండా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు సూచిస్తున్నాయిప్రజలు ఎక్కడ నిలదీస్తారో ఎక్కడా ఎదురు తిరుగుతారో అని భయపడి పరిపాలన చేతకాదు హామీలు అమలు చేయలేము అని మూడున్నర సంవత్సరాల ముందే చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఇందిరమ్మ ఇండ్లు ,యువ వికాసం, మహాలక్ష్మి, రైతు భరోసా, రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి తులం బంగారం , పెన్షన్ల పెంపు లాంటి పథకాల అమలుపైన ప్రజలు నమ్మకాన్ని కోల్పోయారు.దేశానికి అన్నం పెట్టే స్థాయికి ఎదిగిన తెలంగాణను నేడు దేశం ముందు దివాలా రాష్ట్రంగా చిత్రీకరించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివాలా కోరుతనానికి నిదర్శనం.ఏమాత్రం పరిపాలన అనుభవం లేని ముఖ్యమంత్రి మంత్రులకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే అర్హత లేదు, వీరిపైన రాజద్రోహం కేసు పెట్టాలి. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అత్యధిక జీడీపీని కలిగి ,దేశానికి అత్యధికంగా జీఎస్టీ చెల్లించే స్థాయికి ఎదిగిన తెలంగాణను నేడు అప్పులు పుట్టని రాష్ట్రంగా మారిందని చెప్పడం తెలంగాణ ప్రజల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయటమే,ఎన్నికలకు ముందు ఉద్యోగులను రెచ్చగొట్టి వాళ్ళ సేవలను వాడుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టరూమేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయమని అడగడం నేరమవుతుందా.ఉద్యోగుల కోసం సంక్షేమ పథకాలు ఆపమంటారా అని చెప్పడం ప్రజలకు ఉద్యోగులకు మధ్య విభేదాలు సృష్టించడమే.తెలంగాణ సాధనలో ఉద్యోగుల పాత్ర కీలకమైనది వారి యొక్క హక్కుల సాధనకు ప్రతిపక్షంగా మా పార్టీ వెంట ఉంటుంది ఉద్యోగులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను నెరవేర్చాలి...



## కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి






**-సిఐటియు ఆధ్వర్యంలో షాపు యాజమాన్యంకు సమ్మె నోటీసు అందించిన కార్మికులు**
**-సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ**

పాలకుర్తి మే6(తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు షాపు యాజమాన్యం కు అందజేశారు.అనంతరం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్సరాలుగా పరిపాలన నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులు అనిచివేసే విధంగా బ్రిటిష్ కాలం నాడు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకు వచ్చిందని ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటలు పని పెంచే విధంగా లేబర్ కోడ్లలో పొందుపరిచిందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా కార్పొరేట్ అనుకూల విధానాలు తీసుకుంటూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ. మరోవైపు దేశంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మిక వేతనాలను పెంచాల్సిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా. కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారులి. ఈ కార్యక్రమంలో ఏనుగతల వెంకన్న, షేర్ సమ్మయ్య, కుమార్, పరశురాములు, పెండ్లి భాస్కర్, ఎల్లయ్య, తోటరాజు, ఏనుగ తల సమ్మన్న, రాజు, పెద్దాపురం, దామోదర్, కొమురయ్య సారయ్య, కరీం తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచిపోవాలి

**- అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి.**

పెద్దపల్లి ప్రతినిధి మే 06 ( తెలంగాణ పత్రిక) భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కి మరియు పెద్దపల్లి రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూగత నెలలో కాశ్మీర్ లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది మరియు వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగిందిభారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉంటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా ఉంటే వారిని వెంటనే మున్సిపల్ కమిషనర్ మండల రెవెన్యూ అధికారి మరియు పోలీస్ వారు గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీలుకోవాలని పెద్దపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ కోరడం జరుగుతుందన్నారు ఈ దేశం తిండి తిని ఈ దేశపు గాలిపీలిచి పాకిస్తాన్ జిందాబాద్ అనేవారు కూడా పాకిస్తాన్ కి వెళ్ళిపోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు, సీనియర్ నాయకులు పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్,ఈర్ల శంకర్ వొళ్లే తిరుపతి ఉప్పు కిరణ్ గుడ్ల సతీష్ పడాల శ్రీధర్ మామిడి ఉమేష్ బొడ్డుపల్లి కుమార్ గాండ్ల రాజేశం వేణు కుక్క అంజి శివ సాయి తిరుపతి మహేష్ కుమార్ సురేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ విశిష్ట సేవా రత్న పురస్కారాల కార్యక్రమం

సత్తుపల్లి, మే 06 (తెలంగాణ పత్రిక) మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా 2025 జాతీయ విశిష్ట సేవా రత్న పురస్కారాల కార్యక్రమం మంగళవారం సత్తుపల్లి ఎమ్యెల్యే క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించారు. ముఖ్య అతిధులుగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిధులు ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ టీ కిరణ్, చిలుముల బాల్ రెడ్డి కళా రత్న, నేరెళ్ల శ్రీనివాస్ రావు, భారీ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి హైమావతి, ప్రముఖ న్యాయవాది, ప్రముఖులు పాల్గొన్నారు. సత్తుపల్లి ఎమ్యెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆషా స్వచ్ఛంద సంస్థ ద్వారా 25 సంవత్సరాలనుండి చేస్తున్న సేవా కార్యక్రమాలు, ప్రజలు అందించిన ఆదరణ గురించి ఈ సమావేశం లో గుర్తుచేసుకున్నారు.

# ఎమ్మార్వో కు వినతి పత్రం అందచేసిన బిజెపి నాయకులు



గంగాధర (తెలంగాణ పత్రిక మే 6) గంగాధర మండల బిజెపి అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో అనుపమ రావు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది బిజెపి మండల అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించినందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22 నా కాశ్మీర్ లోని పహాల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బలిగొన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాం ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా కలిగించింది. ఐ ఎస్ ఐ పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మరియు అక్కడ సైన్యం ఆదేశాలు మేరికే ఈ క్రూరమైన దాడికి ప్రణాళిక బద్ధంగా జరిగిందని సమాచారం. ఈ హేమమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుంది, ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతు నిలుస్తున్నాయి. అన్నారు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చిల్లుబాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని మీకు అభ్యర్థిస్తున్నాం ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలు ఆలస్యం చేయకుండా జాబితా చేయాలని అవసరమైన విధంగా. వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ఇది చాలా సున్నితమైన అంశం. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా. స్థానిక పరిపాలన శాఖ వేగంగా తగిన నిర్ణయాలు తీసుకుంటూ చర్యలు తీసుకుంటుందని మేము విశ్వసిస్తున్నాం. ఇది ప్రజలు నమ్మకాన్ని పెంచుతుంది మరియు భద్రత సమస్యలను ముందే గుర్తించే సమర్థంగా పరిష్కరించడంలో సహాయపడుతుందని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలోజిల్లా కోశాధికారి వైదరామనుజం, అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తుం నారాయణ, కోలా అశోక్, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్,మండల ఉపాధ్యక్షులు రాజిరెడ్డి,వోడ్నాల రాజు,ఆకుల మనోహర్ సర్వ్ శ్రీనివాస్, అర్ష రాజు,దాసరి ఆంజనేయులు, శ్రీనివాస్,తాళ్ల రాజశేఖర్, గాలి పెల్లి శ్రీనివాస్, పరశురాములు, గంట రమేష్, దయ్యాల ప్రణయ్, కడపల తిరుపతి, ముదం అనిల్, గుండా అఖిల్, ప్రశాంత్, చిందం ఆంజనేయులు, కట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి...

- కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలి
- కార్మికులను చైతన్య పరచడానికి రాష్ట్రవ్యాప్త ఆటో యాత్ర
-12 వ రోజు నర్సంపేటకు చేరుకున్న ఆటో రథయాత్ర
- ఆటో డ్రైవర్ల ఆకలి కేకల మహాసభ పేరుతో 27న హైదరాబాదులో భారీ సభ
- రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు మంద రవికుమార్



నర్సంపేట మే 06 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ పార్టీ తమ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మహాలక్ష్మి పథకం అమలైన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 80 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆటో రథయాత్ర ఏప్రిల్ 25న మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రారంభమై నేడు నర్సంపేటకు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ నాయకత్వం చేరుకోవటం జరిగింది. ఈ సందర్భంగా వారి యాత్రకు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ఆధ్వర్యంలో నవ తెలంగాణ ఆటో యూనియన్ అనుబంధ ఆటో డ్రైవర్లు స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 7 లక్షల 50 వేలు ఆటోడ్రైవర్లు ఉన్నారని మహాలక్ష్మి పథకం తో వారి జీవనోపాధి మీద దెబ్బ పడి ఆత్మహత్యలు చేసుకున్న ఆటో డ్రైవర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలు నష్టపరిహారం చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని మహాలక్ష్మి పథకానికి ప్రత్యామ్నాయంగా ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న సంవత్సరానికి 12 వేల రూపాయలు కాకుండా నెల నెల 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆటోడ్రైవర్లను చైతన్య పరుస్తూ ఈనెల 27వ తారీకు వరకు ఆటో రథయాత్ర ప్రతి జిల్లా డివిజన్ మండల కేంద్రాన్ని తాకుతూ హైదరాబాదుకు చేరుకుంటుందని 27న ఇందిరాపార్క్ వద్ద జరిగే భారీ సభలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, టౌన్ అధ్యక్షుడు తేజవత్ సాయి మల్లంపల్లి అడ్డా అధ్యక్షుడు పూజారి బాబు మాదన్నపేట రోడ్డు అడ్డ అధ్యక్షుడు ఎం రవికుమార్ జీవన్ రఘు సాయి పవన్ మణిదీప్ తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా అవార్డు అందుకున్న ఎస్సై శ్రీకాంత్





నిర్మల్ జిల్లా :- ప్రతినిధి (సాయన్న )సారంగాపూర్, మే 6, తెలంగాణ పత్రిక )తెలంగాణ పోలీస్ రియల్ హీరోస్ 2025 జీ తెలుగు కార్యక్రమం లో భాగంగా సీఎం చేతుల మీదగా రాష్ట్ర స్థాయి ఉత్తమ పోలీస్ రియల్ హీరో అవార్డును సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ అందుకున్నాడు. గత సంవత్సరం కురిసిన భారీ వర్షం కారణంగా సారంగాపూర్ మహబూబ్ ఘాట్ వద్ద అర్ధరాత్రి ఓ కారు అదుపు తప్పి లోయలో బోల్తా పడగ సమాచారం అందుకున్న ఎస్సై తన సిబ్బంది తో కలిసి ప్రాణాలుకు లెక్కచేయకుండా వెంటనే అక్కడకు చేరుకొని క్షతగాత్రులను కాపాడి వారిని క్షేమంగా ఆసుపత్రి కి తరలించి ప్రాణాలు కాపాడారు. అవార్డు అందుకున్న ఎస్ఐ శ్రీకాంత్ కు మండల వాసులు అభినందనలు తెలిపారు.

# రాయికల్ మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులుగా కుర్మ మల్లారెడ్డి



రాయికల్ మే 6(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుర్మా మల్లారెడ్డి ని రాయికల్ మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులుగా నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాగా కుర్మా మల్లారెడ్డి బీజేపీ క్రియ శీల సభ్యులు గా కొనసాగుతూ మొదట ఎబివిపి,ఆర్.ఎస్.ఎస్,కిసాన్ మోర్చ విభాగాలలో చురుకుగా పాల్గొని రాష్ట్ర కిసాన్ మోర్చ సభ్యులు గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు.రైతు సంఘాల పక్షాన ఉద్యమాల్లో పాల్గొని,హిందూ ధార్మిక సామాజిక కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొని పార్టీ నాయకులతో సమన్వయం తో పనిచేస్తూ,పార్టీ బలోపేతం కోసం కృషి చేయడంతో పట్టణ అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులుగా నియమకం అయిన మల్లారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు,మాజీ అధ్యక్షులు మొరపల్లి సత్యానారాయన రావు,ఎంపీ ధర్మపురి అరవింద్,నియోజక వర్గ ఇంచార్జీ భోగ శ్రావణి కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పట్టణ మాజీ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,సీనియర్ నాయకులు,యువ మోర్చ,కిసాన్ మోర్చ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు.కాగా పట్టణ అధ్యక్షులుగా నియమకం అయిన మల్లారెడ్డి నీ పలువురు నాయకులు అభినందించారు.

# పంట వ్యర్థాలు దహనం చేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది...

- పంట వ్యర్థాలు దహనం చేయడం వల్ల పర్యావరణం దెబ్బతింటుంది... - వ్యవసాయ అధికారి యాదగిరి



నార్సింగి మే 06 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి యాదగిరి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ పంట వ్యర్థాలు దహనం చేయడం వల్ల భూ సారానికి, రైతులకు నష్టం కలుగుతుంది అన్నారు.మండల పరిధిలో దాదాపు 90 నుంచి 95 శాతం కోతలు పూర్తి అయ్యాయని తెలిపారు. కోతల అనంతరం పొలాల్లో మిగిలి పోయే వరి కొయ్య లను కాల్చడం కంటే కలియ దున్నడం వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని అన్నారు.పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూమిలోని పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవులు , వాన పాములు చని పోతాయని అన్నారు.పై పొరలో ఉండే సేంద్రియ కర్బన పదార్థాలు దెబ్బతింటాయని అందువల్ల పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని వివరించారు. కాల్చడానికి బదులు వరి కొయ్యలను నీటిలో కలియ దున్నడం వల్ల పంటలో నీటి నిలువ సామర్థ్యం పెరిగి, సేంద్రియ కర్బన పదార్థాలు పెరుగుతాయని, నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి స్థూల, సూక్ష్మ పోషకాలు పంటకు అంది దిగుబడి పెరుగుతుందని అన్నారు. పంట వ్యర్థాలు త్వరగా కుళ్లడానికి రైతులు 40 - 50 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కేజీల యూరియా లేదంటే మార్కెట్ లో లభ్యమయ్యే వేస్ట్ డికంపోజ్ ద్రావణాన్ని చల్లుకుని, రోటివేటర్ తో గాని లేదా కల్టివేటర్ తో కలియ దున్నితే సూక్ష్మ జీవులు, వాన పాముల సంతతి పెరిగి పంట దిగుబడికి దోహద పడతాయని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చి వేసి నట్లయితే పంటకు నష్టం తో పాటు వాయు కాలుష్యం పెరిగి రైతుల, ఇతరుల ఆరోగ్యం, పర్యావరణం దెబ్బ తింటుందని, కావున రైతులు వ్యర్థాలను కాల్చ వద్దని కోరారు.

# మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- వృద్ధులకు జొన్న జావ పంపిణీ






పినపాక, మే 6(తెలంగాణ పత్రిక)పినపాక మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. మద్దెల రాంగోపాల్ (టీచర్) సహకారంతో మహర్షి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ తోలం శ్రీనివాసరావు చేస్తున్న సహాయ కార్యక్రమాలను పలువురుఅభినందించారు.వేసవికాలంలో వృద్ధులకు జొన్న జావ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు అనూష ,కాయం శేఖర్, ప్రసాద్, ప్రముఖ రిపోర్టర్ సనప భరత్, ముఖేష్, కలువేటి పవన్ ,ఈసం గోపయ్య. సపక మాణిక్యం, మహిళలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా పాయం జన్మదిన వేడుకలు..





- బైక్ ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు, అభిమానులు

పినపాక, మే 6(తెలంగాణ పత్రిక)మండల కేంద్రలోని ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అహర్నిషలు కృషి చేశారని కొనియాడారు. అనంతరం పలు గ్రామాలలో పాయం అభిమానులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు.ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజున అన్నదానం, వైద్య శిబిరాలు, నిత్యావసర సరుకుల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజతలు తెలిపారు.

# హిందువులారా కదలి రండి- గంట అశోక్

- గంభీరావుపేటలో హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 6రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో హిందూ ఏక్త యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశంలో హిందూ ఐక్యత కోసం గత కొద్ది సంవత్సరాల నుండి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఈ హిందూ ఏక్తా యాత్రను కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమం మే 22 హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ లో నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క హిందువు తరలివచ్చి హిందూ ఐక్యతను చాటి చెప్పి హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేసే విధంగా కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంట అశోక్ జిల్లా అధికార ప్రతినిధులు గడ్డమీది ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ నాయకులు పత్తి స్వామి లక్ష్మీపురం రాజు గౌడ్ కోడే రమేష్ కోటయ్య గారి రాజేందర్ రెడ్డి డాక్టర్ సత్యనారాయణ విజేందర్ రెడ్డి చేపూరి ప్రభాకర్ రాగిశెట్టి నారాయణ గుడికాడి మహేష్ అంబటి దేవరాజు బోయన్న గారి శ్రీనివాస్ ఎల్లారెడ్డి రాజారామ్ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో టీఆర్ఎస్ నేతల చేరిక...



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 6:తిమ్మాపూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో చైర్మన్ తోపాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో నుస్తులాపూర్ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, రామకృష్ణ కాలనీ తాజా మాజీ సర్పంచ్ మీసాల అంజయ్య, గొల్లపల్లి మాజీ సర్పంచ్ మల్లెత్తుల అంజయ్య యాదవ్, రామకృష్ణ కాలనీ ఉపసర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డితోపాటు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్,పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, మామిడి అనిల్, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విశిష్ట సేవా రత్న పురస్కారాల కార్యక్రమం

సత్తుపల్లి, మే 06 (తెలంగాణ పత్రిక) మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా 2025 జాతీయ విశిష్ట సేవా రత్న పురస్కారాల కార్యక్రమం మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించారు. ముఖ్య అతిధులుగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

# రీఎంట్రీ బాలయ్య సినిమాతోనే?



ఎన్టీఆర్ బయోపిక్స్ కథానాయకుడు, మహానాయకుడు సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరవయ్యారు బాలీవుడ్ నటి విద్యాబాలన్. ఆ చిత్రాల్లో ఆమె ఎన్టీఆర్ సతీమణి బసవతారం పాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత మళ్లీ తెలుగు తెరపై విద్యాబాలన్ కనిపించలేదు. అయితే.. మళ్లీ ఆమె టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నారనేది లేటెస్ట్ న్యూస్. అది కూడా బాలయ్య సినిమాతోనేనట. ప్రస్తుతం బ్లాక్‌బస్టర్ ‘అఖండ’ సీక్వెల్ ‘అఖండ – తాండవం’ షూటింగ్‌లో బాలయ్య బిజీగా ఉన్న విషయం తెలిసిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో విద్యాబాలన్ ఓ కీలక పాత్ర పోషించనున్నారట. ఇందులో కథ రీత్యా ఓ పవర్‌ఫుల్ పొలిటికల్ లీడర్ పాత్ర ఉందట. ఆ పాత్రకోసం విద్యాబాలన్‌ని బోయపాటి సంప్రదించారనీ, కథ, పాత్ర విన్న తర్వాత ఆమె చేయడానికి అంగీకరించారని సమాచారం. స్టార్‌హీరోయిన్ విద్యాబాలన్‌తో ఆ పాత్ర చేయిస్తున్నారంటే.. కచితంగా కథలో కీలకమైన పాత్రే అయ్యుంటుదని ప్రేక్షకులు భావిస్తున్నారు. ఇప్పటికే ఇందులో సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు వార్తలొస్తున్నాయి. ఇప్పుడు విద్యాబాలన్ కూడా తోడవ్వడంతో.. ‘అఖండ–తాండవం’ చిత్రానికి బాలీవుడ్‌లోనూ క్రేజ్ ఏర్పడటం ఖాయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మాక్ డ్రిల్ అంటే ఏమిటి...?

## దీని వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి...?

## యుద్ధ సైరన్లు ఎక్కడ ఏర్పాటు చేస్తారు? - సైరన్ మోగితే ఏమి చేయాలి..?



**తెలంగాణ పత్రిక బ్యూరో,మే 6:** దేశవ్యాప్తంగా నేటి నుంచి 259 జిల్లాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ చర్యలు పాకిస్థాన్‌తో యుద్ధానికి సంబంధించిన పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని చేపట్టినవేనని కేంద్ర ప్రభుత్వానికి సమీప వర్గాలు వెల్లడించాయి. గతంలో 1971లో భారత్, పాకిస్థాన్ యుద్ధం సమయంలో కూడా ఇలాంటి మాక్ డ్రిల్స్ నిర్వహించినట్టు తెలియజేశారు. ఇది అత్యవసర పరిస్థితి కాదని, యుద్ధం లాంటి పరిస్థితికి సిద్ధం కావడానికి ఒక మాక్ డ్రిల్ అని ఎల్లప్పుడూ అందరూ గుర్తుంచుకోవడం ముఖ్యం. యుద్ధ సైరన్లు మోగితే, యుద్ధం, మైనిక దాడులు వంటి పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలియజేస్తాయి. 1971 యుద్ధం తర్వాత భారత ప్రభుత్వం ఇలాంటి మాక్ డ్రిల్‌కు ఆదేశించడం ఇదే మొదటిసారి. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూఈ మాక్ డ్రిల్ గురించి తెలుసుకోవడం ముఖ్యం ఈ సైరన్ అంటే ఏమిటి? వాటిని ఎక్కడ పెడతారు? అది మోగినప్పుడు,పౌరుడు ఏమి చేయాలి? అనే వివరాలు ఇలా ఉన్నాయి.

**యుద్ధ సైరన్లు ఎక్కడ ఏర్పాటు చేస్తారు..?**

ఈ సైరన్‌లను సాధారణంగా పరిపాలనా భవనాలు, పోలీసు ప్రధాన కార్యాలయాలు,అగ్నిమాపక కేంద్రాలు,సైనిక స్థావరాలు, నగరంలోని రద్దీగాఉండే ప్రాంతాలలోని ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేస్తారు. సైరన్ శబ్దం వీలైనంత దూరం వరకు చేరేలా చేయడమే లక్ష్యం. దాదాపు రెండు మూడు కిలోమీటర్ల వరకు

ఈ శబ్దం వినబడుతుంది. వీటిని సున్నితమైన ప్రాంతాలలో ముఖ్యంగా ఢిల్లీ,నోయిడా, హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు వంటి పెద్ద నగరాల్లో ఏర్పాటు చేయవచ్చు. అలాగే దేశంలోని ప్రతి నగరంలో కూడా దీనిని ఏర్పాటు చేయవచ్చు.

**సైరన్ మోగితే ఏమి చేయాలి..?**

భారత్ – పాకిస్థాన్ మధ్య యుద్ధ పరిస్థితి తలెత్తినపుడు, ముఖ్యంగా విమాన దాడుల సమయంలో, హెచ్చరికగా గట్టిగా వినిపించే సైరన్లు మోగిస్తారు. ఆ సమయంలో ప్రజలంతా తక్షణమే సురక్షిత ప్రాంతాలకు, అండర్గ్రాండ్స్ బంకర్లకు చేరవలసి ఉంటుంది. అలాగే కింద పడుకొని చెవులు మూసుకోవాలి. విద్యుత్ లైట్లు ఆపడం ద్వారా శత్రు విమానాలు లక్ష్యంగా గుర్తించకుండా నివారించవచ్చు. కానీ మాక్ డ్రిల్స్ సమయంలో ఇలాంటి సైరన్లకు భయపడాల్సిన అవసరం లేదు.



# బేబీ బజ్ బజ్..

‘బేబీ’.. అనగానే ముందు గుర్తొచ్చే రూపంవైష్ణవి చైతన్య. ఆ ఒక్క సినిమాతో రెండు తెలుగురాష్ట్రాల యువతనీ తనవైపు తిప్పుకున్నది ఈ అచ్చతెలుగందం. దీపం ఉండగానే ఇల్లు చక్కబె ట్టుకునే తత్వం కాదు వైష్ణవి చైతన్యది. ‘బేబీ’ తర్వాత సినిమాలు క్యూ కట్టినా.. ఆచితూచి అడుగులు వేస్తూ.. నచ్చిన పాత్రలనే ఎంచుకుంటూ ఓ ప్లాన్ ప్రకారం ముందుకెళ్తున్నది ఈ అందాలభా మ. సిద్ధు జొన్నలగడ్డకు జోడీగా ఆమె నటించిన బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆమె ద్విపాత్రాభినం చేయస్తున్నట్టు సమాచారం. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక హీరోయిన్‌కి ద్విపాత్రాభినయం చేసే అవకాశం రావడం అరుదే. ఆ అరుదైన ఛాన్స్‌ని వైష్ణవి కొట్టేసింది. ఈ సినిమా తర్వాత సూపర్‌హిట్ వెబ్‌సిరీస్ ‘90 ఏ మిడిల్‌క్లాస్ బయోపిక్’ సీక్వెల్‌గా రూపొందుతున్న సినిమాలో ఆనంద్ దేవరకొండకు జోడీగా వైష్ణవి నటించనున్నది. సితార ఎంటైర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.



# నారి నారి నడుమ సరాగాలు...



హీరో శర్వానంద్ నటిస్తున్న రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటైర్టైనర్ ‘నారి నారి నడుమ మురారి’. సంయుక్త మీనన్, సాక్షి విద్య కథానాయి కలు. రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మాతలు. సినిమా షూటింగ్ దాదాపు పూర్తికావచ్చింది. ఈ సందర్భంగా మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ మొదలుపెట్టనున్నారు. ఏప్రిల్ 7న ‘దర్శనమే..’ అంటూ సాగే ఈ సినిమాలోని తొలిపాటను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన సాంగ్ పోస్టర్‌లో శర్వానంద్, సంయుక్త రొమాంటిక్ మోడ్‌లో బైక్ రైడ్‌ని ఆస్వాదిస్తూ కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కథ: భాను భోగవరపు, మాటలు: నందు సవిరిగాన, కెమెరా జ్ఞానశేఖర్ వి.ఎస్, యువరాజ్, సంగీతం: విశాల్ చంద్రశేఖర్, సహనిర్మాత: అజయ్ సుంకర, నిర్మాణం: ఏకె ఎంటైర్టైన్మెంట్స్, అడ్వంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లిమిటెడ్.

# ఏ వైపు మంచిది?



చక్కటి ఆరోగ్యానికి చిక్కటి నిద్ర ఎంతో అవసరం. లేకుంటే.. అనారోగ్యాల పాలవ్వడం ఖాయం! ఈ విషయంలో నిద్ర ఒక్కటే కాదు.. నిద్రపోయే భంగిమ కూడా ఎంతో కీలకం. అందులోనూ ఎడమవైపు తిరిగి పడుకుంటే.. ఎంతో ప్రయోజనకరం.

రకరకాల మనుషులు.. రకరకాలుగా నిద్రిస్తుంటారు. కొందరు వెల్లకిలా పడుకుంటే.. మరికొందరు బోర్లా పడుకుంటారు. కొందరు కుడివైపు వాలితే.. ఇంకొందరు ఎడమవైపునకు ఒరుగుతుంటారు. వీటన్నిట్లోకి.. ఎడమవైపు తిరిగి పడుకోవడమే ఆరోగ్యానికి ఎంతో మేలని అంటున్నారు నిపుణులు.

ఇలా పడుకోవడం వల్ల భవిష్యత్తులోనూ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని చెబుతున్నారు. ఎడమవైపు తిరిగి పడుకోవడం గుండెకు ఎంతో మేలుచేస్తుంది. గుండె ఎడమ వైపునే ఉంటుంది కాబట్టి, అదే దిశలో పడుకుంటే గురుత్వాకర్షణ వల్ల ఎలాంటి ఇబ్బందుల్లేకుండా గుండెకు రక్త సరఫరా అవుతుంది. ఫలితంగా గుండెపై ఒత్తిడి తగ్గిపోతుంది.

గురక సమస్య తగ్గాలంటే.. ఎడమవైపు తిరిగి పడుకోండి. శ్వాస తీసుకోవడం కూడా సులభం అవుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తిన్న ఆహారం జీర్ణం కాగా, మిగిలిన వ్యర్థాలు, టాక్సిన్లన్నీ పేగుల్లోనే ఉండిపోతాయి. కుడివైపు కన్నా ఎడమవైపు తిరిగి పడుకున్నప్పుడే.. అవన్నీ సులభంగా కిందికి వెళ్లిపోతాయి.

ఇక ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల.. వీపు, నడుము, వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. మంచి నిద్ర పడుతుంది. ముఖ్యంగా.. గర్భిణులు ఇలా పడుకోవడం వల్ల పిండానికి రక్త ప్రసరణ మెరుగవుతుంది. ఆరోగ్యానికి ఎంత మంచిదైనా..

ఎప్పుడూ ఒకే వైపు తిరిగి పడుకోలేం. అందుకే కాసేపు కుడివైపు, వెల్లకిలా పడుకున్నా.. వీలైనంత ఎక్కువ సమయం ఎడమ వైపు తిరిగి పడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అరిగిన కీళ్లకు కణాలతో వైద్యం



మోకాళ్ల నొప్పులు వృద్ధాప్య సమస్యల్లో ఒకటిగా చెప్పుకొనేవారు. అదంతా ఒకప్పుడు. ఇప్పుడు నలభై ఏళ్లకే మోకాళ్లే కాదు ఇతర కీళ్లలోనూ నొప్పులతో తిప్పలు పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నది. ఈ సమస్యకు సకాలంలో చికిత్స చేయకపోతే శస్త్ర చికిత్స చేయాల్సిందే. ప్రారంభంలోనే పీఆర్‌పీ థెరపీతో కీళ్ల నొప్పులకు చెక్ పెట్టొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ కీళ్ల నొప్పులకు కారణాలు ఏమిటి? నొప్పికి ముందే వాటిని ఎలా గుర్తించాలి? ఆపరేషన్ లేకుండానే పీఆర్‌పీ థెరపీతో ఎలా నివారించవచ్చో నేటి ఊపిరిలో తెలుసుకుందాం. కీళ్ల నొప్పులు వయసుతో సంబంధం ఉన్న వ్యాధుల్లో ఒకటిగా వైద్యులు గుర్తించారు. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పులతో కీళ్ల నొప్పులకూ వయోసడలింపు వచ్చేసింది. అరవైకి ఇరవై ఏళ్ల ముందే మోకాళ్ల నొప్పులు బాధిస్తున్న వారు నానాటికీ పెరుగుతున్నారు. మోకీళ్లే కాదు భుజం నొప్పి, వెన్నునొప్పి, తుంటి నొప్పి ఇలా శరీరంలోని కీళ్ల నొప్పులతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. కీళ్ల నొప్పులకు జీవనశైలి, ఆహారమే కాదు నిర్లక్ష్యమూ ఓ కారణమే.

మోకాలి నొప్పులు: కొందరిలో మోకాలి కీలులోని కార్టిలేజ్ అరుగుతుంది. దీని వల్ల కీళ్లలోని ఎముకల మధ్య రాపిడి జరుగుతుంది. అప్పుడు కీలులో నొప్పి కలుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఈ నొప్పి వల్ల రోగి లేవడం, నడవడం కష్టంగా ఉంటుంది. వయసు రీత్యా వచ్చే ఈ సమస్యను ప్రారంభదశలోనే గుర్తించి, పీఆర్‌పీ థెరపీ చేస్తే.. సర్జరీ అవసరమే ఉండదు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే, రోగం ముదిరిన తర్వాత చికిత్స చేయాలంటే శస్త్ర చికిత్స ద్వారా కీలు మార్పిడి చేయడమే పరిష్కారం.

భుజం నొప్పి: భుజాల్లోని టెండాన్ (ఎముకను అతుక్కుని ఉండే కం డరాల అంచు)కు పగుళ్లు రావడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడుతుంది. అంటే ఎముకను అతుక్కునే కండ రం చివరి భాగం దెబ్బతిని, ఎర్రగా మారుతుంది. అందువల్ల భుజంలో నొప్పి కలుగుతుంది. చేతిని అటూ, ఇటూ, పైకి, కిందికి కదిలించేటప్పుడు ఇబ్బందిగా ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉంటే చేయి కదిలించడం కష్టం. చేతిని కదల్చలేని ‘ఫ్రోజన్ షోల్డర్’ అంటారు. ఈ సమస్యను సకాలంలో గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో నివారిం చవచ్చు. నిర్లక్ష్యం చేస్తే సర్జరీ తప్పదు.

ఎవ్యాస్క్యులర్ నెక్రోసిస్ ఆఫ్ హిప్: కరోనా చికిత్సలో స్టెరాయిడ్స్ వినియోగించడం వల్ల ఈ సమస్యతో బాధపడే రోగుల సంఖ్య కోవిడ్ తర్వాత పెరిగింది.

స్టెరాయిడ్స్ వాడితే తుంటిలోని కీళ్లలో రక్త ప్రసరణ తగ్గుతుంది. తుంటిలోని ఎముక కుళ్లుతుంది. నొప్పి తీవ్రంగా బాధిస్తుంది. తుంటిని కదిలించలేరు. ఈ సమస్య చిన్న వయసులో వస్తే వారికి పీఆర్‌పీ చికిత్స ఉత్తమమైన పద్ధతి.

టెన్నిస్ ఎల్బో సమస్య: మోచేతిలోని ఒక చిన్న ఎముకతో ఐదు కండరాలు అనుసంధానమవుతాయి. ఈ కండరా లను ‘కామన్ ఎక్స్‌టెన్షన్ టెండాన్’అంటారు. ఆట లు ఆడినప్పుడు, ఏదైనా దెబ్బ తగిలినప్పుడు ఆ కండరాలు ఎముకతో అనుసంధానమైన చోట పగుళ్లు ఏర్పడతాయి. అందువల్ల తీవ్రమైన నొప్పి కలుగుతుంది. ఆటలు ఆడలేరు. అలాంటి వారికి శస్త్ర చికిత్స అందుబాటులో లేదు. వారికి పీఆర్‌పీ థెరపీతో ఉపశమనం ఉంటుంది.

అరికాళ్లలో నొప్పి:అరికాళ్లలో నొప్పి (మడమ నొప్పి)ని ‘ప్లాంటార్‌ఫేషి ఐటీస్’ అంటారు. ఎక్కువగా నడవడం వల్ల, చెప్పులు లేకుండా పనిచేయడం వల్ల, గరుకు ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవడ టం వల్ల మడమలో ప్లాంటర్ పొర తెగుతుంది. అప్పుడు మడమ (అరికా ళ్ల)లో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. నడవడం కష్టమవుతుంది. ఈ సమస్యకు కూడా సర్జరీ లేదు. పీఆర్‌పీ థెరపీ చక్కటి పరిష్కారం.

ప్రారంభ దశలో..: కొంతమంది 30 నుంచి 40 ఏళ్ళ మధ్య వయసులో జాయింట్ పెయిన్స్ వస్తే.. అవగాహన లేక పట్టించుకోరు. ఉపశమనం కోసం ఆయింట్‌మెంట్లు రాసుకుంటారు. నూనెలతో మర్దనా చేసుకుంటారు.

కొంతమంది నొప్పుల మాత్రలు వాడతారు. ఇవి వాడటం వల్ల తాత్కాలిక ఉపశమనం కలుగుతు ంది. కొన్నిరోజుల తర్వాత సమస్య మళ్లీ మొదటికి వస్తుంది. ఇంకొందరు కొన్ని ప్రత్యేక వ్యాయామాల ద్వారా తగ్గించుకోవచ్చని ప్రయత్నాలు చేస్తుంటారు. వ్యాయామాలతో కీళ్ల నొప్పులు తగ్గకపోవడమే కాకుండా తీవ్రమవుతాయి.

అందుకని తరచూ నొప్పులు వచ్చినా లేక దీర్ఘకాలంగా నొప్పులు బాధిస్తున్నా వైద్యులను సంప్రదించాలి. ఎక్స్‌రే లేదా స్కానింగ్ తీయించుకోవాలి. ఇబ్బందిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో ఆదిలోనే సమస్యకు అడ్డుకట్ట వేయవచ్చు. కీళ్ల సమస్యల లక్షణాలు: కీళ్లలో తీవ్రమైన నొప్పి రావడం, 15 రోజుల పాటులేదా తరచూ నొప్పి ఉంటే కీళ్లలో డ్యామేజ్ ఉందేమోనని అనుమానించాలి. కీళ్లను కదిలించలేకపోవడం, కీళ్లలో వాపు.

మణికట్టు, భుజం, చీలమండ, భుజంలో తీవ్రమైన నొప్పి పీఆర్‌పీ థెరపీ ఎలా చేస్తారు?: ‘ప్లేట్‌లెట్స్ రిచ్ ప్లాస్మా’ థెరపీని ‘పీఆర్‌పీ థెరపీ’ అంటారు. ఇది పాత చికిత్సా పద్ధతే! కొన్ని కారణాల వల్ల ఈ పద్ధతి ప్రాచుర్యంలో లేదు. ఐదారేళ్ల నుంచి ఈ చికిత్సా విధానానికి ఆదరణ పెరుగుతున్నది. ఈ థెరపీ గురించి అనేక పరిశోధనలు జరిగాయి. మెరుగైన ఫలితాలు గుర్తించడంతో దీనికి మళ్లీ డిమాండ్ పెరిగింది. ఈ పీఆర్‌పీ చికిత్సా పద్ధతిలో రోగి నుంచి 20 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. ఆ రక్తాన్ని ఒక టెస్ట్ ట్యూబ్‌లో నింపిన తర్వాత పీఆర్‌పీ సెంట్రిఫ్యూజ్ మెషిన్‌లో తిప్పుతారు. రక్తం నుంచి ‘గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్’ వేరవుతాయి. ఈ సెల్స్‌ను దెబ్బతిన్న కీలు



భాగంలోకి ఇంజెక్షన్ ద్వారా ఇస్తారు. కార్టిలేజ్ దెబ్బతిన్న భాగంలోకి గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్’ని పంపడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. కార్టిలేజ్ రీ మోడలింగ్ (పునరుత్పత్తి) జరుగుతుంది. ఈ విధంగా సమస్య తీవ్రతను బట్టి రెండు లేదా మూడు సార్లు పీఆర్‌పీ థెరపీ చేయాల్సిన అవసరం ఉంటుంది. థెరపీ అనంతరం మూడు నుంచి నాలుగు నెలలపాటు వైద్యుల పరిశీలన (ఫాలో అప్) అవసరం. థెరపీ అనంతరం కొన్ని జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటించాలి. వైద్యులు సూచించిన వ్యాయామాలు చేయాలి. క్రీడల్లో గాయపడ్డ వారికి కూడా పీఆర్‌పీ థెరపీ మంచి ఫలితాలు ఇస్తుంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# 27 ఆటోలు దొంగిలించిన అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## ఆటోల ఇంజన్ నంబర్, చస్సిస్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్లు తీసివేసి నఖిలీ నంబర్లు బిగించి అమ్మడానికి యత్నించిన దొంగల ముఠా అరెస్ట్. :జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ - ఐదుగురు ఆటో దొంగల ముఠా సభ్యుల అరెస్ట్, ఇద్దరు పరారి- 27 లక్షల విలువ చేసే 27 ఆటోలు, (05) సెల్ ఫోన్ లు స్వాధీనం- ఏడుగురు మరియు ఇతరులపై

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 06:– ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారులను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, టౌన్ డీస్పీ ఆద్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు. ఆటో నంబర్లు, ఇంజన్ నెంబర్లు, చేసేస్ నెంబర్లు మార్పు చేసి ఆటోల విక్రయానికి పన్నాగం. ప్రజలు ఆటోలు కొనుగోలు చేసే ముందు సరైన జాగ్రత్తలు పాటించాలని సూచన నిందితుల వివరాలు. ఎ –1 యూసఫ్ ఆర్/ఓ జైపూర్ (2)(పరారీ) ఎ –2. సయ్యద్ ఆర్/ఓ జైనూర్ (పరారీ) ఎ –3. షారుక్ పఠాన్ ఎస్/ఓ అనీస్ పఠాన్,: 30 %ఎతీం%, ఓసీసీ: ట్రాక్టర్ డ్రైవర్, ఆర్/ఓ రానదివేనగర్, ఆదిలాబాద్. ఎ –4. అల్తాఫ్ ఖాన్ ఎస్/ఓ మొహమ్మద్ ఖాన్, : 25 : మసన్, ఆర్/ఓ రానదివేనగర్, ఆదిలాబాద్. ఎ –5. షేక్ కయ్యుమ్ ఎస్/ఓ కామాల్, ఏజ్: 38 : అగ్రికల్చర్, ఆర్/ఓ నాగల్కొండ విల్లగె, నార్నూర్ మండలం. ఎ –6. ఆఫ్సార్ బైగా ఎస్/ఓ ముస్తఫా బైగా, ఏజ్: 30 : ఆటో డ్రైవర్, ఆర్/ఓ నాగల్కొండ విల్లగె, నార్నూర్ మండలం. ఎ –7. అసద్ ఖాన్ ఎస్/ఓ సాధత్ ఖాన్, ఏజ్: 2, ఓసీసీ: మాసన్, ఆర్/ఓ గొండవరుస, మహుర్ (టి క్యూ) నాందేడ్ డిస్ట్రిక్, మహారాష్ట్ర స్టేట్.. సీ ఆర్.నో.134/2025, యు/ఎస్: 303 (2), 318 (4) బి ఎన్ ఎస్ ఆఫ్ పీస్ ఆదిలాబాద్ రూరల్ మంగళవారం రోజు రాంపూర్ బైపాస్ వద్ద ఎ3 ఎ7 ల అరెస్ట్ వివరాలలో ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ వంతెన వద్ద వాహన తనిఖీలు నిర్వహించి సమయంలో నిందితుడు ఎ3 షారుక్ పఠాన్ ఆదిలాబాద్ నందు దొంగలించ బడిన ఆటో (టీఎస్ 01 యూఎ 0832) తో అనుమానస్పదంగా పట్టుబడ్డాడని అతనిని విచారించగా ఏడుగురు ముఠా సభ్యులు అందరూ కలిసి హైదరాబాద్ ఆదిలాబాద్ నందు ఆటోలను దొంగలించి వాటి వాహన నంబర్లు ఇంజన్ నంబర్లు చేసిన నంబర్లు మార్చి వాటి స్థానంలో కొత్త నఖిలీ నంబర్లు ముద్రించి అమ్మడానికి సిద్ధంగా ఉన్న సమయంలో జిల్లా పోలీసులు వారిని పట్టుకొని కేసును చేదించారని తెలిపారు. ఎ3 షారుక్పఠాన్ ను విచారించిన సందర్భంలో నిందితుడు ఎ4 అల్తాఫ్ ఖాన్ వద్దకు తీసుకువెళ్లగా అక్కడ ఎ5 షేక్ ఖయ్యూం మరియు 15 ఆటోలు వీరిద్దరి వద్ద లభ్యమయ్యాయని తెలియజేశారు. తదుపరి వీరందరూ ఎ6 అప్సర్ బేగ్ మరియు ఎ7 అసద్ ఖాన్ ఇంటి వద్దకు తీసుకు వెళ్ళగా వారి వద్ద 11 ఆటోలు లభ్యమయ్యాయని తెలియజేశారు. వీరిపై హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 6 కేసులు నమోదు అయి ఉన్నాయని తెలిపారు. ఈ ఐదుగురు ప్రధాన నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్న ఎ1 యూసఫ్ మరియు ఎ2 సయ్యద్ ల పథకం ప్రకారం ఆటోలను హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో దొంగలించి వాటిని ఇక్కడికి తీసుకువచ్చి అమ్మడానికి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ప్రధాన నిందితులను పట్టుకోవడంలో జిల్లాలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి త్వరలో వారిని పట్టుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, దొంగలను పట్టుకోవడంలో జిల్లా పోలీసు యంత్రాంగం ముందు ఉంటుందని జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పిస్తుందని తెలిపారు. మొత్తం వీరందరి వద్ద 27 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు వీటి విలువ బహిరంగ మార్కెట్లో దాదాపు 27 లక్షల వరకు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన రూరల్ సీఐ కే ఫణిందర్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్సై ముజాహిద్, సీసీఎస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కే ఫణిధర్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్, ఎస్సై సయ్యద్ ముజాహిద్, రూరల్ పోలీసు మరియు సిసిఎస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్వాధీనం చేసుకున్న ఆటోల పలు రిజిస్ట్రేషన్ నంబర్లు. 1) టీఎస్ 32 టీ 4233 2) టీఎస్ 01యూసీ 0278 3) టీఎస్34టీఎ 7252 4)టీఎస్ 05యూ ఎ 1802 5) టీఎస్ 01యూ ఎ 0832 6)టీఎస్01యూ ఎ 4368 7) టీఎస్01యూ ఎ 6807 8) టీఎస్16యూ ఎ 1615 9) టీఎస్01యూ బి 0730 10) ఏంహెచ్ 26ఏసీ 2669 11) టీఎస్15యూ ఎ 6047 12) టీఎస్01యూ ఎ 0884 13) టీఎస్01యూఎ 3391 14)టీఎస్15యూఎ 6047 15) టీఎస్19టీ 4390 16) టీఎస్32 టీ ఎ 7252 ఇంకా ఇతర బండ్ల నంబర్లు తెలియాల్సి ఉంది. ప్రజలకు సూచన: ఎవరైనా పాత వాహనాలను అమ్మడానికి వచ్చినపుడు ఆ వాహనం యొక్క ఒరిజినల్ ఆర్సీ ని చూసి దానిలో ఉన్న ఆర్సీ నంబరు, చస్సిస్ నంబరు, ఇంజిన్ నంబరు లను సరిచూసుకొని అమ్మేవారు వాహన యజమాని అని దృవీకరించుకున్న తర్వాత మాత్రమే వాహనాలు కొనాలి. వాహనాల ఒరిజినల్ పేపర్స్ లేకుండా కొనకూడదు. దొంగిలించిన వాహనాలను కొంటే, కొన్నవారు ఆర్థికంగా నష్టపోవడం తో పాటు క్రిమినల్ కేసులు ఎదురుకోవలిసిరావచ్చు. అని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పత్రిక ముఖంగా తెలియజేస్తున్నారు.





## బీజెపి మండల పార్టీ అధ్యక్షునిగా మేకల శ్రీనివాస్ నియామకం



తుర్కపల్లి మే 06, (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం బీజెపి మండల పార్టీ అధ్యక్షునిగా మేకల శ్రీనివాస్ యాదవ్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షునిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ మరియు బీజేపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎల్లవేళలో అందుబాటులో ఉండి కార్యకర్తలతో సమన్వయంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు.

## ఉపాధి హామ పనులను పరిశీలన



మునగాల – ప్రతినిధి, మే 6, (తెలంగాణ పత్రిక)మండల పరిధిలో గల ఆకుపాముల గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను మునగాల మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ సిఈఓ డి.శిరీష మంగళవారం తనిఖీ చేశారు. ప్రదేశంలో వ్యవసాయ భూములకు వెళ్ళే రోడ్డు నిర్మాణం పనుల్లో కూలీల హాజరు నమోదు మస్టర్ పరిశీలన చేయటం జరిగింది. పనులు నాణ్యతగా చేయాలని కూలీలతో మాట్లాడారు. ఆకుపాముల, కోదండరామాపురం, ముకుందాపురం నర్సరీ లను తనిఖీ చేసి కాలి బ్యాగ్ లలో విత్తనాలు పెట్టాలని ఆదేశించారు. ఖాళీ సంచులలో విత్తనాలు పెట్టాలని సూచనలు జారీచేశారు. ఆకుపాముల, ముకుందాపురం గ్రామ పంచాయితీ రికార్డులు పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, ఏపీఓ శైలజ, కార్యదర్శి నాగరాజు, ముత్తయ్య, కవిత, రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు జానకి సిబ్బంది పాల్గొన్నారు.


## ఏసీబీ దాడులతో ఉద్యోగస్తుల్లో కలవరం



కొత్తగూడెం టౌన్ మే 6 ( తెలంగాణ పత్రిక):ఇటీవల కాలంలో ఏసీబీ శాఖ అవినీతి అధికారులను పట్టుకోవడంతో ఉద్యోగస్తుల్లో కలవరం రేపుతుంది. ఆయా శాఖ డిపార్ట్మెంట్లో కొందరు అవినీతి అధికారులు లంచాలకు తెగబడడంతో ఫిర్యాదు మేరకు ఏసీబీ శాఖ దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. తాజాగా ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేస్తుండగా బాధితుల ఫిర్యాదు మేరకు మంగళవారం సింగరేణి మెయిన్ వర్క్షాప్ డ్రైవర్ అన్నబోయిన రాజేశ్వరరావును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని, మెడికల్ అన్ఫిట్ చేయిస్తానని, బదిలీలు చేయిస్తానని చెప్పి సుమారు రూ.50లక్షలు వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి. రాజేశ్వరరావుతో పాటు మరికొందరు కలిసి ఒక బృందంగా ఏర్పడి పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడినట్టు భద్రాద్రి జిల్లా కేంద్రంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ నేతృత్వంలో అధికారులు రాజేశ్వరరావును అరెస్ట్ చేశారు. ఈ అవినీతి వ్యవహారం తీరు భద్రాద్రి జిల్లా కేంద్రం సింగరేణి కోల్డ్ బెల్ట్ వ్యాప్తంగా చర్చనియాంశంగా మారింది.

## చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులను, మహిళా కమిషన్ సభ్యులుగా నియమించాలి

మునగాల –ప్రతినిధి, ఏప్రిల్ 6 (తెలంగాణ పత్రిక)తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులకు మహిళా కమిషనర్ సభ్యులుగా స్థానం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోనుగోటి రంగా ప్రభుత్వాన్ని కోరారు. గతంలో ఐలమ్మ జయంతి ఉత్సవాల సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ఐలమ్మ వారసురాలైన చిట్యాల శ్వేత ను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమిస్తానని హామీ ఇచ్చారని, నెలలు గడుస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నేటి వరకు నెరవేర్చకపోవడం రాష్ట్ర రజకుల మనోభావాలను దెబ్బతీసే లాగా ఉన్నదని, కావున తక్షణమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించండం, తెలంగాణ ఉద్యమంలో రజకార్లకు నిజాములకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి అసువులు బాసిన ఐలమ్మ కుటుంబానికి సీఎం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.



## దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి


### - సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి...- అధైర్యపడొద్దు అండగా ఉంటామని మామిడి రైతు మల్లయ్యను ఓదార్చిన సీపీఐ నాయకులు..

చిగురుమామిడి,మే06 (తెలంగాణ పత్రిక):మండలంలో వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి,గాగిరెడ్డిపల్లి గ్రామాలలో చెన్నవేణి మల్లయ్య అనే రైతు మామిడి తోటను,ఇందుర్తి గ్రామంలో చింతపూల నరేందర్ 15ఎకరాల వరి పంటను,సుందరగిరిలోని గంగు కుమార్ కు చెందిన ఇంటి రేకుల షెడ్డు కూలిపోయిన దాన్ని సీపీఐ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా మండలంలో ఈదురుగాలు,వడగండ్ల వానల వల్ల రైతుల పంటలు,తోటల పండ్లు,కాయలు నేలకొరిగి పోవడం మూలంగా అపారమైన నష్టం వాటిల్లిందని,ఎంతో కష్టపడి రైతులు పంటలను కాపాడుకుంటే అకాల వర్షం కురిసి అనేక మంది రైతులకు పంటల నష్టం కలిగిందనీ,వరి ధాన్యం తూకం వేసి తరలించడంలో సెంటర్ నిర్వాకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,యుద్ధ ప్రాతిపదికన తరలించాలని చెప్పారు.ఈదురు గాలులకు మామిడి తోటలకు ఉన్న కాయలు,పండ్లు నేల రాలయని దానివల్ల కూడా చాలా మంది రైతులు నష్టపోయారని,రాలిన కాయలు,పండ్లు అమ్మితే సరైన ధర లేక పెట్టిన పెట్టుబడులు కూడా రాక నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర బిసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని,ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న మామిడి



తోటలకు,మొక్కజొన్న కు,తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు, వ్యవసాయ అధికారులచే పంటలను,మామిడి తోటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ఎకరా మామిడి తోటకు 50వేలు,మొక్కజొన్న పంటకు 40వేలు వడ్లకు తగిన నష్టపరిహారం అందించాలని లక్ష్మారెడ్డి కోరారు.పంటల పరిశీలన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,సీపీఐ మండల సహాయ కార్యదర్శులు బూడిద సదాశివ,పైడిపల్లి వెంకటేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి గోలీ బాపు రెడ్డి,సుందరగిరి,గాగిరెడ్డి పల్లె గ్రామ శాఖ కార్యదర్శులు ఎలగందుల రాజు,మంద ఎల్లయ్య,మాజీ కార్యదర్శి తాళ్ళపెల్లి చంద్రయ్య,గందె కొమురయ్య,బుర్ర రాజయ్య గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ని కలిసి వినతి పత్రం అందించిన భారతీయ జనతా పార్టీ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ : 06 మే( తెలంగాణ పత్రిక)కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్రమంగా ఉంటున్న ఇతర దేశ ప్రజలు,పాకిస్థాన్,బంగ్లాదేశ్ మరియు రోహింగ్యాలను గుర్తించి తిరిగి వారి దేశాలకు పంపించాల్సిందిగా జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఇతర దేశస్తులను గుర్తించి వెంటనే వారి వారి ప్రాంతాలకు పంపించి దేశ రక్షణకు తోడ్పాటు ఇవ్వవలసిందిగా ఈ విషయాన్ని జిల్లాలో ప్రతి పౌరుడు స్పందించి ప్రభుత్వ అధికారులకు, పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్,జిల్లా జనరల్ సెక్రెటరీ చింతల చెరువు శ్రీను,రాష్ట ఎస్సీ మోర్చా నాయకులు రంజిత్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ శీలం విద్యాసాగర్, పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ రాపాక రమేష్,రూరల్ అధ్యక్షుడు క్రాంతి, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, బిజెపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి గోపి, కృష్ణారెడ్డి, గుంపుల మహేష్, సతీష్,జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్ యాదవ్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ గా భాధ్యతలు చేపట్టిన ఎం.కృష్ణ మోహన్



దుబ్బాక ప్రతినిధి, మే06(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం రాయపోల్ మండల తహశిల్దార్ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ బదిలీపై కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగానికి బదిలీపై వెళ్లారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో భూసేకరణ విభాగంలో సూపరిడెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఎం.కృష్ణ మోహన్ రాయపోల్ నూతన తహశిల్దార్ గా బదిలీపై వచ్చారు. మంగళవారం రాయపోల్ తహశిల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది తహశిల్దార్ కృష్ణ మోహన్ కు స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేసి రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానన్నారు. అలాగే నేటివరకు పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పై అధికారుల సహకారంతోటి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తనన్నారు. ఎలాంటి సమస్యలు పెండింగ్ లేకుండా భూముల రిజిస్ట్రేషన్, విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రైతులకు పట్టా పాసు పుస్తకాలు ఏలాంటి పనులన్నీ వెంట వెంటనే పూర్తి చేస్తామన్నారు. అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. రైతులకు ప్రజలకు జవాబుదారీ తనంగా ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భాను ప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ నాగరాజ్, సిబ్బంది అంబదాస్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆది చేయుత



భీమారం తెలంగాణ పత్రిక మే 6భీమరం మండల కేంద్రంలో పర్యటన లో ఉన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం పాల్గొన్నారు ఆ కార్యక్రమంలో చిలువేరి జమున–శంకర్ ఇరువురు భార్యాభర్తలకు పక్షవాతం రావడంతో ఆది శ్రీనివాస్ కి స్వయంగా తమ యొక్క బాధను తెలపడంతో వెంటనే స్పందించి వారి కుటుంబానికి క్వింటాల్ బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందజేయాలని స్థానిక నాయకులను ఆదేశించడంతో వెంటనే వారి కుటుంబానికి నిత్యవసరకులు బియ్యం నూనె పప్పు సామాగ్రి అందజేశారు స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ సమస్య చెప్పగానే స్పందించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి భార్య భర్తలు ,గ్రామస్తులు నాయకులు పలువురు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బక్కురి నరేష్ చెక్కపల్లి సంజీవ్, చెక్కపెల్లి మహేష్, సుధీర్, శంకర్, మాజీ సర్పంచ్ చిలివేరి నర్సయ్యా, తదితరులు పాల్గొన్నారు

## పిడుగుపాటుతో రెండు పాడి గేదెలు మృతి



చిన్నకోడూరు, మే06, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో పిడుగు పాటుకు రెండు పాడి గేదెలు మృతి చెందాయి. సోమవారం రాత్రి ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షం కురిసింది. గ్రామానికి చెందిన రైతు బొస్సే చంద్రం యెక్క రెండు గేదెలు పిడుగుపాటుతో అక్కడికక్కడే మృతి చెందాయి. తనకున్న రెండు గేదెలు మరణించడతో ఒక లక్షా యాభై వేల రూపాయల నష్టం వాటిల్లిందని బాధితులు బోరున విలపిస్తు గోడు వెళ్ళబోసు కున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ బాధితుడిని పరామార్శించి ఓదార్చారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

చిన్నకోడూరు, మే 06,(తెలంగాణ పత్రిక):చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో గత పది రోజుల క్రితం నాయకపు మణెమ్మ అనే వృద్ధురాలు మరణించింది. రామంచ గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఈ విషయాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన హరీష్ రావు మృతురాలి కుటుంబానికి రూ.5000 వేలు ఆర్థిక సహాయం కింద అందజేసేందుకు పంపించారు. హరీష్ రావు సూచన మేరకు మంగళవారం మృతురాలి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ పేరబోయిన శ్రీకాంత్ యాదవ్, కొమ్ము యాదగిరి, పాతూరి రాంరెడ్డి, రామచంద్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఐకాన్ అవార్డులు ప్రధానం

## - శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ - సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల-అవార్డు అందుకున్న విమలక్కసీ.యల్.యాదగిరి



సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 06 తెలంగాణ పత్రిక :గద్దరన్న ప్రపంచ చరిత్రలో నిలిచి పోయారని అతని జీవిత మంతాప్రజలతోనే గడిపాడని అని తెలంగాణ శాసన సభపతి గడ్డం ప్రసాద్ అన్నారు.సాయి అ లేఖ్య సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యం లో గద్దర్ ఐకాన్ అవార్డ్స్,2025 ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ సేవలను గుర్తించి నంది అవార్డుల స్థానంలో గద్దర్ పేరుమీద అవార్డులను అందజేస్తారని స్పీకర్ గుర్తు చేశారు. అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం మా నాన్నను గుర్తించి సినిమా కథలకు,నటి,నటులకు,పాటల రచయితలకు, డైరక్టర్స్ కుగద్దర్ అవార్డుల పేరున గొప్ప కార్యక్రమ%శీ% చేపట్టడం హర్ష నియమన్నారు. అనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఇంతమం ది కళాకారులను గుర్తించి వెతికె తీయడం హర్షించదగ్గ విషయం అన్నారు.. సాయి అ లేఖ్య సాంస్కృతిక సేవ సంస్థ ఆధ్వర్యం లో గద్దర్ ఐకాన్ అవార్డ్స్ 2025 ప్రధా నోత్సవ కార్యక్రమం లో పాల్గొని గొప్పగా ప్రసంగించారు. కవులు, రచయితలు,గా యకులు,సోషల్ వర్కర్స్,కళా కారులకు 39 మందికి గద్దర్ ఐకాన్ 2025 అవా ర్డ్స్ గ్రహీతలు వరంగల్ శ్రీనివాస్, విమల అక్క,దరువు అంజన్న,అంతడుపుల నాగరాజు, సీ.యల్.యాదగిరి, బాబ్జి,మోహన్ బైరాగి, నల్లమల మురళి,గోపాల్,వెంకటచారి, ఆకునూరి దేవయ్య,రేలారే గంగా,కొదారిశ్రీను, అభినయ శ్రీనివాస్,గద్దర్ సాంబన్న,డోలక్ విజయ్,డప్పు స్వామి అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల వేణుగోపాలచారి,పట్నం మహేందర్ రెడ్డి, టూరిజంశాఖ చైర్మన్ పాటోళ్ల రమేశ్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా,విమలక్క తదితరులు పాల్గొన్నారు..

## ధాన్యం కొనుగోలులో రాష్ట్రంలో 2 వ స్థానం నల్లగొండ

# చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 6:రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రబీ ధాన్యం కొనుగోలులో భాగంగా ఇప్పటివరకు నల్గొండ జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, నిజామాబాద్ తర్వాత అత్యధికంగా ధాన్యం కొనుగోలు చేసిన జిల్లాలలో నల్గొండ రెండవదని తెలిపారు. వర్షం వచ్చినప్పటికి రైతులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, వారం రోజుల్లో జిల్లాలో ధాన్యం కొనుగోలును పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం కొప్పోలు, గుర్రంపోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇక్కడ లారీల సమస్య ఉత్పన్నమైందని తెలుసుకొని తక్షణమే ఈ రెండు కేంద్రాలకు వెళ్లి సమస్య పై అక్కడి రైతులు, స్థానికులతో మాట్లాడారు. లారీల సమస్య లేకుండా లారీలను ఎప్పటికప్పుడు పంపించే ఏర్పాటు చేస్తామని అన్నారు. ఒకే మిల్లుకు నాలుగైదు లారీలు పంపించకుండా ఆ పరిధిలో ఉన్న అన్ని మిల్లులకు ఒక్కో లారీ పంపించాలని, అప్పుడే ధాన్యాన్ని వెంట వెంటనే దించుకోవడం కొనుగోలు కేంద్రాలనుండి పంపించడం సులభం అవుతుందని, లేదంటే ఒకే మిల్లుకు పంపించినట్లయితే దిగుమతి చేసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. ఒకవేళ కేటాయించిన లారీలు సరిపోకపోతే అదనంగా స్థానికంగా లారీలను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ శ్రీనివాసులు ఆమె ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ట్రాన్స్పోర్ట్ సమస్య, మిల్లర్ల సమస్య రాకూడదని ఆదేశించారు. దాన్యం కొనుగోలులో ఇబ్బంది కాకుండా ఎప్పటికప్పుడు



ప్రతిరోజు టెలికాన్ఫరెన్సు ద్వారా తాను సమీక్షించడమే కాకుండా, మిల్లర్లతో సమావేశాలు నిర్వహించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేస్తున్నామని, ఏ మిల్లుకు ఎంత దాన్యం అవసరమో పరిశీలించి పంపించడం జరుగుతున్నదని స్పష్టం చేశారు . ఇతర ప్రాంతాల నుండి దళారీలు ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తున్నామని, అలాగే ఎవరైనా మిల్లర్లు కావాలని ఇబ్బందులు పెట్టినట్లయితే వారి పై చర్య తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరిస్తున్నామని, తనతోపాటు, పౌర సరఫరాల అధికారులు, ఇన్చార్జి రెవెన్యూ ఆదనపు కలెక్టర్ ప్రతిరోజు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, రెవెన్యూ అదనపు ఇన్చార్జి కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ హరీష్, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, గుర్రంపాడ్ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. కాగా కొప్పోలు, గుర్రంపోడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా నిర్వహిస్తుండగా, రికార్డుల నిర్వహణ ,తేమ అన్ని సక్రమంగా ఉండడం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## పాకిస్తాన్, బాంగ్లాదేశ్ ప్రజలను

# గుర్తించి వారి దేశాలకు పంపించండి

### భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 06 మే( తెలంగాణ పత్రిక) కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్రమంగా ఉంటున్న ఇతర దేశ ప్రజలు,పాకిస్థాన్,బంగ్లాదేశ్ మరియు రోహింగ్యాలను గుర్తించి తిరిగి వారి దేశాలకు పంపించాల్సిందిగా జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఇతర దేశస్తులను గుర్తించి వెంటనే వారి వారి ప్రాంతాలకు పంపించి దేశ రక్షణకు తోడ్పాటు ఇవ్వవలసిందిగా ఈ విషయాన్ని జిల్లాలో ప్రతి పౌరుడు స్పందించి ప్రభుత్వ అధికారులకు, పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పైడిపాటి రవీందర్,జిల్లా జనరల్ సెక్రెటరీ చింతల చెరువు శ్రీను,రాష్ట ఎస్సీ మోర్చా నాయకులు రంజిత్, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ శీలం విద్యాసాగర్, పాల్వంచ టౌన్ ప్రెసిడెంట్ రాపాక రమేష్,రూరల్ అధ్యక్షుడు క్రాంతి, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్, బిజెపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి గోపి, కృష్ణారెడ్డి, గుంపుల మహేష్, సతీష్,జిల్లా నాయకులు గొడుగు శ్రీధర్ యాదవ్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక పథకాల

# అమలు సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యం

### మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, మే 06, (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డిపేదింటి పెద్దగా ఆదుకుంటూ ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ తో కలిసి గజ్వేల్ సమీకృత భవనంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసి అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చొరవతో, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో గజ్వేల్ నియోజకవర్గంలో పంపిణీకి సిద్ధంగా ఉన్న 800 లకు పైగా కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను యుద్ధ ప్రాతిపదికన లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అయితే చెక్కుల గడువు దగ్గర పడుతున్నందున వెంటనే లబ్ధిదారులు తమ ఖాతాలలో జమ చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ రోజుల్లో పేదింటి ఆడపిల్ల పెళ్లి చేయడం ఎంతో కష్టం కాగా, దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆడపడుచు కానుకగా కళ్యాణ లక్ష్మి నిధులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరీ చేస్తుండగా, ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పేదలు సద్వినియోగం చేసుకొని ప్రయోజనం



పొందాలని చెప్పారు. గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ పంట రుణమాఫీ, కుల గణన, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, భూభారతి తదితర చారిత్రాత్మక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రవీణ్, శ్రావణ్, సుఖేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదగిరి, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, సమీర్, నేతలు జహీర్, జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, అజహర్, జాకీర్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను కించపరిచేలా మాట్లాడవద్దు

# బోనసులు, జీతాలు పెంచాలని అడగట్లే

### -సీఎం వ్యాఖ్యలు విచారకరం.. -టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్, ఆడిట్ కన్వీనర్ సముద్రాల శేషగిరిరావు

పాలకుర్తి,మే06 (తెలంగాణ పత్రిక):ఉద్యోగులు బోనసులు అడగడం లేదు సంక్షేమ పథకాలను నిలిపివేసి జీతాలు పెంచమని అడగడం లేదు న్యాయంగా రావలసిన డిఏలు ప్రకటించాలని దాచుకున్న జిపిఎఫ్ జిఎల్ఐసి నగదును అవసరాలకు ఇవ్వాలని మాత్రమే అడుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగులను పల్చన చేసేలా మాట్లాడడం సరికాదు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు వారికి రావలసిన నగదు ప్రయోజనాల కోసం 16 మాసాలుగా ఎదురుచూస్తున్నారు. తమ సర్వీస్ కాలంలో దాచుకున్న డబ్బులు మాత్రమే అడుగుతున్నారు. ఇలాంటివి ఈ ఆర్థిక సంవత్సరంలో పరిష్కరిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట మార్చి ప్రజల్లో ఉద్యోగులను పలుచన చేయడం విచారకరం. ముఖ్యమంత్రి హెూదాలో ఉండి చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కరించాలి తప్ప కుటుంబం అంటూనే బజారున పడేయడం సమంజసం కాదు. అక్టోబర్ 24 ఐకాసా ప్రతినిధులతో సమావేశమైన సీఎం మూడు గంటల పాటు ఉద్యోగుల సమస్యలను ఓపిగ్గా విన్నారు. ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ సంఘ ఉప సంఘాన్ని నియమిస్తామని చెప్పారు ఆరు నెలలు గడిచిన గంట సమయం ఇచ్చి క్యాబినెట్ సబ్ కమిటీ గాని, ప్రభుత్వ గాని సమస్యలపై చర్చించింది లేదు. ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే క్యాబినెట్ సబ్ కమిటీ లేదా ముఖ్యమంత్రి ఐకాస ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి.



## విద్యతోపాటు జాతీయ భావజాలం అలవర్చుకోవాలి..!

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతులు ముగింపు.

హుస్నాబాద్ ప్రతినిధి, మే 6 (తెలంగాణ పత్రిక)అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ )ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమం స్థానిక ఆల్ఫోర్స్ పాఠశాలలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ పాల్గొని మాట్లాడుతూ ఏబీవీపీ ఆందోళన కార్యక్రమాలే కాకుండా నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యారంగంలోని ప్రతి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపుతూ విద్యార్థి పరిషత్ విద్యార్థుల శ్రేయస్సు కోసం పని చేస్తూ నిరంతరం దేశ సమున్నది కోసం విద్యార్థుల శ్రేయస్సు కోసం ముందుండే ఏకైక ఆర్గనైజేషన్ ఏబీవీపీ అని అలాగే స్వతంత్ర సమరయోధుల త్యాగాలను నిత్యం స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో విద్యార్థి పరిషత్ విద్యార్థులకు జాతీయ భావాలను నింపుతూ కేవలం ఏబీవీపీ ఆందోళన కార్యక్రమాలే కాకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రపంచంలోనే దేశభక్తి విద్యారంగ శ్రేయస్సు కలిగిన అతిపెద్ద విద్యార్థి సంస్థ విద్యార్థి పరిషత్ గా మన ముందు ఉంది. మనమందరం కూడా ఈ దేశం కోసం పనిచేసినటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ అలాంటి విలువలతో సమాజం కోసం మనందరం కూడా మన వంతు సహాయం చేస్తూ పనిచేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ తరగతుల విద్యార్థులు అందరూ కూడా




భవిష్యత్తులో అత్యుత్తమ కళాశాలలో చేరి మీ భవిష్యత్తులో ఎదగాలని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పాలిసెట్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య, మెదక్, సిద్దిపేట జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మీపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకేష్, పాలిసెట్ కన్వీనర్ చరణ్, నగర ఉపాధ్యక్షులు రాజేష్, రాజు, కళాశాల కార్యదర్శి అంజి, వంశీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మె తాత్కాలిక వాయిదా

### ఏఐటీయూసీ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్

పెద్దపల్లి, ప్రతినిధి మే 06 ( తెలంగాణ పత్రిక ) తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏడవ తేదిన తలపెట్టిన ఆర్టీసీ కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ స్పష్టం చేశారు కడారి సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ జేఎసి నాయకులతో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలం కావడం వల్ల ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల అవగాహనకు ముగ్గురు ఐఏఎస్ అధికారులతో త్రిసభ్య కమిటీ ఐఏఎస్ త్రిసభ్య కమిటీలో 1. నవీన్ మిత్తల్ 2.లోకేష్ కుమార్ 3. కృష్ణ భాస్కర్ లతో 3 సభ్య కమిటీ ఏర్పాటు చేసి వారంలోగా నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యోగ భద్రత,ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం,ఆర్టీసీ కార్మికుల వేతన సవరణ,ఆర్టీసీ కార్మికుల కారుణ్య నియామకాలు ప్రభుత్వమే విద్యుత్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి ఇచ్చేలా



చర్యలు ఆర్టీసీ పరిరక్షణ తదితర సమస్యల పట్ల ఒక నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి వారంలోగా వివరణ ఇవ్వాలనితెలిపారని అన్నారు. తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కడారి సునీల్ స్పష్టం చేశారు.

# రైతుల కంట కన్నీరు కాంగ్రెస్ కు కనబడటం లేదా??

### - ప్రశ్నించిన రైతులపై కేసులు పెడతారా,??- అధికారులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి కొనుగోలు పూర్తి చేయాలి- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 6 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సందర్శించారు రైతులు వారి బాధలను సంజయ్ కుమార్ కు చెప్పుకుంటూ సారూ అప్పు పుడతలేదు మా రైతులకు పిల్లనిస్తలేరు మాగోస వర్ణణాతీతం వంట దిగుబడి తగ్గింది అమ్ముకుందామంటే కొనే దిక్కులేదు వానొస్తే టార్పాలిన్ కూడా ఇయ్యడం లేదు క్వింటాలుకు 5 కిలోలు కోత పెడుతున్నారు బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కోసం పైసలన్నీ మిత్తీతోసహా కేంద్రమే ఇస్తోంది కదా మరి వడ్ల కొనడానికి ఎందుకింత జాప్యం చేస్తున్నారు 20 రోజులైనా వడ్ల పైసలియ్యకపోతే రైతులెట్లా బతకాలే రైతుల కంట కన్నీరు కనబడటం లేదా గుండె రోదన వినబడటం లేదా ప్రశ్నించిన రైతులపై కేసులు పెడతారా వడ్ల కొనుగోలులోనూ రాజకీయ జోక్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువైంది



యుద్ధ ప్రాతిపదికన వడ్లను కొనుగోలు చేయాల్సిందే తక్షణమే వడ్ల పైసలన్నీ రైతుల ఖాతాల్లో జమ చేయాలి అధికారులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి కొనుగోళ్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు

## పాలిటెక్నిక్ మైదానంలో ప్రారంభమైన ఎగ్జిబిషన్

## వేసవిలో జిల్లా ప్రజలకు చిన్నారులకు ఆహ్లాద కరమైన స్థలం





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక) మే:-642వ వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో ప్రారంభించారు. వేసవిలో జిల్లా, నగర ప్రజలకు సాయంకాలం ఈ ఎగ్జిబిషన్ ఆహ్లాదకరమైన స్థలంగా ఉంటుంది. ఈ ప్రదర్శనలో వినోద ఉద్యానవనం, వివిధ వ్యాపారులు, వ్యాపారవేత్తల స్టాళ్లు, విభిన్న వంటకాలను అందించే ఫుడ్ కోర్టు వంటి అనేక ఆకర్షణలు ఉన్నాయనీ ఈ ప్రదర్శనలో అమ్యూజ్మెంట్ వీల్,కొలంబస్,వివిధ ఉన్నాయని,అదేవిధంగా రకాలపార్క్ జాయింట్ వస్తువులు ఉన్నాయని అదేవిధంగాబట్టలు, దుస్తుల సామాగ్రి, ఫ్యాన్సీ వస్తువులను విక్రయించే వ్యాపారులు మరియు వ్యాపారాల నుండి స్టాళ్లు. ఉత్తర, దక్షిణ భారత వంటకాలు,చాట్లతో కూడిన ఫుడ్ కోర్టు, పాపడ్ మరియు రసం. వేసవిలో పిల్లలకు పెద్దలకు ఈ ప్రదర్శన ఒక మంచి ఆహ్లాదకరమైన స్థలంగా ఉంటుందని వాహనా లకు పార్కింగ్ కోసం ఎగ్జిబిషన్ ముందు భాగంలో ప్రత్యేకమైన స్థలం ఏర్పాటు చేశామని జిల్లా,నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సొసైటీ సభ్యులు కోరారు.

# గురువు చంద్రబాబు, విశ్వ గురు మోడీ డైరెక్షన్, రేవంత్ యాక్షన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (నవీన్) (తెలంగాణ పత్రిక)మే:-6: ఆయనది టీడీపీ వారసత్వం, బీజేపీ జవసత్వం తెలంగాణను అస్థిరపర్చే కుట్రలో భాగమే రేవంత్ "దివాలా " కామెంట్స్ తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ఒక ప్లాన్ ప్రకారమే డ్యామేజ్ పచ్చని తెలంగాణను ఈటు బుచ్చే దుష్టపన్నాగం హైదరాబాద్ కొచ్చే పెట్టుబడులు అమరావతికి మళ్లించే స్కెచ్ కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ.3.17లక్షల కోట్లే రూ. 7లక్షల కోట్లు అని కాంగ్రెస్ దుష్ప్రచారం పదహారు నెలల్లోనే రేవంత్ సర్కారు అప్పు తెచ్చిన రూ.లక్ష కోట్లు ఏమయ్యాయి ఏదైనా కొత్త ప్రాజెక్టు కట్టారా?, ఒక్క సంక్షేమ పథకాన్నైనా చేపట్టారా? ఏ ఒక్క వర్గం ప్రజల కన్నీటినైనా తుడిచారా? తెచ్చిన అప్పులతో ముఖ్యమంత్రి, మంత్రుల దుబారా ఖర్చులు డిల్లీ చుట్టూ ప్రదక్షిణలు, విదేశీ విహారాల్లో సీఎం, హెలీక్యాప్టర్ లేకుండా అడు గేయని మంత్రులు అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసారు. కేసీఆర్ పాలనలో పెరిగిన ఆదాయాలు మీ ప్రభుత్వం రాగానే ఎందుకు తగ్గాయి? అప్పుడు పరుగులు పెట్టిన పథకాలు ఇప్పుడెందుకు పడకేశాయి. ఇది మీ చేతకాని పాలనకు పరాకాష్ట కాదా? తప్పులు చేసేవారికి అప్పులెవరిస్తారు? మీ మంత్రులు,అధికారులు చెప్పులెత్తుకెళ్లే దొంగలా? ఇది తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం కాదా?ఇది ఆర్థిక మంత్రి భట్టిని వట్టి విక్రమార్కుడిని చేసే యత్నంలా ఉంది ఎన్నికల హామీలకు శాశ్వత సమాధిఅధికారం కోసం ఉద్యోగులను ఉసిగొల్పి ఇప్పుడు కసి తీర్చుకుంటారా? ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం ప్రగతి?, మిమ్మల్ని నమ్మిన ప్రజల గతి? అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ నుంచి సోనియా మ్యామ్ వరకూ కాంగ్రెస్ అబద్దాల డంప్, అవినీతి కంపు కాంగ్రెస్ కుట్రలు,కుతంత్రాల పాలన సాగనివ్వం కేసీఆర్ తోనే తెలంగాణ భవితవ్యం, కాంగ్రెస్ ను తరిమికొట్టడం ప్రజల కర్తవ్యం బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గురువు చంద్రబాబు, విశ్వ గురు మోడీ డైరెక్షన్ లో రేవంత్ యాక్షన్ అని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డిది టీడీపీ వారసత్వం, బీజేపీ జవసత్వం అని ఆయన మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. తెలంగాణను అస్థిరపర్చే కుట్రలో భాగమే రేవంత్ రాష్ట్రం ఆర్థికంగా"దివాలా " తీసిందని తప్పుడు కామెంట్స్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను ఒక ప్లాన్ ప్రకారమే డ్యామేజ్ చేస్తున్నారని, రేవంత్ ది పచ్చని తెలంగాణను ఈటు బుచ్చే దుష్టపన్నాగమని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. హైదరాబాద్ కొచ్చే పెట్టుబడులు అమరావతికి మళ్లించేందుకు చంద్రబాబు రేవంత్ ద్వారా స్కెచ్ వేశారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పు కేవలం రూ.3.17 లక్షల కోట్లు మాత్రమేనని ఆయన తెలిపారు. కానీ తన పదేండ్ల కాలంలో కేసీఆర్ రూ. 7 లక్షల కోట్లు అప్పు చేశారని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని ఆయన మండిపడ్డారు.కేసీఆర్ రూ.3.17 లక్షలకోట్ల అప్పు చేసి తెలంగాణను పునర్నిర్మించారన్నది జగమెరిగిన సత్యం అని జీవన్ రెడ్డి పునరుద్ఘాటించారు.జీఎస్డీపీలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ముందుచూపు పాలనతో సంపద పెంచి ప్రజలకు పంచిపెట్టారని ఆయన గుర్తు చేస్తూ ఇవన్నీ రిజర్వ్ బ్యాంక్ నివేదికలో పొందుపర్చిన అక్షర సత్యాలని తెలిపారు.సమైక్య పాలన వారసత్వంగా వచ్చిన రుణం రూ.72,658 కోట్లు కాగా తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ హయాంలో రూ.3 లక్షలకోట్లు కలిపి మొత్తం రూ. 3.87 లక్షల కోట్ల రుణంతో మూడు రెట్లు అంటే రూ.30 లక్షల కోట్లకు పైగా సంపద సృష్టించిన ఘనత కేసీఆర్ సర్కార్దని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో గణనీయంగా పెరిగిన తెలంగాణ ఆదాయం వల్ల అన్ని రంగాలు బలోపేతమై ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని ఆయన చెప్పారు. అదే అధికారులు, అదే యంత్రాంగం అని, ప్రభుత్వం మారగానే ఆదాయాలు ఎందుకు పాతాళంలోకి పడిపోయాయని ఆయన నిలదీశారు. కేసీఆర్ పాలనలో పెరిగిన ఆదాయాలు మీ ప్రభుత్వం రాగానే ఎందుకు తగ్గాయి?. అప్పుడు పరుగులు పెట్టిన అభివృద్ధి , సంక్షేమ పథకాలు ఇప్పుడెందుకు పడకేశాయి. ఇది మీ చేతకాని పాలనకు పరాకాష్ట కాదా? అని జీవన్ రెడ్డి మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన పదహారు నెలల కాలంలోనే ఏడాదిలోనే రూ. లక్ష కోట్లకు పైగా అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కకొత్త ప్రాజెక్టు కూడా నిర్మించలేదని, తట్టెడు మట్టి ఇటు తీసి అటు పోసిన దాఖలాలు లేవని, ఒక్క కొత్త సంక్షేమ పథకం అమలు చేసిన పాపానపోలేదని ఆయన విమర్శించారు. ఆ లక్ష కోట్ల అప్పులు ఏమయ్యాయి?. ఏ ఒక్క వర్గం ప్రజల కన్నీటినైనా తుడిచారా?. తెచ్చిన అప్పులు ముఖ్యమంత్రి, మంత్రుల దుబారా ఖర్చులకే సరిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసారు. డిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడంలో, విదేశీ విహారాల్లో సీఎం రేవంత్ మునిగితేలుతున్నారు. హెలీక్యాప్టర్ లేకుండా మంత్రులు అడుగుదీసి అడుగేయడం లేదు. అందాలపోటీల పేరుతో కోట్లు తగలేస్తున్నారు అని ఆయన దుయ్యబట్టారు. తప్పులు చేసేవారికి అప్పులెవరిస్తారని ప్రశ్నించారు. "మీ మంత్రులు,అధికారులు చెప్పులెత్తుకెళ్లే దొంగలా?. ఇది తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం కాదా?. ఇది ఆర్థిక మంత్రి భట్టిని వట్టి విక్రమార్కుడిని చేసే యత్నంలా ఉంది. ఎన్నికల హామీలకు శాశ్వత సమాధి చేసింద్రు. అధికారం కోసం ఎన్నికల సమయంలో ఉద్యోగులను ఉసిగొల్పి ఇప్పుడు కసి తీర్చు కుంటారా?.ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం ప్రగతి?. మిమ్మల్ని నమ్మిన ప్రజల గతి అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ది గోబెల్స్ వారసత్వం, విదేశీ పౌరసత్వమని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ను స్థాపించిన ఇంగ్లాండ్ కు చెందిన అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ నుంచి ఇటలీ కి చెందిన సోనియా మ్యామ్ వరకూ ఆ పార్టీ అబద్దాల డంప్, అవినీతి కంపు అని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ది అధికార యావ, అవినీతి తోవ అని ఆయన ఆయన ధ్వజమెత్తారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర భవితవ్యమని, దుష్టకాంగ్రెస్ ను తరిమికొట్టడమే ప్రజల కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి మసిబూసి అప్పును భూతద్దంలో చూపిస్తున్న కాంగ్రెస్ కుట్రలు, కుతంత్రాల పాలన సాగనివ్వమని జీవన్ రెడ్డి హెచ్చరించారు

## బాల వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి




డోర్నకల్ మే 06(తెలంగాణ పత్రిక)బాల వికాస సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో అమెజాన్ కంపెనీ వారు అందించిన వీల్ చైర్స్ ను బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ కాళ్లు లేక పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న రెండు గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు వీల్చైర్స్ అందించినట్లు ఆమె తెలిపారు. బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ సహా కోఆర్డినేటర్ జుజారి ఉపేంద్ర, మూడు వినోద, రాజబాబు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు సంత పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చలి వేంద్రాల ఏర్పాటు




వనపర్తి జిల్లా పెబ్బేరు 06 మే ( తెలంగాణ పత్రిక)పెబ్బేరు పట్టణానికి వివిధ గ్రామాల నుండి సొంత పనులు వ్యాపారాల నిమిత్త%శీ% వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి మున్సిపల్ కమిషనర్ సూచన మేరకు పెబ్బేరు సంత పరిరక్షణ సమితి శ్రీ వేణుగోపాల స్వామి భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ వేసవి కాలము చలివేంద్రాలను ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు పట్టణం మూడు ప్రధాన కూడళ్లలో బస్టాండు,సుభాష్ చౌరస్తా, కొల్లాపూర్ ఖమాన్ చౌరస్తా యందు ఇట్టి చలివేంద్రాలను మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,సంత కాంట్రాక్టర్లు,సంత సభ్యులు అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు పాల్గొని ప్రారంభించారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలిసిపిఐ(ఎం)



డోర్నకల్ మే 06(తెలంగాణ పత్రిక)అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ ( ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సిపిఐ (ఎం) మండల కమిటీ సమావేశం జరిగింది . ఈ సమావేశానికి వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా నాయకులు గునుగంటి మోహన్, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య, మండల కమిటీ సభ్యులు కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, దొంతు మమత, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మే 6లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నిమ్మల పాండురంగరావు ఆర్థిక సహకారంతో ఈరోజు పేదలకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి పాల్గొని మాట్లాడుతూ,"పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సేవలందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుండే సంస్థ. అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ సేవలు అందించేందుకు క్లబ్ సభ్యులంతా తమ తోడ్పాటును అందించాలి, అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ చల్ల ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, పూర్వ అధ్యక్షులు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్,లయన్స్ క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, కీత కనకయ్య, ఉప్పల లక్ష్మారెడ్డి, చిలక రాజు శ్రీను, లాయర్ విశ్వనాథం, తక్కెళ్ళపల్లి నాగార్జున, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

మునగాల - ప్రతినిధి, మే 6, (తెలంగాణ పత్రిక)రాజ్యాంగ విలువల పై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజా స్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ పిలుపు నిచ్చిన జై బాపు జై బీమ్ జై సంవిధాన్ ప్రోగ్రామ్ లో భాగంగా మంగళవారం మునగాల మండలం ఈదుల వాగు తండా, నేలమర్రి, వెంకటరామపురం, తాడ్వాయి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించడం జరిగింది. తాడువాయి గ్రామంలో ప్రజలతో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేయించారు. అందులో భాగంగా వారు మాట్లాడుతూ ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జై బాపు- జై బీమ్ - జై సంవిధాన్ ప్రోగ్రామ్ ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లపెల్లి వెంకటేశ్వర్లు, మునగల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లా అధికార ప్రతినిధి మాతంగి బసవయ్య గారు కోదాడ




మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కిసాన్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, మండల అధికార ప్రతినిధి వే ణపల్లి వీరబాబు, కాలే సామిల్, మట్టయ్య అధ్యక్షుడు గోపి యూత్ కాంగ్రెస్ నాయకులు కోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చికాకు అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం




మునగాల - ప్రతినిధి, మే 6, (తెలంగాణ పత్రిక)అమెరికా దేశంలోని చికాగో నగరంలోని కార్మికులు అందించిన ఎర్రజెండా చేతబూని వారి స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి డి రవి అన్నారు. మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో మేడే వారోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మేడే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో పనిగంటల తగ్గింపు కోసం కార్మికులు ఉద్యమాలను నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు ముక్కలు కాల్పులు జరపటంతో అమరులైన కార్మికులు తమనెత్తిరిమడుగుల్లో నుంచి ఎర్రజెండాను తీసి కార్మికులకు అండగా ఎర్రజెండా ఉంటుందని అన్నారు ఆనాటి నుండి నీటి వరకు చికాగో అందులో అందించిన స్ఫూర్తితో మేడే వారోత్సవాలు గ్రామ గ్రామాన వాడ వాడన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మావోయిస్టుల పేరుతో అడువుల్లోని సంపదను దోచుకు వెళ్లడం కోసం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక పేదలను ఆదివాసీలను మావోయిస్టులు చిత్రం హతమారుస్తూ అనేక కుట్రలు పండుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ వ్యాపార స్వలాభం కోసం కక్కుర్తి రాజకీయాలు చేస్తూ మతం పేరుతో ప్రజలను రెచ్చగొడుతూ కాలం వెల్లదీస్తుందని వారు అన్నారు. బిజెపికి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు, ప్రజాస్వామికవాదులు వారి విధానాలను తిపికొట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల్లో చాలా భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు యల్లవుల సైదులు, గ్రామ సెల్ కార్యదర్శిలు సైదా, వీరబోయిన బాలయ్య, నాయకులు యల్లవుల శివ, వట్టేపు కోటయ్య, పొన్నం బ్రహ్మం, కోటయ్య, కీట్టయ్య, వీరయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ.!

**- ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదు- ఎంపికైన వారి జాబితాను గ్రామాలలో ప్రదర్శించబడుతుంది.- పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి.**

హుస్నాబాద్ ప్రతినిధి, మే 6 (తెలంగాణ పత్రిక) గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని దీనిలో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండబోదని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం హుస్నాబాద్ నియోజకవర్గం కు ఎన్ని డబుల్ బెడ్ రూం లు ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.మంగళవారం హుస్నాబాద్ మంత్రి కార్యాలయం నుండి విలేకరులకు ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇళ్లు లేని ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని అవినీతి కి తావులేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మంత్రి అన్నారు ఎంపిక చేసిన జాబితాను గ్రామాల్లో ప్రదర్శించబడుతుందని అభ్యంతరాలు ఉంటే గ్రామాల్లో చెప్పండనిఇందిరమ్మ ఇళ్లు అనర్హులకు ఇచ్చినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండవ ఏడాది కి సంబంధించి 3500 ఇల్లు ఇస్తున్నాం రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ



ప్రారంభం అవుతుందని డబుల్ బెడ్ రూం ఇవ్వని వారు ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు పొందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అకాల వర్షం - అపారనష్టం



గుండాల, తెలంగాణ పత్రిక:: గుండాల మండల వ్యాప్తంగా సోమవారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురాగా అకాల వర్షానికి చేతికి అందిన పంట తడిసి ముద్దయి మండల కేంద్రంలోని రామసముద్రం చెరువులోకి కొట్టుకుపోగా మరి కొంతమంది రైతుల ధాన్యం తడిసి ముద్ద అవడంతో చేసేదేమీ లేక తలలు పట్టుకుంటున్నారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,రంగు మారిన, తాలుతేమా అంటూ తేడా లేకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని మండల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య



నర్సంపేట మే 06 (తెలంగాణ పత్రిక) మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందు మృతి చెందాడు. ఈ సంఘటన దుగ్గొండి మండలంలోని గోపాలపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై నీలోజు వెంక టేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం దుగ్గొండి మండలంలోని గోపాలపురం' గ్రామానికి చెందిన సర్వు రవి (40) యువకుడు వరంగల్ కరీంబాద్ కు చెందిన రజితతో 16 సంవత్సరాల క్రితం పెళ్ళికాగా ఇద్దరు ఆడపిల్లలు అమృత,ఐశ్వర్య జన్మించారు. వారిని వరంగల్ లో చదివించాలని భార్య పట్టుబట్టింది. భర్త రవి అందుకు ఒప్పుకోలేదు. దీంతో ఆమె ఇద్దరు పిల్లలతో కలిసి వరంగల్ లో ఉంటూ చదివించుకుంటున్నది. రవి వరంగల్ కు వెళ్లలేక ఇంటి వద్దనే ఉంటూ మన మనస్థాపానికి గురిచెందాడు.ఈ నెల 4 న ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగు మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన గ్రామస్తుల కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజియంకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందగా తల్లి కొమరమ్మ ఫిర్యాదు మేరకు శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## పాకిస్తాన్ దేశస్థులు దేశం వదిలి వెళ్లాలి

మునగాల - ప్రతినిధి, మే 6, (తెలంగాణ పత్రిక)భారత దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానియులు భారతీయులను వెంటనే బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేశ్వరావు ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పాకిస్తాన్ ఐఎస్ఐ ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పహల్గ ప్రాంతంలో అమాయకపు ప్రజలను ప్రాణాల్ని బలికొన్నారు. మునగాల మండలంలో ఇలాంటి వ్యక్తులు ఎక్కడైనా ఉంటే తక్షణమే బహిష్కరించాలి. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేశ్వరావు, సీనియర్ నాయకులు కృష్ణ ప్రసాద్, బిజెపి నాయకులు పనస రమేష్, కపిల్ రెడ్డి , సైదా, గోవింద చారి పాల్గొన్నారు.

# ముగిసిన చిన్మయ మిషన్ బాలల వేసవి శిబిరం





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 06 (తెలంగాణ పత్రిక): సిద్దిపేటలోని సుందర సత్సంగంలో స్వామి యజ్ఞానంద ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు జరిగిన చిన్మయ బాలల వేసవి శిబిరం మంగళవారం ముగిసింది కృష్ణ ద వండర్ బాయ్ అంశంగా ఐదు రోజులపాటు ఈ బాలల వేసవి శిబిరం సాగింది. బాలల్లో ఆధ్యాత్మికత కోసం నీతి కథలు, రామాయణ, మహాభారత, భగవద్గీతల ప్రాధాన్యం, భగవద్గీత పఠనం, వివిధ హస్త కళల్లో నైపుణ్యం, నృత్యం, చిత్రలేఖనం వంటి అయిదు విభాగాలలో చిన్మయ మిషన్ నిర్వాహకులు ఉషా చైతన్య దీదీ, వివిధ సభ్యుల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. మంగళవారం జరిగిన ముగింపు సమావేశంలో స్వామి యజ్ఞానంద స్వామి మాట్లాడుతూ బాల్యం నుంచే పిల్లలు ఆధ్యాత్మిక, నైతికత మానవతా విలువలు అలవర్చుకోవాలని చెప్పారు. దీనివల్ల జీవితంలో ఆదర్శవంతులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సృజనాత్మకత అంశాలు విద్యార్థులలో ఉండే నైపుణ్యాన్ని వెలికితీస్తాయని అన్నారు. చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారము బాలవిహార్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు దీనిలో పాల్గొనవచ్చని తెలియజేశారు. భగవద్గీత పఠనం సీనియర్స్ విభాగంలో కాచం అనన్య జూనియర్స్ విభాగంలో కాచం ఆరుషి ప్రథమ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మిషన్ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బిజెపి మండల అధ్యక్షునిగా చిక్కుడు చంద్రం



దుబ్బాక ప్రతినిధి, మే06(తెలంగాణ పత్రిక): బిజెపి తొగుట మండల శాఖ అధ్యక్షునిగా తుక్కాపూర్ గ్రామానికి చెందిన చిక్కుడు చంద్రంని మరోసారి నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు బైరిశంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చిక్కుడు చంద్రం మాట్లాడుతూ పార్టీ తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఈ బాధ్యతను అప్పగించిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు.


# కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ



పరకాల మే 06 (తెలంగాణపత్రిక) పిఎసిఎస్ మొగిలిచర్ల వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను పరిశీలించిన జేడీఏ అనురాధ ...ఈ సందర్భంగా సెంటర్ ఇన్చార్జిలకు, రైతులకు తగు సలహాలు ,సూచనలు ఇచ్చారు ...స్థలాభావం వల్ల పీపీసీ సెంటర్ ను సొసైటీ ప్రాంగణం నుండి రైతు వేదికకు మార్చాలని అన్నారు... ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మొగిలిచర్ల ప్రెసిడెంట్ దొంగల రమేష్, నోడల్ ఆఫీసర్ కళ్యాణి , ఏఈఓ సంపత్ , సీఈఓ కుమారస్వామి ,ఎస్ ఏ సమ్మయ్య ,డైరెక్టర్లు లెంకలపెల్లి స్వామి , పోషాల కిషన్ , వనపర్తి కట్ట స్వామి పలువురు రైతులు పాల్గొన్నారు....

# ఆరోగ్యం, వ్యవసాయ రంగాలలో అభివృద్ధికి జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ ఉపయోగించాలి

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్06మే ( తెలంగాణ పత్రిక )జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు ఈరోజు ఐఐటి ముంబై నుండి వచ్చినటువంటి విషయ నైపుణ్యం కలిగిన జి ఐ ఏస్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం)బేసిక్స్ మీద ట్రైనింగ్ ఇచ్చి, జీ స్ ను ఉపయోగించి వివిధ రకాల మ్యాప్స్ తయారు చేయటం మరియు వాటి ద్వారా ఆరోగ్యం , వ్యవసాయ రంగాలలో గిస్ ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియచేశారు. ఈ కార్యక్రమం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంజనీరింగ్ విద్యార్థులు, మెడికల్ కళాశాల,విద్యార్థులు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు . ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఐఐటి ముంబై ద్వారా ఇంటర్ షిప్ చేసే విధంగా ప్రోత్సహించటం జరుగుతుంది అని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు రేపు కూడా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.




# రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలి

## అప్పుడే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది

### - భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారమే సదస్సుల ముఖ్య ఉద్దేశం-కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం తీసుకువచ్చింది


పరకాల నియోజకవర్గం మే 06 (తెలంగాణ పత్రిక) భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా హనుమకొండ జిల్లాలోని నడికూడ మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేయగా మంగళవారం మండలంలోని ముస్త్యాల పల్లి సర్వాపూర్ గ్రామాల్లో జరిగిన సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టం అనేది మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చామన్నారు. అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్త చట్టం ప్రకారం కింది స్థాయి అధికారుల వద్ద తప్పు జరిగితే పైస్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం ఉ ఒదన్నారు. అలాగే ధరణిలో లేని అనేక వెసలుబాట్లు భూభారతిలో ఉ



న్నాయన్నారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని తెలిపారు. భూ సమస్యలు లేని నియోజకవర్గం గా తీర్చిదిద్దుతానని,గ్రామంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి గ్రామ రెవెన్యూ పరిధిలో త్వరలోనే ఫ్లెక్సీ ల రూపంలో ఏర్పాటు చేస్తామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఇంత పకడ్బందీగా సరళమైన పద్ధతిలో నిర్వహించడం చారిత్రాత్మకం అని అన్నారు

# రాజీవ్ యువ వికాసం స్కీం లబ్ధిదారులను ఎంపికకు ఇంటర్వ్యూలు నిర్వహణ

ఊరుకొండ మే 06 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో రాజీవ్ యువ వికాసం పథకం 2024-25 సంవత్సరానికి గాను అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయుటకు తేది 08-05-2025 మరియు తేది 09-05-2025 నాడు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. తేది :08-05-2025 నాడు ఉ. 10.30 గంటల నుండి మాధారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు యుకో బ్యాంక్ మాధారం పరిధిలోకి వచ్చు గ్రామాలు 1. మాధారం 2. గుడిగానిపల్లి 3. రేవల్లి 4. తిమ్మన్నపల్లి 5. రాచాలపల్లి గ్రామాల వారు మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో తమ ఇంటర్వ్యూకు హాజరు కాగలరని, అలాగే తేది 09-05-2025 నాడు ఉ. 10.30 గంటల నుండి ఎంపీడీఓ కార్యాలయం ఊర్కొండ యందు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఊర్కొండపేట మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్జాల్ బ్యాంకుల పరిధిలోకి వచ్చు గ్రామాలు 1. ఊర్కొండ 2. ఊర్కొండపేట 3. గుండ్లగుంటపల్లి 4. నర్సంపల్లి 5. జకినాలపల్లి 6. ఇప్పపహాడ్ 7. ముచర్లపల్లి 8. రాంరెడ్డిపల్లి 9. జగబోయినపల్లి 10. బాల్యలోక్య తాండా 11. బొమ్మరాసిపల్లి గ్రామాల వారు ఊరుకొండ ఎంపీడీవో కార్యాలయం నందు హాజరు కాగలరని కోరారు. కనుక



మండల ప్రజా పరిషత్ కార్యాలయము : ఊర్కొండ, నాగర్ కర్నూల్ జిల్లా

| SL.No | Name of the Bank | Date of Interview & Time | Place | GPs to be Attended |
|---|---|---|---|---|
| 1 | UCO Bank Madharam | 08.05.2025 10.30 AM Onwards | GP Building Madharam | 1.Madharam 2.Gudigaripally 3.Revally 4.Thimmannapally 5.Rachalapally |
| 2 | TGVB Urkondapeta | 09.05.2025 10.30 AM Onwards | MPDO Office Urkonda | 1.Urkonda 2.Mucherlapally 3.Ramreddypally 4.Ippapahad 5.Jakinalapally 6.Urkondapet 7.Narsampally 8.Gundlagunta pally |
| 3 | SBI Veljal | 09.05.2025 10.30 AM Onwards | MPDO Office Urkonda | 1.Jagboinpally 2.Balyalokya thanda 3.Bomrajpally |

ఓబిఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అందరు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్స్ ద్వారా సంబంధిత బ్యాంకు మేనేజర్లచే ఇంటర్వ్యూలు నిర్వహించబడునని. దరఖాస్తు చేసుకున్న అందరు హాజరు అగుటకు కోరనైనదని ఎంపీడీఓ కృష్ణయ్య అన్నారు.

# భువాన్ రిభుకు ప్రపంచలా కాంగ్రెస్‌లో 'మెడల్ ఆఫ్ ఆనర్'

### - బాలల హక్కుల పోరాటానికి అంతర్జాతీయ గౌరవం-భువాన్ రిభు సేవలకు గర్వంగా ఉంది: నాగరాజు, పర్వతాలు-262 బాలల హక్కుల సంస్థల సమన్వయానికి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్




షాద్ నగర్/మే 06/తెలంగాణ పత్రికబాలల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరంగా కృషి చేస్తూ సమాజంలో మానవతా విలువలకు నిలయంగా నిలిచిన ప్రముఖ న్యాయవాది భువాన్ రిభుకు అంతర్జాతీయ గౌరవం దక్కింది. ఇటీవల న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రపంచ లా కాంగ్రెస్‌లో 15 దేశాల సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, 70 దేశాల నుండి వచ్చిన 1500 మంది న్యాయనిపుణుల సమక్షంలో ఆయనకు "మెడల్ ఆఫ్ ఆనర్" అవార్డు ప్రదానం చేయడం విశేషం. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన అశ్రీత ఎన్జీవో ప్రతినిధులు నాగరాజు, పర్వతాలు మాట్లాడుతూ %-% "భువాన్ రిభు సార్‌కు ఈ పురస్కారం రావడం మాకు గర్వకారణం. సమాజానికి సేవ చేసిన వ్యక్తులకు అంతర్జాతీయ వేదికపై గుర్తింపు లభించడం ఎంతో స్ఫూర్తిదాయకం. జ్యూరీ అవార్డు ద్వారా ఆయన కృషికి వచ్చిన గౌరవం అన్నదే అభినందనీయం," అని పేర్కొన్నారు. భువాన్ రిభు చొరవతో దేశ వ్యాప్తంగా బాలల హక్కుల కోసం పనిచేస్తున్న 262 ఎన్జీవోలను ఒకే వేదికపైకి తీసుకురాగలిగారు. ఫలితంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అనే అఖిల భారత స్థాయి అలయన్స్ ఏర్పడింది. ఈ అలయన్స్ విద్య, ఆరోగ్యం, శ్రమ, బాలల రక్షణ వంటి కీలక రంగాల్లో విధ్వంసాత్మక పరిస్థితులను ఎదుర్కొంటూ, ప్రభుత్వాలతో చర్చలు జరిపి పాలసీ మార్పులకు దోహదం చేస్తోంది. భువాన్ రిభు సేవలు దేశవ్యాప్తంగా ఉన్న బాలల హక్కుల ఉద్యమ కార్యకర్తలకు కొత్త మార్గం చూపుతున్నాయని, ఆయనకు మరిన్ని గౌరవాలు లభించాలని న్యాయ, సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.

# భూభారత్ చట్ట ప్రకారం భూ సర్వే చేసి వివరాలను సేకరించాలి

## కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మే 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భూ భారతి చట్టం ప్రకారం భూ సర్వే చేసి పూర్తి వివరాలను సేకరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం లింగంపేట్ మండలం నల్లమడుగు, ముంబాజీపేట గ్రామంలో భూ భారతి సర్వే టీమ్ లు క్షేత్ర పర్యటన చేసి సర్వే భూ వివరాలు, పాసు పుస్తకాల కోసం దరఖాస్తు చేసుకున్న వాటి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం ప్రకారం సాగు చేస్తున్న భూముల వివరాలు, ఎన్ని సంవత్సరాల నుండి సాగు చేస్తున్నారు, సర్వే నెంబర్, భూ విస్తీర్ణం, సాగు చేస్తున్న రైతుల సంఖ్య, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతమా లేక పట్టా భూమా అనే వివరాలు అటవీ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా పరిశీలన చేయాలని సూచించారు. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న భూ వివరాలను సంబంధిత రైతులను అడిగి తెలుసుకున్నారు. చట్టం ప్రకారం భూముల వివరాలు సేకరించి ఎలాంటి సమస్యలకు తావులేనట్లయితే పట్టా లకు సిఫారసు చేయాలని సూచించారు. అనంతరం



లింగంపేట్ మండలం భవానీపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను కలెక్టర్ సందర్శించి, కొనుగోళ్ల వివరాలు, రైతుల వివరాలు, కేంద్రాల్లో వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, రెవిన్యూ, పౌరసరఫరాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తాహాసిల్దార్ కు వినతి పత్రం



ఇల్లంతకుంట మే 06 (తెలంగాణ పత్రిక)భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తహసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడుభూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తానీ జాతీయులను బహిష్కరించినందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22 నా కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడడంతో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు బలిగున్నారని. ఈ క్రూరమైన దాడికి ప్రణాళిక బద్ధంగా జరిగిందని సమాచారం. ఈ హేమమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుంది, ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతు నిలుస్తున్నాయి. అన్నారు మండలంలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చిల్లు బాటు అయ్యే పత్రాలు లేని గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న లేదా వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తాన్ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని మీకు అభ్యర్థిస్తున్నాం ఇది జాతీయ భద్రతకు సంబంధించి అత్యంత కీలకమైన మరియు తీవ్రమైన అంశం కావున అటువంటి వ్యక్తుల వివరాలు ఆలస్యం చేయకుండా జాబితా చేయాలని అవసరమైన విధంగా. వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఆరవ రోజు కొనసాగిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్



కొడిమ్యాల .మే 06. తెలంగాణ పత్రిక. .కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మే 1 నుండి జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆరవ రోజున మంగళవారం కొనసాగింది. మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి సౌజన్యంతో నిర్వహిస్తున్న మండల స్థాయి విలేజ్ టు,విలేజ్ క్రికెట్ మ్యాచ్ ఆరవ రోజు కొనసాగింది. మొదటి మ్యాచ్ హిమ్మత్రావుపేట టీం పై కొడిమ్యాల పోలీస్ టీమ్ విజయం సాధించింది. రెండో మ్యాచ్ బోల్లెన్ చెరువు టీం పై కొడిమ్యాల ముదిరాజ్ టీం గెలిచింది. మూడో మ్యాచ్లో అంబేద్కర్ టీం పై తిరుమలపూర్ టీం విజయం సాధించింది. నాలుగో మ్యాచ్లో రెడ్ స్టార్ యూత్ పై చత్రపతి శివాజీ యూత్ కొడిమ్యాల విజయం సాధించాయి. అనంతరం గెలిచిన క్రికెట్ టీం లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు మొగిలి నాగరాజు, మారు పాక నాగరాజు, సుమంత్,సూరజ్ ,ఆదిరెడ్డి, ఎంపైర్లు, క్రీడాకారులు, ప్రేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు ప్రారంభం



కామారెడ్డి ,మే 6 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ కామారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా యువజన, క్రీడల శాఖ వారి ఆధ్వర్యంలో (10) సమ్మర్ కోచింగ్ క్యాంప్ లు నిర్వహించడం జరుగుతుంది అందులో బాగంగా మంగళవారం రామారెడ్డి లో ఫుట్ బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ను సందర్శించడం జరిగింది. ఇట్టి సమ్మర్ కోసం క్యాంపులో (34) బాలబాలికలు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. జిల్లా యువజన క్రీడాల శాఖ అధికారి మాట్లాడుతూ ఇట్టి క్యాంపును (14) సంవత్సరాల లోపు బాల బాలికలు ప్రతి ఒక్కరు సద్వినియోగం పరచుకొని జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి కి ఎదుగాలి అని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కె.ఎస్ జగన్నాథం మండల స్పెషల్ ఆఫీసర్ సంజయ్ కుమార్ తహసిల్దార్ శ్రీమతి ఉమలత గారు, ఎం.పీ.డీ.వో తిరుపతి రెడ్డి ఎం.ఈ.ఓ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రామారెడ్డి సమ్మర్ కోసం నిర్వాహకులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో నాసిరకం సిసి రోడ్లు

బోథ్, మే 6,తెలంగాణ పత్రికబోథ్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర ఉపాధి పనుల్లో భాగంగా నిర్మించిన సిసి రోడ్డు నాసిరకంగా ఉందని టీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు సిసి రోడ్లు నిర్మాణంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించలేదని నాసిరికమైన ఇసుకను వాడారని అలాగే సరైన వాటర్ క్యూరింగ్ కూడా చేయలేదని దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ విషయం గురించి సంబంధిత అధికారులకు ఫోన్లో సంపాదించడానికి ప్రయత్నించగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది.



## కామ్రేడు ఆదూరి పెద్ద లింగయ్యకు విప్లవ జోహార్లు

గరిడేపల్లి మే6 (తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ ఆదూరి పెద్ద లింగయ్య (70) అనారోగ్యంతో మృతి చెందాడు ఆయన మృతదేహంపై సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామ కార్యదర్శి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, మేకల కనకారావు పార్టీ జెండా కప్పి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ కామ్రేడ్ లింగయ్య చిన్నతనం నుండి కూడా సిపిఐ ఎంఎల్ పార్టీలో అలుపెరగని పోరాటంలో పాల్గొనేవాడు. అయినా పార్టీ చెప్పిన పనులను తూచా తప్పకుండా పాటించేవాడని అన్నారు.ఈ దేశంలో దున్నేవాడికే భూమి కావాలి పోరాడే వాడిదే ఎర్రజెండా అనే నినాదంతో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో కొనసాగుతూ తుది శ్వాస విడిచే వరకు పార్టీ ఉద్యమాలలో పాల్గొనేవాడని అన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటుగా ఎంతో ఉందని అన్నారు ఆయన ఆశయాల కోసం మునుముందుకు పోతామని సమ సమాజ స్థాపన నిర్మించే వరకు నూతన ప్రజాస్వామ్య విప్లవంలో ముందుకు కొనసాగుతామని ప్రతిభనేరు ఆ కామ్రేడ్ కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ మాశెట్టి అంజయ్య,సిహెచ్ పెద్ద సాంబయ్య,చింతమల్ల అంజయ్య,ఆదూరి శ్రీను,గందు



నాగేశ్వరరావు,సిహెచ్ లక్ష్మయ్య, ఆదోని చిన్న లింగయ్య,జీలకర్ర ముత్తయ్య,నిమ్మాది బిక్షం,వల్లపు దాసు లచ్చయ్య,వల్లపు దాసు వెంకటి,పోటు మంగమ్మ,వృత,సువార్త తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సాంప్రదాయ సిద్ధాంతంలో సకల దేవతామూర్తుల స్వరూపంగా గోమాతను కొలుస్తూ పూజిస్తుంటారు

సూర్యాపేట జిల్లా బ్యూరో, మే 6 (తెలంగాణ పత్రిక):వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టపల్లి లో శ్రీ రాజ్యలక్ష్మి గోశాలకు గోవులకు గ్రాసం గా తోడ్పాటు అందించాలని యాదవ సోదరుడు రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ జక్కుల శంబయ్య గారు దాతగా ఈరోజు హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు,మరియు ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్ , కోల్లపూడి యోహాన్, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, సోషల్ మీడియా వారియర్ కొత్తూరు క్రాంతి కుమార్, కస్తాల సైదులు,తండు సాయిరాం గౌడ్, కంప గోపి, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సప్పిడి సావిత్రి, గడ్డము అనిల్, గొట్టె కిరణ్ జానీ మరియు అభయాంజనేయ దేవస్థాన చైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు మట్టపల్లి గోశాలలో 150 గోవులు వున్నాయని సర్వదేవతల నిలయం గోమాత, అట్టి గోమాత లకు గడ్డి, బెల్లం, నవధాన్యాలు , గ్రాసం ఇచ్చిన దాతలకు అష్ట ఐశ్వర్యాలు ,ఆయురారోగ్యాలు ఇవ్వాలని గోమాతల ను కోరుతున్నాము. పుట్టినరోజు, పెండ్లిరోజు,



సందర్భంగా చెప్పండి. పశుగ్రాసం కొరత లేకుండా ధాతలు రైతులు ముందుకు వచ్చి గడ్డిని గోశాలకు వితరణ చేయాలని తెలిపారు ఒక ట్రాక్టర్ గ్రాసాన్ని తరలించడం జరిగిందిలి

## స్పందించిన రెవెన్యూ అధికారులు 4 మట్టి టిప్పర్లు సీజ్

### పర్మిషన్లు లేకుండా మట్టిని చేర్చిన ప్రాంతాన్ని కొలతలు వేసుకొని వెళ్లిన జిల్లా మైనింగ్ ఆర్ ఐ వసుమతి




సూర్యాపేట జిల్లా బ్యూరో, మే06 (తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో రాత్రి పగలు తేడా లేకుండా సుమారు 15 టిప్పర్లతో అక్రమ మట్టిదందా చేస్తున్న మట్టి మాఫియాకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై స్పందించిన హుజూర్ నగర్ రెవెన్యూ అధికారులు మండల గిర్దావర్ ఎండి షరీఫ్ మరియు జూనియర్ అసిస్టెంట్ మేకపోతుల శ్రీనివాస్ తో కలిసి హుజూర్ నగర్ ఇందిరా చౌక్ వద్ద టీఎస్ 05 యు బి 6226 మామిడి సలేందర్, గ్రామం :తుంగతుర్తిఏపీ 07 టీజే 1256, బానోతు రాములు,గ్రామం :నక్క గూడెం.టీఎస్ 05 యు బి 6220వీరబోయిన అఖిల్ ,గ్రామం : తుంగతుర్తి ఏపీ 37 టి డి 8899 టిప్పర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు మండల గిర్దావర్ షరీఫ్ తెలిపారు 4 మట్టి టిప్పర్లను సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.పర్మిషన్ లేకుండా మట్టి తోలుకున్న యాజమాన్యానికి భారీ షాక్అని ఆది సోమవారం అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయాలపై జిల్లా మైనింగ్ అధికారులకు పత్రిక విలేకరులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన జిల్లా అధికారి సోమవారం మైనింగ్ ఆర్ ఐ వసుమతి ని విచారణకు పంపారు. స్థానిక రెవెన్యూ అధికారులు టిప్పర్లను సీజ్ చేయడంతో అట్టి మట్టి తరలించిన శ్రీ లక్ష్మీ పార్ బాయిల్డ్ రైస్ మిల్ ప్రాంతాన్ని ఆమె పరిశీలించి కొలతలు వేసుకున్నారు. యాజమాన్యంపై కేసులు నమోదు చేసి భారీగా పెనాల్టీలు విధించడం జరుగుతుందని ఆమె తెలిపారు

## నేడే మంత్రి పొంగులేటి ఏజెన్సీ మండలాల్లో పలు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ఏటూరునాగారం(ములుగు) మే6 తెలంగాణ పత్రిక1ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని వాజేడు, వెంకటాపూరం మండలాల్లో బుధవారం పర్యటించి పలు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లో మంత్రి పర్యటన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం పరిశీలించారు. బుధవారం ఉదయం వాజేడు మండలం టేకులగూడెం, నాగారం, ఎజ్జర్లపల్లి, వెంకటాపురం మండలం వెంకటాపురం, పాత్రపురం గ్రామాలలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో పంచాయితి రాజ్ ఈ



ఈ అజయ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కురక్షణ చట్టం నియోజకవర్గ అధ్యక్షుని ఎన్నిక

### హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము మహేష్

### నియామక పత్రాన్ని అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్.

సూర్యాపేట జిల్లా బ్యూరో మే 06 (తెలంగాణ పత్రిక):సమాచార హక్కు రక్షణ చట్టం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మేళ్లచేర్వు మండలానికి చెందిన కొమ్ము మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం.ఈ చట్టం 2005లో ఆమోదించబడింది.ఇది పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను,జవాబుదారీతనాన్ని పెంచేందుకు,అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది అన్నారు.నూతన నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లాడుతూ



సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ,అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మే 20 న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు- పాలడుగు నాగార్జున

తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 6: మే 20న జరిగే సార్వార్థిక సమ్మెను జయప్రదం చేయాలని పాలడుగు నాగార్జున కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు హెడ్ల సైదులు సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు. 8 గంటలు పనిదినాన్ని 12 గంటలకు పెంచిందని దుయ్యబట్టారు.యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి పరోక్షంగా యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని,కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబరు కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, 8 గంటల పని దినం కొనసాగించాలని, రైతులకు గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, ఉపాధి హామీ పనిని 200రోజులకు పెంచి 600 రూపాయల కూలి ఇవ్వాలని, దేశంలో దళితులు, గిరిజనులు, మహిళలపై, బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులు ఆపాలని, బీసీ జన గణన వెంటనే చేపట్టాలని, పెరుగుతున్న ధరలు అరికట్టాలని, నిరుద్యోగులకు ఉపాధి ఇవ్వాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దేశమంతా అమలు చేయాలని, తదితర డిమాండ్ల తో కేంద్ర కార్మిక సంఘాలు ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు రైతు సంఘాలు వ్యవసాయ కూలీ సంఘాలు, సామాజిక సంఘాలు అన్నీ కలిసి



మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే ఈ సమ్మెలో కార్మికులు రైతులు కూలీలు నిన్న జాతులు దళితులు గిరిజనులు బలహీన వర్గాలు మహిళలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాలు సామాజిక సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్మిక కర్షక శక్తిని చాటాలని పిలుపునిచ్చారు.కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకునే దాకా పోరాటాలు కొనసాగించాలనివారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల సైదులు యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు, సుధాకర్ రెడ్డి ప్రజాఫంట్ జిల్లా అధ్యక్షులు, నారి ఐలయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల కార్యదర్శి బకారం శ్రీనివాస్ యం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు,వంటెపాక యాదగిరి బీఎస్పీ నల్గొండ నియోజకవర్గం ఇంచార్జ్ సాగర్, బండ శ్రీశైలం రైతు సంగ్రామ్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకులు, కట్టెల శివకుమార్, మానుపటి బిక్షం ఎరుకల సంఘం జిల్లా ఆడుక్షులు, అచ్చలు గీత కార్మిక సంఘం జిల నాయకులు, మల్లం మహేష్, అరుణ కుమారి రిటైర్ తహసీల్దార్,అవుట రవి రవీందర్ సీఐటీయూ జిల్లా నాయకులు,బొట్టు శివకుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు,గాదె నర్సింహ కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ జిల్లా సహాయ కార్యదర్శి,బొజ్జ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో మొదలైన ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు...

### కేంద్ర పథకాలకు విశిష్ట గుర్తింపు కార్డులే రైతులకు ప్రామాణికం..

### - మండల వ్యవసాయ అధికారి గణేష్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి,వీణవంక, మే 6. ఆధార్ తరహాలో రైతులకు 11 అంకెలతో విశిష్ట గుర్తింపు కార్డులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రాజెక్టు సోమవారం తెలంగాణలో ప్రారంభం కానుంది. మొదటగా వ్యవసాయశాఖ కార్యాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించారు. త్వరలో మీ సేవ కేంద్రాల్లోనూ నమోదు చేసుకోవచ్చు. ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన పట్టాదారు పాసుపుస్తకంలోని భూయాజమాన్య వివరాల నమోదు ద్వారా రైతుకు గుర్తింపుకార్డును కేటాయిస్తారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్, పంటల బీమా, మౌలిక సదుపాయాల కల్పన సహా పలు పథకాలు అమలు చేస్తోంది. సరైన గణాంకాలు, ధ్రువీకరణలు, నమోదు వివరాలు లేక రైతులకు సకాలంలో పథకాలు అందడంలేదని కేంద్రం గుర్తించింది. ప్రస్తుతం అన్ని రాష్ట్రాలలోని భూములు, పంటల వివరాలే కేంద్రానికి అందుతున్నాయి. రైతుల వారీగా పంటల వివరాలు, ఇతరత్రా సమాచారం అందడం లేదు. వ్యవసాయ శాఖ డిజిటలీకరణకు ఇది సమస్యగా మారింది. వీటన్నింటికీ పరిష్కారంగా విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డులు జారీచేయాలని నిర్ణయించింది. ఇప్పటికే 19 రాష్ట్రాలు కేంద్రంతో ఒప్పందం చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తిచేశాయి. తెలంగాణలో వాయిదా పడిన ఈ కార్యక్రమాన్ని సోమవారం నుంచి 'అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ' పేరుతో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండల వ్యవసాయ అధికారులు (ఎంఏవో), వ్యవసాయ విస్తరణాధికారుల (ఏఈవో)కు శిక్షణ ఇచ్చింది.విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు భూయాజమాన్య పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, ఫోన్




నంబర్‌తో ఎంఏవో లేదా ఏఈవో వద్ద నమోదు చేసుకోవాలి. అనంతరం లబ్ధిదారుకు ఓటీపీ వస్తుంది. దాని ధ్రువీకరణ ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఈ సంఖ్యను కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్‌లో తదుపరి విడత నిధుల విడుదలకు దీనినే ప్రామాణికంగా తీసుకుంటామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. రాష్ట్రంలో పథకాలకు సంబంధం లేదని,రైతుల విశిష్ట సంఖ్యకు రాష్ట్రంలో అమలయ్యే రైతుభరోసా, రుణమాఫీ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు.. రాష్ట్రంలో చట్టబద్ధ భూయాజమాన్య హక్కు కల్పించదని, రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలే ప్రామాణికంగా ఉంటాయని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. మండలంలోని రైతు వేదిక క్లస్టర్ల పరిధిలోని ఏఈవో రైతుల సమాచారాన్ని నమోదు చేస్తున్నారు.

## ఇంటి వద్దే కూరగాయల సాగు - మంచి ఆదాయం పొందవచ్చు - అడిషనల్ డీఆర్డిఏ సరస్వతి



నార్సింగి మే 06 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో %న్% మినీ పాలి హౌస్ ఎల్లమ్మ తల్లి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తి వచ్చే విధంగా కూరగాయలు పండించడానికి ఎటువంటి పద్ధతులు పాటించాలని అంశంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తి వచ్చే విధంగా కూరగాయలు పంటలు పండించడానికి పాలిహౌస్ చాలా ముఖ్యమని అడిషనల్ డీఆర్డిఏ సరస్వతి అన్నారు.అనంతరం సరస్వతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రకాష్,యాదగిరిలు మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ పంట దిగుబడి వచ్చే విధంగా కూరగాయలు పండించేందుకు పాలిహుస్లు ఎంతో ఉపయోగపడతాయని పాలి హౌస్ ద్వారా పంటలు పండిస్తే కోతుల బెడద, చీడ పురుగుల బెడద, కూడా ఉండదని వారు సూచించారు, రైతులు పండించిన కూరగాయలకు సైతం మార్కెటింగ్ అవకాశం కల్పిస్తామని అన్ని రంగాలలో కూడా మహిళలు ముందుంటున్నారని మహిళా రైతుల సైతం వ్యవసాయంపై మక్కువ చూపిస్తూ మంచి పంటలు పండిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు ముందుకు వస్తున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డిఓ సరస్వతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రకాష్, మండల వ్యవసాయ అధికారి యాదగిరి, సెర్ప్ ప్రతినిధి డిపిఎం శేఖర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సుల్తానా సంతోష,అనిత,మండల సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటల వివరాలను ప్రభుత్వానికి అందజేస్తాం

### - జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 06 (తెలంగాణ పత్రిక): ఆకస్మిక వర్షాలు.. గాలి వలన నష్టపోయిన పంటల వివరాలను త్వరగా సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొండపాక మండలంలోని వెలికట్ట గ్రామంలో అకాల వర్షం మరియు గాలి వాన వలన దెబ్బతిన్న వరిపొలం మరియు విశ్వనాథపల్లి రవీంద్రనగర్ లో కాయలు రాలిపోయిన మామిడి తోటలను రెవెన్యూ, ఉద్యానవన మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించచారు. ఈ సందర్భంగా ఎంత మేరకు వరిపంట, మామిడి తోటలకు నష్టం జరిగింది దీంతో రైతులకు ఆర్థికంగా ఎంత నష్టం జరుగుతుందని రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులు వ్యవసాయ క్షేత్రాలలో దెబ్బతిన్న పంటలను గుర్తించి వివరాలను అందించాలని ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ ఉద్యానవన శాఖ అధికారులనుండి సేకరించిన పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి పంపించి ప్రభుత్వం నుంచి త్వరగా నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుం టామని రైతు



లకు వివరించారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, కొండపాక తహసిల్దార్ దిలీప్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడి, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి తదితరులు ఉన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన ఎంపి రఘునందన్ రావు



దుబ్బాక ప్రతినిధి, మే06(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో మూడు సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మంగళవారం కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సైనిక్ స్కూళ్లలో ఈ విద్యా సంవత్సరంలో తెలంగాణ విద్యార్థుల కోటాను కొనసాగించాలని కేంద్రసహాయ మంత్రిని కోరడం జరిగిందన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో జైలు, జరిమాన




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవీన్ (తెలంగాణ పత్రిక) మే:-6మద్యం సేవించివాహనాలు నడిపిన 5 గురికి జైలు శిక్ష, 21 మందికి జరిమాన స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు నూర్జహాన్ విధించారు. నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో 25మంది పట్టుబడ్డారు. వీరికి మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు నూర్జహాన్ మందు హాజరు పరిచారు. వీరిలో 5గురికి జైలు శిక్ష, 21మందికి జరిమానా విధించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన..



ఎల్లారెడ్డి, మే6(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి,మర్కల్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ మంగళవారం పరిశీలించారు.కొనుగోలు కేంద్రం నిర్వాహకులను వివరాలను అడిగి తెలుసుకొని కొనుగోలు చేసిన వరి ధాన్యంను వెంటదివెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని కొనుగోలు నిర్వాహకులతో పేర్కొన్నారు.లారీల కొరత లేకుండా చూడాలని,వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని,వరి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని తెలిపారు.రైతులు తేమ శాతంను పాటిస్తూ కొనుగోలు నిర్వాహకులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విండో అధ్యక్షులు సదాశివారెడ్డి,మానీటిరింగ్ అధికారి సాయిలు,సిఈఓ భైరయ్య,రైతులు,విండో సిబ్బందిలు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పత్రికను ఆవిష్కరించిన మంత్రి పొన్నం

చిగురుమామిడి,మే06 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని శ్రీవెంకటేశ్వర స్వామి వారి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే పురాతన ఆలయమైన సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. మంగళవారం హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలోమంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన ఈవో కొండపర్తి రాజ్ కుమార్ ఆహ్వాన పత్రికను అందజేశారు.అనంతరం బ్రహ్మోత్స వాల గోడ పత్రికను మంత్రి పొన్నం ఆవిష్కరించారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందు కు భక్తులు విశేష సంఖ్యలో హాజరు కావాలని పొన్నం విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం నవీనాచా ర్యులు,ఆలయ రికార్డ్ అసిస్టెంట్ బూట్ల కవిత, రాష్ట్ర హౌస్ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య, మాజీ ఉప సర్పంచ్ జీల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పై బైఠాయించిన మొక్క జొన్న రైతులు. ఆర్గనైజర్ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..



వెంకటాపురం ()తెలంగాణ పత్రిక) మే 6బహుళజాతి మొక్కజొన్న కంపెనీలు చేసిన మోసానికి కుదేలైన రైతులు నష్టపరిహారం కోసం డెబ్బై రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పూసూరు బ్రిడ్జి వద్ద ఏడువందల మంది మొక్క జొన్న రైతులు జాతీయ రహదారి పైన సుమారు రెండు గంటల పాటు బైఠయించారు.నష్టపోయిన రైతులకు ఇస్తాన్నన్న నష్టపరిహారం ఇవ్వకుండా ఆర్గనైజర్లు, కంపెనీ ఉద్యోగులు అడ్డుపడుతున్నారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆరోపించారు. డెబ్బై రోజుల నుండీ ఏజెన్సీ రైతులు ఆందోళన చేస్తూ ఉంటే నష్టపరిహారం ఇస్తామని తాత్సరం చేస్తున్నారని అన్నారు. వ్యవసాయ కమిషన్ చైర్మన్ కొందండ రెడ్డి ముందు హైటేక్, సింజెంట, మొన్సెంట, బెయర్ కంపెనీల ఆర్గనైజర్లు, కంపెనీల ఉద్యోగులు రైతులకు అణా పైసా కూడా పెట్టుబడి ఇవ్వలేదని చెప్పినరాని అన్నారు. కలెక్టర్ దివాకరా టి ఎస్ ఆర్గనైజర్లకు మనీ ల్యాండరింగ్ నోటీసులు ఇస్తే ఏ ఒక్క రైతుకు అప్పులు ఇవ్వలేదని వివరణ ఇచ్చారని అన్నారు. నష్టపరిహారం చెల్లిస్తానని ఆర్గనైజర్లు, కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్లు ఒప్పుకుని కలెక్టర్ ముందు సంతకాలు పెట్టినరాని తెలిపారు. సుమారు పదిహేను కోట్ల రూపాయలు చెల్లించనున్నట్లు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఎకరం సాగు చేసిన రైతు పైన డెబ్బై వేల రూపాయలు పెట్టుబడి పెట్టినట్టు హైటేక్ కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ ఒక తప్పుడు నివేదిక కలెక్టర్ కు సమర్పించినట్టు వివరించారు. కానీ వాస్తవానికి బ్యాంక్ ఖాతా నుండీ ఒక్కో ఎకరానికి రైతుకు ఆర్గనైజర్ చెల్లించింది ఇరవై నుండీ ముప్పై వేల రూపాయలని రైతుల బ్యాంక్ ఖాతాలను పరిశీలించడం ద్వారా కలెక్టర్ గుర్తించరాని ఆయన పేర్కొన్నారు. ఆర్గనైజర్లు జిల్లా కలెక్టర్ ని, వ్యవసాయ అధికారులను రాజకీయ ఒత్తిడులకు గురి చేసి వాళ్ళపని వారు చేసుకోకుండా అడ్డు పడుతున్నారని అన్నారు. ఏ బి సి గ్రేడ్లు రద్దు చేసి అందరికి ఒకే గ్రేడ్ ఇచ్చి ఎకరానికి ఎనభై ఐదు వేల రూపాయలు కంపెనీలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కంపెనీ ఆర్గనైజర్ల పైన బలమైన కేసులు పెట్టక పోవడం కారణంగానే బయట ఉండి అధికారులను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి పైన రైతులు నమ్మకం పెట్టుకొని ఉన్నారని అన్నారు. కంపెనీ ఆర్గనైజర్ల దుశ్చర్యల తో రైతుల ఆశలు ఆడిఆశలు అయ్యాయాని రైతులు వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ప్రాజెక్ట్ అధికారిని చిత్త మిశ్రా రావాలని రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రెండు గంటలైనా అధికారులు ఎవరు రాకపోవడం తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని లేవాలని పోలీస్ అధికారులు సి ఐ బందారి కుమార్, వాజేడు, వెంకటాపురం ఎస్సై లు కొప్పుల తిరుపతి రావు రైతులను బలవంతంగా లేపే ప్రయత్నం చేశారు. రైతులు ఎమ్మెల్యే వచ్చేదాకా లేసేది లేదన్నారు. చివరికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చరవాణి ద్వారా రైతులతో మాట్లాడినారు. వారం రోజుల్లో రైతులకు నష్టపరిహారం చెల్లించక పోతే త్వరలోనే ప్రగతి భవన్ ని ముట్టడి చేస్తాని హెచ్చరించారు.రేపు వెంకటాపురం వస్తానని వచ్చిన తర్వాత రైతులతో అన్ని విషయాలు మాట్లాడి నష్టపరిహారం అందేలాగా చూస్తానని హామీ ఇవ్వడం తో రైతులు ధర్నా విరమించారు. జి ఎస్పీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, గిరిజన సంఘం నాయకులు జెజ్జరీ దామోదర్ మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామని తెలిపారు. ఏ ఎన్ ఎస్ నాయకులు మోడెం నాగరాజు, కుంజ మహేష్, రైతు నాయకులు పాయం రాంబాబు, నాగుల ప్రవీణ్, చేలే రాజేష్, జాడి ఈశ్వర్, సాంబ మూర్తి,రైతులు పాల్గొన్నారు.

# ఉచిత పథకాలు రద్దుచేసి విద్య వైద్యం అందించాలి

**- ఎకరంలోపు వ్యవసాయ భూములకు నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలి- జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్.**



సూర్యాపేట జిల్లా బ్యూరో, మే 06 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న అనవసరమైన ఉచిత పథకాలు రద్దుచేసి ప్రజలకు కావలసిన నాణ్యమైన విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందించాలని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఉచిత పథకాల పేరుతో గొప్పలకు పోయి వేలాది కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా ప్రజలకు అవసరమయ్యే విద్య, వైద్యాన్ని పూర్తిస్థాయిలో ఉచితంగా అందిస్తే ప్రజలందరూ స్వాగతిస్తారని తెలిపారు. ఉచిత విద్య అందిస్తే ఎంతోమంది నిరుపేదల పిల్లలు ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో జబ్బు చేస్తే ఆసుపత్రుల్లో వైద్యం ఖర్చు భరించే శక్తి లేక వైద్యానికి దూరమై ఎంతోమంది పేదల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడ్జెట్లో విద్య, వైద్య రంగానికి భారీగా నిధులు కేటాయించి ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్సు పథకం అంత ఉ పయోగకరంగా లేదని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం మంచిదే అయినప్పటికీ బస్సుల్లో పురుషులు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని మహిళల సిగపట్లు తప్పడం లేదని చెప్పారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూరే విధంగా దృష్టి పెట్టి పాలన కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఉచితల పేరుతో ప్రభుత్వం చేసే అప్పులకు ప్రజల పై పన్నుల భారం పడుతుందని విమర్శించారు. ప్రజలకు కావలసిన విద్య,వైద్యం తో పాటు నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేదలకు పక్కా గృహాలు నిర్మించి ఇస్తే అంతకన్నా అవసరాలు ప్రజలు ప్రభుత్వాలను అడగరని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 58, 59 జీవో ప్రకారం ప్రభుత్వ భూముల్లో నివాస సముదాయాలు ఏర్పరచుకున్న వారికి రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పట్టేదారు పాసుపుస్తకాలు ఉండి ఎకరంలోపు ఉన్నటువంటి భూములకు నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి అయితే గాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, పట్టేటి కిరణ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఎస్.కె రషీద్, సారగాండ్ల కోటేశు, వెంకట్ రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం తో అన్నదాత ఆగం

**- కాంటాల కోసం రైతుల పడిగాపులు- కొనుకోలు కేంద్రాల్లో వేధిస్తున్న గన్నీ బ్యాగుల కొరత- తరుగు పేర మిల్లర్ల నిలువు దోపిడీ- అకాల వర్షాలకు తడిసి ముద్దవుతున్నా సర్కార్ బేఖాతర్- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

గంగాధర మే 6 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలంలోని మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పంటసాగు చేసిన రైతులకు అడుగడుగునా కష్టాలే ఎదురవుతున్నాయని, పంటసాగు ప్రారంభం నాటి నుంచి పంటను విక్రయించే వరకూ అన్నదాత పడరాని పాట్లు పడుతున్నడని అని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని కళ్లాల్లో నిల్వ ఉన్న వడ్లను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలకు పంటలు నానే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంటల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని సుంకె రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఏ ఒక్క రైతూ నష్టపోకుండా ప్రతి రైతుకూ మద్దతు ధర అందేలా చర్యలు చేపట్టారని, పంట కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాత్రం ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రహసనంగా మారిందని అన్నారు. ధాన్యం అమ్మిన డబ్బులు 10 రోజులు దాటుతున్నా రైతులకు చెల్లించడం లేదని తెలిపారు. ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే చెల్లించాలని వ్యవసాయ శాఖ మంత్రి చెప్పిన మాటలు ఉత్త మాటలే అయ్యాయని అన్నారు. 70లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటి వరకు 24.43 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని అన్నారు. దీని విలువ రూ. 5664 కోట్లు అని.. చెల్లించింది మాత్రం రూ. 3163 కోట్లు అని పేర్కొన్నారు. ప్రభుత్వ



నిర్లక్ష్యం, నిర్వాహకుల అలసత్వం, ఫలితంగా అన్నదాతలు అరిగోస పడుతున్నారని %ఖఅఱ% అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి వారాల కొద్దీ వేచి చూసినా కాంటాలు కావడం లేదని సుంకె తెలిపారు. టార్పాలిన్ కవర్లు ఇవ్వకపోవడంతో, అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతున్నాయని అన్నారు. పలు కారణాలు చెప్పి 5 కిలోల దాకా తరుగు తీస్తుండటం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రైతుల తీవ్ర నష్టానికి గురి అవుతారని హెచ్చరించారు.

## అనాథ వృద్ధిడికి చేయూత



తంగళ్ళ పల్లి, మే 06,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళ పల్లి మండలము ఓబులాపూర్ గ్రామములోని అమ్మా అనాథ వృద్ధాశ్రమం లోన అనాథ వృద్ధిడికి చేయూత నిచ్చి ఆశ్రమంలో చేర్పించు కోవడం జరిగింది.సిరిసిల్లా పట్టణం లోని రాజీవ్ నగర్ కు చెంన వృద్ధుడు గుండ్ల రాజు లచ్చయ్య వయసు 61 ఏ విధమైన జీవనోపాధి లేకప్రభుత్వం నుండి పింఛన్ పొందకదీన స్థితిలో వున్నాడు యాక్సిడెంట్ లో దెబ్బలు తగిలి ఏ పని చేయలేనీస్థితి భార్య.మరణించింది ఒంటరిగాదిన స్థితి లో ఉన్న వృద్ధుడి సమాచారం మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు. ఎస్, పద్మ ద్వారా సమాచారం తెలుసుకొని అమ్మా అనాథ వృద్ధాశ్రమం లో స్వచ్ఛందమగా చేర్పించు కోవడం జరిగింది.ట్రస్టు నిర్వాహకులు గడ్డం తిరుమల శ్రీనివాస్ మానవ సేవే మాధవ సేవ అన్నారు

## అక్రమంగా నిల్వచేసిన ఇసుక పట్టివేత



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మే 6) గంగాధర మండల పోలీసు స్టేషన్ లో ఇటీవల ఎస్ హెచ్ఓ గా బాధ్యతలు స్వీకరించిన స్వాతి అక్రమాలపై కొరాడ ను ఝుళిపిస్తున్నారు. ఆచంపల్లి కృష్ణానగర్ గ్రామ శివారులో అక్రమంగా డంపు చేయబడ్డ ఇసుకను మంగళవారం గుర్తించి తహసిల్దార్ కు అప్పగించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ సుమారు 12 ట్రాక్టర్ల అక్రమ ఇసుక నిల్వ చేసి ఉంది అని ప్రభుత్వాని నష్టాన్ని కలిగించే పనులను చేస్తే వారిపై చట్ట రీత్యా కటినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టకు హాజరైన సంజయ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 6 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో శ్రీ శివలింగ సహిత మడేలేశ్వర స్వామి మహా విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు రజక సంఘం కుల బాంధవులు సంజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు దేవాలయంలో సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వేద పండితులు సంజయ్ కుమార్ ఆశీర్వచనాలు అందించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం కుల బాంధవులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్నారు

## స్పందించిన తహాశీల్దార్

దుబ్బాక ప్రతినిధి, మే06(తెలంగాణ పత్రిక): దుబ్బాక ఐఓసి అంతా గందరగోళం అనే శీర్షిక తెలంగాణ పత్రికలో ప్రచురించిన విషయం తెలిసిందే.అదనపు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను నియమిం చాలని తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనానికి స్పందించిన దుబ్బాక తహాశీల్దార్ సంజీవ్ కుమార్. ఒక్కరే ఆర్ఐ ఉండటంతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ పత్రిక కథనంతో స్పందించిన తహాశీల్దార్ త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

## బేతిగాల్ లో గాలివానకు చెట్టు విరిగిపడి ఇంటి పై కప్పు ధ్వంసం...

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మే 6.వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కాల్వ సమ్మయ్య రేకుల ఇంటి పై సోమవారం రాత్రి సమ్మయ్య కుటుంబంతో నిద్రిస్తున్న సమయంలో, గాలి వాన ఒక్కసారిగా రావడం వల్ల, ఇంటి రేకులపై చెట్టు విరిగిపడడంతో ఇంట్లో సామాగ్రి ధ్వంసం అయింది. కుటుంబ సభ్యులు ప్రాణప్రయ స్థితి నుంచి త్రుటిలో తప్పించుకున్నారు. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# సఖి బాధితుల సమస్యలు పరిష్కారం-బాధితులకు మెరుగైన సేవలు అందించాలి

## మహిళా కమిషన్ మెంబర్ -ఉమాదేవి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మే 6:తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ హైదరాబాద్ మెంబర్ ఉమాదేవి సఖి కేంద్రం ను సందర్శించడం జరిగింది. ఈ విజిట్ లో భాగంగా సఖి అందించే సేవలు సఖీలో జరుగుతున్నటువంటి కేసుల వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. సఖి అందిస్తున్నటువంటి ఐదు సేవల గురించి కూడా వివరంగా ప్రతి ఒక్క రికార్డు కూడా పరిశీలించడం జరిగింది . సఖిలో ఉన్న బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించడం,సఖి అందిస్తున్నటువంటి సేవలకు సంతృప్తి వ్యక్తం చేశారు. సఖి కేంద్రం కి కావలసినటువంటి సహాయ సహకారాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.సఖిలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది హోంగార్డ్ సర్వీసెస్ దగ్గర నుంచి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ సర్వీసెస్ వరకు పూర్తిగా ప్రతి ఒక్కరికి ఏ విధంగా సేవలు అందించాలి, అని వివరంగా వివరించడం జరిగింది. ప్రతి ఒక్క బాధితురాలు పట్ల మనము మానవత్వ దృక్పథంతోటి వాళ్ళ సమస్యని వాళ్లు పరిష్కరించుకునేలాగా వాళ్ళని తయారు చేయాలి. సమస్యలు సామరస్యంగా పరిష్కరించే విధంగా కౌన్సిలింగ్ సేవలు ఉండాలి. బాధితులకి ధైర్యం కల్పిస్తూ వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తూ తోడ్పాటును అందించాలని వివరించడం అనేది జరిగింది . అలాగే మహిళ కమిషన్ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటుంది ఏ రకమైన సహాయ సహకారాలు కావాలన్నా మహిళలకు సేవలు అందించడం కోసం మహిళా కమిషన్ సహాయాన్ని కూడా తీసుకొని మీరు ఇంకా మెరుగ్గా పనిచేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి మాట్లాడుతూ ఉమెన్ కమిషన్ మెంబర్ ఉమాదేవి సూచించిన సలహాలు సూచనలు అన్ని తప్పక పాటిస్తాము మహిళలకు మెరుగైన సేవలు సఖి ద్వారా మేము అందిస్తున్నాము ఇంకా 24 గంటలు కూడా వారికి కావలసిన సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాము ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వరుణ , డివి కౌన్సిలర్ సునీత లీగల్ కౌన్సిలర్ గీతా కౌన్సిలర్ నాగమణి సఖి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

## కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, మే 6,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సం వన్ అన్నారు ప్రతి ఏడాది మాదిరిగా ఈ సంవత్సరం టీజీ ఎన్పీ డీసీఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు %-% 2025 ను 01 మే నుండి 07 మే వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం కామారెడ్డి డివిజన్ పరిధిలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ హాజరై విద్యుత్ ఉద్యోగులు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని పురస్కరించుకుని ప్రసంగించారు. విధి నిర్వహణలో విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, 24 గంటల విద్యుత్ సేవలను నిస్వార్థంగా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ శ్రావణ్ కుమార్ గారు మాట్లాడుతూ "విద్యుత్ ఉద్యోగులందరూ భద్రతా నిబంధనలు తగిన విధంగా పాటించడమే కాకుండా, విధుల్లో నిష్ఠతో కూడిన ప్రవర్తన కలిగి ఉండాలి. ప్రతి ఉద్యోగి భద్రత పట్ల అప్రమత్తంగా ఉండి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలి. విద్యుత్ విభాగం ప్రజలతో నేరుగా సంబంధం కలిగి ఉండే విభాగం కనుక, వారి భద్రతే మా మొదటి ప్రాధాన్యతగా తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. అనంతరం, డాక్టర్ రమేష్ బాబు గారు (అనస్థీసియా స్పెషలిస్ట్) విద్యుత్ ప్రమాదాల సందర్భంలో తీసుకోవాల్సిన ప్రాథమిక చికిత్సలు, సిపిఆర్ విధానాన్ని కార్యాచరణాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది కళాబృందం నిర్వహించిన నాటకం ద్వారా వ్యవసాయదారులకు విద్యుత్ సంబంధిత ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (టెక్నికల్ %c% భద్రత అధికారి) శ్రీ ఎం. ప్రభాకర్ , డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) శ్రీ కళ్యాణ చక్రవర్తి డివిజనల్ ఇంజనీర్ (ఎంఆర్టీ) శ్రీ నాగరాజు పాల్గొని, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు లైన్మెన్లు ఆపరేటర్లు సిబ్బంది, తో పాటు ప్రజలు, భారతీయ కిసాన్ సంఘ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందాం భద్రతా సూత్రాలను పాటిద్దాం అనే నినాదంతో ఈ వారోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ భూమిపై అక్రమ కబ్జా దారుల కన్ను పై ఆరోపణలు

## - అడిషనల్ కలెక్టర్ బి.ఎస్. లతాకు ప్రజావాణిలో ఫిర్యాదు-జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్ గౌడ్




కొడిమ్యాల మే 06. తెలంగాణ పత్రిక:జగిత్యాల జిల్లా మల్యాల మండలం,కొండగట్టు గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఆంజనేయ స్వామి ఆలయ భూమిపై అక్రమ కబ్జాలకు సంబంధించిన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.సులభ్ కాంప్లెక్స్ సమీపంలోని సర్వే నంబర్ 380/బి భూమిపై కొందరు అనధికారికంగా స్వంత హక్కులు కలవని చెబుతూ వినియోగిస్తున్నారని సమాచారం. ఈ భూమి ఆలయ పరిధిలోకి చెందిందని, భక్తుల సదుపాయాల కోసం అభివృద్ధి పనులకు వినియోగించాలనే ఉద్దేశంతో ఉంది అని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో,జాతీయ మానవ హక్కుల కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లతాకు వినతిపత్రం అందజేశారు. ఆలయ హక్కులను కాపాడేందుకు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి,అక్రమ కబ్జాలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ఆలయ భూమిని రక్షించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్, ప్రచార కమిటీ కార్యదర్శి సామల లక్ష్మీనారాయణ, జగిత్యాల టౌన్ ప్రెసిడెంట్ గుగ్గిళ్ళ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి అరవింద్, ఉపాధ్యక్షులు భీగ రామ్, రూరల్ ప్రధాన కార్యదర్శి మ్యాన మధు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## - రైతులెవరు అధైర్య పడొద్దు - కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 06 (తెలంగాణ పత్రిక):మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన ధాన్యం అకాల వర్షంతో పూర్తిగా తడిసిపోయిందని, సెలెక్ట్ అయిన ప్రతి ధాన్యం కుప్పను ఎలాంటి కటింగ్ లేకుండా ప్రభుత్వమే తీసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి అన్నారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో గత రాత్రి కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం కుప్పలను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు పరిశీలించారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో రైతులు దోపిడీకి గురవుతున్నారని, 40 కిలోల సంచికి 8 రూపాయల హమాలీ తీసుకోవాల్సి ఉండగా పది రూపాయల వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా... ఏమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్న మార్కెట్ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో వడగండ్ల వానలకు నష్టపోయిన రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేదన్నారు. వరి పంటనే దండగ అన్న విధంగా ఆ ప్రభుత్వం పరిపాలిస్తే, ధాన్యానికి మద్దతు ధర కల్పించి.... సన్న వడ్లకు బోనస్ కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం దండగ కాదు... పండగ అని నిరూపించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు తమ అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే నినాదంతో రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారన్నారు. తడిసిన ప్రతి ధాన్యపు గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులెవరు అధైర్య పడవద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, రాజు, నరేష్, సురేందర్ రెడ్డి, చందు, సందీప్, ప్రదీప్ పలువురు పాల్గొన్నారు.




# రాజీవ్ యువ వికాసానికి "సిబిల్" తొలగించాలి

## నిరుద్యోగులకు మిగిలిన కన్నీటి విలాపం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 06 ?(తెలంగాణ పత్రిక): రాజీవ్ యువ వికాసానికి "సిబిల్" తొలగించాలని బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్లో మంగళవారం పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ తో కలిసి వారు మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం స్కీం లో సిబిల్ తప్పనిసరి చేయడం చాలా దారుణమని తెలిపారు. నిరుద్యోగ యువత కు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ స్కీమ్ ప్రైవేట్ బ్యాంకులు లాగా సిబిల్ ను కంపల్సరీ చేయడం ద్వారా యువత తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసంలో నిరుద్యోగులకు సిబిల్ స్కోర్ లింకు పెట్టి ఉపాధి కల్పించకుండా చేయడం ఇది మోసపూరిత చర్య అని, ఇది మోసమే లక్షల్లో ఉన్న నిరుద్యోగులకు ఆశ చూపి ఇప్పుడు బ్యాంకు లింకులతో ఇబ్బందులు పెట్టడం తగదన్నారు. దేశాన్ని దోచుకొని వందల కోట్లు ఎగ్గొట్టి బడా కార్పొరేటర్లకు లేని కండిషన్లో నిరుద్యోగులకు ఎందుకు తక్షణమే సిబిల్ నుండి యువతకు మినహాయింపు ఇవ్వకుంటే బహుజన్ సమాజ్ పార్టీ దీనిపైన పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గతంలో సిద్దిపేట జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కలెక్టర్ అప్రూవల్ పొంది ఈ పేమెంట్ సెక్షన్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్ ఉన్న జిల్లాలోని 400 మంది బాధితులకు అప్రూవల్ అయిన అప్లికేషన్లను ఎందుకు రిజెక్ట్ చేసినట్లు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి పంగబాబు , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాతా మహేష్, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ నంగునూరు మండల అధ్యక్షుడు ముంద్రాతి లింగం, చిన్నకోడూరు మండల అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

# కనీస వేతనం 26000 ఇవ్వాలి లేబరు కోడ్లు రద్దు చేయాలి వైద్య ఆరోగ్య రంగాలకు నిధులు కేటాయించాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 6 (మన వార్త ప్రతినిధి )ఈరోజు సిఐటియు సుజాతనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సుజాతనగర్ పిహెచ్సి వైద్యాధికారి రమేష్ గారికి ఆశ వర్కర్స్ సమ్మె నోటీసు అందచేత అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్ కార్పొరేటర్లకు పన్నులు తగ్గించిలని మండల కార్యదర్శి తోట్ల జయమ్మఅధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు వీర్ల రమేష్ మాట్లాడుతూ దేశంలోని కార్పొరేటర్లకు పన్నులు తగ్గించి పేదలకు పన్నులు భారం మోపుతూ విద్య వైద్య వ్యవసాయ రంగాలకు నిధులు కోత వేస్తూ పేదలపై పన్ను భారం మోపుతున్నారని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చినారని ఈ నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఆశ వర్కర్స్ కరోనా కష్టకాలంలో ప్రాణాలు తెగించి ప్రజలకు సేవలు అందించినారని నాటు ప్రతిపక్షంలో ఉన్నటువంటి ముఖ్యమంత్రి ఆశ వర్కర్స్ సేవలు మరువలేనివని మేము అధికారం రాంగానే కనీస వేతన పరిమోనేటు చేస్తామని కనీస వేతన 26000 ఇస్తామని చెప్పి మాయమాటలు చెప్పి ఈ రోజున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను మోసం చేశారని ఈనెల మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని భారతదేశ చరిత్రలోనే ఈ నెల 28 జరగబోయే సమ్మె చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గండమాల భాస్కరరావు తోట్ల జయమ్మ అనసూర్య కమల గోరంట్ల సునీత గద్దం రమణ స్వాతి జానకి బుజ్జి కొజ్జా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# దోమకొండలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కామారెడ్డి మే 6,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 1984–85 వ సంవత్సరం పదవ తరగతి విద్యను అభ్యసించి 40 సంవత్సరాల తరువాత 110 మంది విద్యార్థుల గాను 45 మంది ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తమ తమ వ్యక్తి గత విషయాలు, వృత్తి, పిల్లల ఉన్నత చదువులు, చేస్తున్న ఉద్యోగాలు అభిప్రాయాలు తెలుపుకుంటూ ఉల్లాసముగా కార్యక్రమాన్ని నిర్వహించడము సంతోష కరమని వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. చనిపోయిన ఉపాధ్యాయులకు, విద్యార్థుల కు మౌనం పాటించి వారి ఆత్మకు శ్రద్ధాంజలి గటించారు. ఈ సమ్మేళన కార్యక్రమం లో పి. బాపురెడ్డి, శ్రీనివాస్ శర్మ, రాంరెడ్డి, ప్రభాకర్ రావు, సంజీవరెడ్డి, రాజేందర్, శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సిద్ది రమేశ్వర్ రెడ్డి, నర్సింలు, నాగరాజ్, రాదా కృష్ణ రెడ్డి,బాల చంద్రం, శ్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లకు చిక్కిన వ్యాపారి

## - సైబర్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- దుబ్బాక ఎస్ఐ గంగరాజు




దుబ్బాక (ప్రతినిధి, మే06 (తెలంగాణ పత్రిక): పెట్టిన పెట్టుబడులకు తక్కువ కాలంలో రెట్టింపు డబ్బులు వస్తాయంటూ సైబర్ మోసగాళ్లు చెప్పిన మాటలు నమ్మి, ఒక వ్యక్తి డబ్బులు కోల్పోయిన ఘటన దుబ్బాక పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బాక పట్టణానికి చెందిన మహమ్మద్ సలాం అనే వ్యాపారి గత సంవత్సరం అక్టోబర్ చివరలో అమీలియా అనే ఒక గ్రూపు నుంచి మొబైల్ ఫోన్కు ఒక లింకు వచ్చింది. దానిని క్లిక్ చేసి చూడగా, డబ్బులు పెట్టుబడి పెడితే తక్కువ కాలంలో రెట్టింపు డబ్బులు వస్తాయని వివరాలు ఉన్నాయి. దీంతో బాధితుడు దానిలో ఉన్న స్కానర్ కు మొదట 30వేలు పంపగా వెంటనే 60 వేల రూపాయలు రావడంతో మరోసారి 30 వేలు పంపగా మళ్లీ వెంటనే 30 వేలు వచ్చాయి.బాధితుడు ఆఫర్ ముగుస్తుందనే ఆత్రుతతో పలుదపాలుగా 1,74,999 రూపాయలను అట్టి లింకులోని స్కానర్ కు పంపగా, అక్కడి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో, మోసపోయానని ఆలస్యంగా గుర్తించాడు. అనంతరం బాధితుడు 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయడంతో దాదాపు 7వేల రూపాయలను ఫ్రీజ్ చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐగంగరాజు మాట్లాడుతూ సైబర్ మోసాల పట్ల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు పంపించిన యాప్ లను, లింకులను క్లిక్ చేసి డబ్బులు పోగొట్టుకోవద్దని, సైబర్ మోసాలకు గురైతే తక్షణమే 1930 కి కాల్ చేయాలని సూచించారు.

# బ్రహ్మోత్సవాలకు రూ.30 వేల విరాళం

## - నర్మెటలోని శ్రీ సీతా లక్ష్మణ సమేత సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు అందజేత - యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి సాయం



నంగునూరు, మే 06(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట గ్రామంలోని శ్రీ సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల నిర్వహణకు యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర రెడ్డి రూ.30వేల విరాళం అందజేశారు. నర్మెట లో ఈ నెల ఏడవ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత రామచంద్ర స్వామి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను మంగళవారం వంగ రాజేశ్వర్ రెడ్డికి ఉత్సవ నిర్వాహకులు అందజేశారు. మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పుప్పాల నారాయణ, మాజీ సర్పంచులు నాయిని రవీందర్ రెడ్డి, నర్సపురం శ్రీనివాస్, బీఆర్ఎస్వీ మండల ఉపాధ్యక్షుడు అప్పాల శేఖర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు గంధమల్ల శ్రీకాంత్, బీఆర్ఎస్వీ నాయకులు నాగిళ్ల చంద్రశేఖర్ గౌడ్, పరకాల ప్రశాంత్ గౌడ్, తేలు సురేష్, భాను, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణపై వంగ రాజేశ్వర్ రెడ్డి వారిని అడిగి తెలుసుకున్నారు. తనవంతుగా రూ.30 వేల విరాళాన్ని అందజేశారు.